website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com




# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

డిసెంబర్ 2015 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-





యజ్ఞోపవీతం పాఠకులకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలతో...




మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



మయూర్
టాయ్‌క్లీన్
45-00 రూ.లు
ఉచితం



Cell : 9966250595, 9912417906

# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

**శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,**
**త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం,ప్రకాశం జిల్లా.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన, త్రిపురగిరిపై వెలసిన త్రిపురాంతక స్వామి, మహామహిమాన్విత శ్రీ బాలాత్రిపురసుందరీదేవి వేంచేసియున్న ఈ క్షేత్రంలో గత 5 సంవత్సరాలుగా బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నాము.

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com

## దాతలకు మహదవకాశం !

### నిత్య అన్నప్రసాద వితరణ

ఈ పథకం ద్వారా భక్తులకు అన్నప్రసాదాలను (భోజన సదుపాయాన్ని) అందజేస్తోంది.
ఈ పథకం నిర్వహణకుగాను దాతల నుండి విరాళాలను కోరుతోంది.

**ఈ పథకంలో....**

- ఈ పథకంలో కనీసం రూ. 2,116/- లు లేదా ఆ పైన ఎంతమొత్తమైనా శాశ్వత విరాళంగా చెల్లించవచ్చు.
- శాశ్వత విరాళాల మొత్తాన్ని జాతీయ బ్యాంకునందు శాశ్వత నిధిగా జమచేసి సదరు మొత్తముపై వచ్చు వడ్డీతో సంవత్సరంలో దాత కోరుకున్న ఒక రోజున అన్నదానం జరిపించబడుతుంది.
- ఈ పథకానికి రూ.50,116/-కు పైన చెల్లించిన వారిని ప్రత్యేక దాతలుగా గుర్తిస్తూ, గుర్తింపు కార్డు యిచ్చి వారికి ఏడాదికి 2 రోజులు ఉచిత వసతి కల్పించబడును.

### శ్రీ బాల త్రిపుర సుందరీదేవి స్మార్త, వేద పాఠశాల మరియు సమావేశ మందిరం నిర్మాణం

భక్తులకు కూడా ఈ నిర్మాణంలో అవకాశాన్ని కల్పించాలని సత్రం భావిస్తోంది.

**ఈ పథకంలో....**

- భక్తులు నిర్మాణానికై రూ. 2 లక్షలను విరాళంగా చెల్లించవలసి వుంటుంది.
- సంస్థల పేరు మీద కూడా భక్తులు విరాళాలను చెల్లించవచ్చు.
- దాతకు సంవత్సరంలో 5 రోజుల పాటు ఉచిత వసతి కల్పించబడుతుంది.
- దాతల పేర్లు, దంపతుల ఫోటోలు నిర్మాణ సముదాయంలో ప్రముఖంగా ప్రదర్శించబడతాయి.
- ఈ పథకానికి విరాళం చెల్లించిన దాతలకు గుర్తింపు కార్డు యివ్వబడుతుంది.

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక.**

---

యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

**గమనిక:-** పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918**

**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**

**డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.**

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజ (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజ (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజ (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100


ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం,

ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.





**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన: ప్రచోదయాత్

సంపుటి : 13 (8) డిశంబరు 2015 సంచిక : 9

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి.శాశ్వతమైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించుకోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి సంచిక వెలువడింది).అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక

| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| డిశంబరు,జనవరి నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| రాజకీయ పరిణామాల వ్యాసాలు . .. | : | 7 |
| ఇదేనా సంస్కారం | : | 8 |
| వైకుంఠ ఏకాదశి ప్రాశస్త్యం | : | 9 |
| ధర్మసందేహాలకు సమాధానాలు-బ్రహ్మశ్రీతెలకపల్లి | : | 10,11 |
| బ్రాహ్మణులు చేసిన పాపం ఏమిటి? | : | 12,13 |
| **ధారావాహికం:** మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 14 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | : | 15,16 |
| వార్తలు | : | 17,18 |
| రాష్ట్రసమాఖ్య వార్తలు | : | 19 |
| బ్రాహ్మణ ప్రముఖులు-శ్రీబండాత్మకూరు వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి | : | 20 |
| వార్తలు | : | 21 |
| ఈథ్యాత్మిక దినోత్సవంగా శ్రీశంకరజయంతి | : | 22 |
| వార్తలు | : | 23,24 |
| **ధారావాహికం:** జ్యోతిర్మార్గదర్శిని-శ్రీఅమరా సురేష్‌కుమార్ | : | 25 |
| అర్చకుల,దేవాలయాల వార్తలు | : | 26 |
| వార్తలు | : | 27 |
| భారత్ గురించి మైండ్ బ్లోయింగ్ నిజాలివి | : | 28 |
| ఆరోగ్య యజ్ఞం - మీ శక్తి గురించి మీరు తెలుసుకోండి! | : | 29 |
| **ధారావాహికం:** పురాణ మీమాంస-బ్రహ్మశ్రీ కప్పగంతుల | : | 30 |
| శాస్త్రవివేక వచనములు-శ్రీ కంఠంరాజు | : | 31 |
| **ధారావాహికం:** విద్యా,ఉద్యోగ సమాచారం | : | 32 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-మయూరధ్వజుని కథ | : | 33 |
| డిశంబరు నెల రాశిఫలాలు | : | 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 37 |
| వార్తలు | : | 38 |

**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమర్తి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

## విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీఅయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.
శ్రీసోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.
శ్రీ కాకర.రామారావు,దొంకాడ అగ్రహారం,విజయనగరం,సెల్:7075487254.

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: **9966250595**ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవచ్చును.

**విజయవాడ,గుంటూరు,విశాఖపట్టణాలలో మా ప్రతినిధులుగా పనిచేసేవారు కావలెను. .సంప్రదించగలరు.**

### యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యా వందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండవని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. -సంపాదకులు

### నవంబరు నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు -5మంది వార్షిక చందాలు.
మా విజయనగరం ప్రతినిధి శ్రీకాకర రామారావు,(దొంకాడ అగ్రహారం)-3చందాలు
మా ఆత్మీయులు డా॥ బి.సూర్యనారాయణరావు,వెంకటగిరి - ఒక వార్షిక చందా.
మా ఆత్మీయులు శ్రీటి.రాజగోపాల్,చేవూరు,ప్రకాశంజిల్లా - ఒక వార్షిక చందా.
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు - రెండు వార్షిక చందాలు

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!




## ఆంజనేయ స్వామి తోకనే నమస్కారం చేసుకోవాలి అని అంటారు. దానిలో ఉన్న అంతరార్ధాం ఏమిటి?

ఆంజనేయస్వామి వారి తోకకు ఎందుకు నమస్కారం చేయాలంటే ఆయన రుద్ర వీర్య సంభవుడు. రుద్రాంశ సంభూతుడు. సాక్షాత్తు పరమేశ్వరుడే. పరమేశ్వర స్వరూపం అర్ధనారీశ్వర తత్త్వంతో కూడుకొని ఉన్నది *"నశివేన వినా దేవి"* అంటే ఈశ్వరుడు లేకుండా ఈశ్వరి ఉండదు. *"దేవ్యాచ వినా శివ"* శక్తి లేకుండా ఈశ్వరుడు ఉండలేడు. కాబట్టి అర్ధనారీశ్వర తత్త్వాన్ని అనుసరించి ఈశ్వరుడు అంజనేయ స్వామిగా అవతరించినప్పుడు ఆ జగదాంబ పార్వతీదేవి ఆంజనేయ స్వామివారి యొక్క వాలములో తన శక్తిని నిక్షిప్తం చేసింది. అందుకే హనుమదుపాసకులు **వాలపూజ** అనే పేరుతో ఒక ప్రత్యేకమైన సాధనా విశేషాలను కూడా అభివృద్ధి చేశారు. ఆంజనేయస్వామి వారి చిత్ర పటాలను సేకరించి ఆ చిత్రంలో తోక భాగానికి మాత్రమే 24 రోజుల పాటు ప్రతిరోజు ఒక్కొక్క బొట్టు పెడుతూ దానికి సంబందించిన మహామంత్రం (మంత్రాలలో సభలలో చేప్పకూడదు గురువు ద్వారా స్వీకరించాలి) జపం చేస్తే అమ్మవారి అనుగ్రహం లభిస్తుంది అంటూ హనుమదుపాసకులు చేప్తారు. దీనికి హనుమత్ వాలపూజ అని పేరు. దీనిని ఇక నియమంతో ఒక సంకల్పంతో, ఇక సాధనతో చేయవలసిన విశేష పరిశ్రమ. కనుక శక్తి ఆయన వాలంలో ఆశ్రయించి ఉంటుంది. వాలమునకూ, స్వామి ఆయన వాలంలో ఆశ్రయించి ఉంటుంది. వాలమునకూ, స్వామి వారికీ సమస్కరించాలి.

సాయిసన్నిధి
బాబా ఆత్మీయుల మాసపత్రిక
విడిప్రతి రు.15/- వార్షికచందా రు.200/-
వివరాలకు: 9912417906.

గాయత్రి యంత్రం








## సంపాదకీయం

# హిందుత్వానికి వస్తున్న ముప్పును తప్పించే నాధు డెవరు?

**"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి"**అని ధర్మమూర్తి శ్రీరామచంద్రుడు వల్లిస్తే నేటిసామాజిక స్థితి పాలకుల అసమర్ధత దేశంలోని హిందుత్వాన్ని వెక్కిరిస్తున్నాయి.

**హి**ందువులపై దేశంలో జరుగుతున్న దాడులకు ఎవరూ బాధ్యత వహించలేకపోతున్నారు. భారతదేశంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను దుర్వినియోగం చేస్తున్నారు.మన చట్టాలు,న్యాయస్థానాలు కూడా ఏమీ చేయలేకపోతున్నాయి. వ్యక్తిగత స్వార్ధం మనిషి మానవత్వాన్ని,నైతిక విలువల్ని తుడిచిపెట్టుకొనేలా చేస్తున్నాయి. అందుకే హిందువులను తుదముట్టించేందుకు వారినే అన్యమతస్థులు వినియోగించుకుంటున్నారు. హిందువుల జనాభాలో అన్యుల జనాభా ఎంత? హిందువుల ప్రమేయం లేకుండా అన్యమతస్థులు దెబ్బతీయడం జరగనే జరుగదు. హిందువుల గాఢ నిద్ర లోను,నిర్లక్ష్యం,బద్ధకంలోను వున్నారు. మతతత్వ తీవ్రవాద సంస్థలు మన దేశ హిందువులపై దాడులు జరుపుతున్నారు. యుద్ధం చేసి ఎదురుగా గెలవడం చేతగాక,దొడ్డిదారిన దెబ్బతీయడమే వారి లక్ష్యం. ఏమరుపాటులో వున్న హిందుత్వాన్ని దెబ్బతీయడమే వారి కుట్ర. గతంలోనూ,ఇప్పుడూ జరిగేది ఇదే!

భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని రెండేళ్ళు దగ్గర పడుతున్నా,హిందుత్వానికి దెబ్బతీస్తున్న పరిణామాలపై ఏమాత్రం స్పంధించలేకపోతున్నది. ఇది చాలా సిగ్గుపడాల్సిన విషయం.ఆర్.యస్.యస్ విశ్వహిందూపరిషత్ వంటి హిందుత్వసంస్థలు వారికి అండగా వుండికూడా ధైర్యవంతమైన ఏ చర్యను కూడాతీసుకోలేక పోతున్నది.హిందుత్వమే లేకపోతే భారతదేశంలో ఆస్తికత్వం,సాంప్రదాయం,వేదాల ఔన్నత్యం సర్వనాసనమై పోతుంది.


ఒక వైపు ముస్లీం చాంధసవాదులు,మరోవైపు క్రిష్టియన్ చాంధసవాదులు వారి మతోద్ధరణకై, హిందువులను దెబ్బతీయడానికే ఆసక్తి కనపరుస్తున్నాయి. దీనివల్లే క్రిష్టియన్ సంస్థలు మత మార్పిడుకలకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు భారత దేశంలో ప్రస్తుతం ఉన్న క్రిష్టియన్లలో 30శాతం మందికి పైగా మతమార్పిడుల ద్వారా హిందుమతాన్నుండి క్రిష్టియన్ మతాన్ని తీసుకున్నవారే అని ఒక అంచనా వుంది. ఆర్ధికంగా వెనుక బడిన వారిని ఆర్ధికంగా ఆదుకుంటున్నట్లు గానో లేదా అనారోగ్యులైన హిందువులను క్రిష్టియానిటీ ద్వారా ఆరోగ్యవంతులు చేయగలమని తెలుపుతూ వారిని తమ వైపుకు త్రిప్పుకొంటున్నారు. చర్చీలకు వెళ్ళి ప్రార్ధనలు చేస్తున్నారు. వారు విశ్వాసం కోల్పోయినా, అందులోనే క్రైస్తవ సంస్థలు కొనసాగేలా చేస్తున్నాయి.గత్యంతరం లేని స్థితిలో అనేకనేక మంది హిందువులు అలాగే నలి పోతున్నారు.

భారతదేశంలో వున్న ముస్లీంలు హిందువులతో సోదరభావంతో నిత్యం మమేక మవుతుంటారు. కానీ ఇతర దేశస్థులైన ముస్లీం ఛాందసులు హిందువులపై విషం చిమ్మించేలా ప్రసంగాలు చేస్తూ, అందమైన జీవితాన్ని కాదని,మతానికే అంకితం కావాలని యువకులని ప్రబోధించి,ప్రోత్సహించడంతో వారి జీవిత లక్ష్యం అదే అని జీవితాన్ని వృధాచేసుకొనడం జరుగుతున్నది. **మత సాంప్రదాయాలను,కట్టుబాట్లను ప్రబోధించేందుకు మన భారతదేశంలో అనేక మంది వారి పరిధిలోని ప్రాంతాలకు వెళ్ళి సమావేశాలు నిర్వహించడం జరుగుతుంటుంది. అది ఏ మతం వారికైనా అవసరమే. కాకపోతే తమ మతమే గొప్పదని,అన్యమతం వారిపై ద్వేషం పురిగొల్పడం,వారిపై దాడులు నిర్వహించడం సరియైనది కాదు.** మత పెద్దలమనే వారు వారి నోరును,చేష్టలను హద్దుల్లోపెట్టుకోవాలి. అన్యమతస్థులను రెచ్చగొట్టడం, వారిపై దాడులు జరపడం సెక్యులర్ దేశమని చెప్పుకునే భారతదేశంలో ఇది తగినది కాదు.హిందువులు అన్యమతస్థులకంటే భారతదేశం జనాభాలో ఎక్కువ.అలాగే వారికి సెంటిమెంట్లూ ఎక్కువే.ఇది అన్యమతస్థులైన మత చాంధసులు యోచించాలి.బి.జే.పి. ప్రభుత్వం హిందూమతాన్ని రక్షించేందుకు తగు చురుకైన చర్యలు తీసుకొని, హిందుత్వవైభవాన్ని పరిరక్షించాలని కోరుతూ. . .



– ఒరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు email: yagnopaveetham@gmail.com



# డిసెంబరు,జనవరి,ఫిబ్రవరి నెలల పండుగలు,సెలవులు మరియు శుభముహూర్తాలు



**డిసెంబరు 2015**

3.జ్యేష్ఠ కార్తె
6.అంబేద్కర్ వర్థంతి
9.మాస శివరాత్రి
16.మూల కార్తె
17.సుబ్రహ్మణ్య షష్ఠి
19.కాలభైరవాష్టమి
21.గీతాజయంతి, ముక్కోటి, వైకుంఠ ఏకాదశి
22.మత్స్య ద్వాదశి
23.హనుమత్ వ్రతం
24.మిలాదున్‌నబీ
25.క్రిస్‌మస్, దత్తాత్రేయ జయంతి
26.శివ ముక్కోటి
29.సంకటహార చతుర్థి, పూర్వాషాఢ కార్తె

**జనవరి 2016**

1.ఆంగ్ల సంవత్సరాది
6.సఫలైకాదశి
8.మాసశివరాత్రి
11.ఉత్తరాషాఢ కార్తె
12.శ్రీవివేకానంద జయంతి
14.భోగి, మకర సంక్రమణం
15.మకరసంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం
16.కనుమ
17.ముక్కనుమ, సావిత్రీ గౌరీవ్రతం
20.పుత్రైకాదశి
21.కూర్మద్వాదశి
24.శ్రవణ కార్తె
26.రిపబ్లిక్ డే
27.సంకటహార చతుర్థి
30.మహాత్మాగాంధీ వర్థంతి

**ఫిబ్రవరి 2016**

6.మాస శివరాత్రి, శని త్రయోదశి
7.ధనిష్ఠ కార్తె
8.చొల్లంగి అమావాస్య
12.మదనపంచమి
14.రథసప్తమి
15.భీష్మాష్టమి
18.భీష్మఏకాదశి, రామకృష్ణపరమహంస జయంతి
20.శతభిష కార్తె
22.వ్యాస పూర్ణిమ
22.వ్యాస పూర్ణిమ
26.సంకటహార చతుర్థి

## డిసెంబరు శుభముహూర్తాలు

డిసెంబరు 2 బుధవారం కార్తీక బహుళ సప్తమి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.55 ని॥లకు నూతన విద్యారంభం ఉపనయనం, నూతన వ్యాపారాదులకు

డిసెంబరు 16 బుధవారం మార్గశిర శుద్ధ పంచమి, ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి వ్యాపారాదులకు.

డిసెంబరు 17 గురువారం మార్గశిర శుద్ధ షష్ఠి, శతభిష నక్షత్రం, ధనురల్లం, ఉ.8.10ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం

డిసెంబరు 18 శుక్రవారం మార్గశిర శుద్ధ సప్తమి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.55 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, వృత్తి వ్యాపారాదులకు

డిసెంబరు 20 ఆదివారం మార్గశిర శుద్ధ దశమి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు విద్యారంభ, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు

డిసెంబరు 21 సోవవారం మార్గశిర శుద్ధ ఏకాదశి, అశ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

డిసెంబరు 24 గురువారం మార్గశిర శుద్ధ చతుర్దశి, రోహిని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వివాహం

డిసెంబరు 27 ఆదివారం మార్గశిర బహుళ విదియ, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.7.15ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు

డిసెంబరు 31 గురువారం మార్గశిర బహుళ షష్ఠి, పుబ్బ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.6.55ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వృత్తి ప్రారంభమునకు.

**పుష్యమాసము - శూన్యమాసము ముహూర్తాలులేవు.(డిసెంబరు'15,జనవరి'16)**

## ఫిబ్రవరి-16

2016 ఫిబ్రవరి 17 ఆదివారం మాఘ శుద్ధ దశమి, మృగశిర నక్షత్రం, మేషలగ్నం, ఉ.10.47 ని॥లకు అన్నప్రాశన, వివాహం, ఉపనయనం,

2016 ఫిబ్రవరి 18 గురువారం మాగశుద్ధ ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం, మేషలగ్నం, ఉ.11.08 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం వివాహం

2016 ఫిబ్రవరి 21 ఆదివారం మాఘశుద్ధ చతుర్దశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం రా.9.54 ని॥లకు ఉ పనయనం, క్రయవిక్రయాదులకు

2016 ఫిబ్రవరి 24 బుధవారం మాఘబహుళ విదియ, పుబ్బ నక్షత్రం, మేషలగ్నం ఉ.9.28 ని॥లకు వివాహం, గృహప్రవేశము, ఉపనయనము.


2016 మార్చి 18 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు అక్షరాభ్యాసం

2016 మార్చి 20 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు.

2016 మార్చి 21 సోమవారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.



# ఒరిస్సా ఓటమితో స్పీడ్‌తగ్గిన మోడీ  జోరు, వరంగల్ య.పి స్థానం గెలుపుతో కే.సి.ఆర్‌హుషారు, హోదాలేక, నిధులు లేక చంద్రబాబు బేజారు



ఒరిస్సా ఓటర్లు మోడీ లక్షకోట్ల నిధులను సొతం లెక్క చేయకుండా అక్కడి ఓటర్లు నితీష్‌ను అఖండ మెజారిటీతో గెలిపించడం భారతీయ జనతాపార్టీకి,మోడీని తీవ్రంగా కృంగతీసింది. దేశవ్యాప్తంగా మోడీ హవా అన్నది కాను రానూ మోడీకి క్రేస్ తగ్గిపోయింది. ఆయన వైఫల్యాలు అనేకం. నిత్యవసర వస్తువుల ధరలకు కళ్ళెం వేయలేకపోయారు. ఆయన అనుచరులపై,ఆయన పార్టీ ముఖ్యమంత్రిపై కూడా అవినీతి ఆరోపణలకు తగినట్లు వ్యవహరించలేకపోయారు. గోల్డ్ బాండు పథకం సైతం ఘోరతి ఘోరంగా విఫలమయ్యింది. సర్వీసు టాక్సు 12నుండి 14కు పెంచి,చంద్రబాబు సలహాతో మరో 5పైసలు పెరగడం సామన్యుడికి సైతం ఆందోళన కలిగించింది. ఓ వస్తువుల లేదా ఓ సేవ పొందుతే వాటికి తగు మొత్తం వినియోగదారుడు చెల్లిస్తుంటే మరీ సర్వీసు టాక్సు అంటూ ప్రభుత్వాలు సామాన్యుండి సైతం వసూలు చేయడం సరిఐనది కాదని అలాంటిది,బి.జె.పి ప్రభుత్వం మళ్ళీ సర్వీసు టాక్సును పెంచడం సరియైన చర్యకాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. శివసేన తీవ్రవాదచర్యలు రచయితలపై జరుగుతున్న దాడులు వేటికి తగిన సరిఅయిన చర్యలు లేకపోవడం బి.జి.పి.కి,మోడీకి రాను రాను క్రేజ్ తగ్గిపోయింది.ఉల్లి,కందిపప్పు వంటి వాటరేట్లను కంట్రోలు పెట్టలేకపోవడం కేంద్రప్రభుత్వ వైఫల్యమని భావిస్తున్నారు.తెల్లరిలేస్తే విదేశాలకు వెళ్ళి భారత్‌లో పెట్టుబడి పెట్టండి అంటూ దివాలాకోరు వేడుకోలు ప్రజలకు నచ్చని మరో విషయం.ఇదంతా బి.జి.పి,మోడీ స్వయంకృతాపరాధమే.

ఇక కే.సి.ఆర్ తెలంగాణాలో రెట్టింపు ఉత్సాహం కన్పిస్తుంది. చీఫ్ లిక్కర్ విషయంలో వెనుకంజవేసినా అన్నిటా ఆయన విజయాన్నే సాధించారు. పేదలకు డబుల్ బెడ్‌రూము ఇచ్చంది 358మందికైనా,దేశంలో ఇంతటి నాణ్యతతో ఇంత స్థాయిలో ఏ ముఖ్యమంత్రి,ఏప్రభుత్వం ఇవ్వలేదు. వరంగల్ ఉప ఎన్నికల్లో కే.సి.ఆర్ అభ్యర్థి ఆధిక మెజార్టీ గెలుపొందడం వల్ల తెలంగాణా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి చాలా దగ్గరికి వెళ్ళాయన్నది ఋజువయ్యింది.నిరుద్యోగ యువతకు ఉద్యోగనోటిఫికేషన్ను విడుదలచేయడం యువకలను ఆకట్టుకోగలిగారు. నిధులు కొరత లేనందున పోలీసు వ్యవస్థను ఆధునీకరణతో,పారిశుద్ధ్యంపై శ్రద్ధ ఇలా చకచకా పనిచేసుకుంటూ విదేశీసంస్థలు సైతం తెలంగాణాలో వారి సంస్థలను ప్రారంభిస్తున్నారు.

ఇక ఎటొచ్చీ గమ్యం లేని నావగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వుంది. దశ దిశను మనం చంద్రబాబు మీడియాలో ఈనాడు,ఆంధ్రజ్యోతి వంటి పత్రికల్లోను,వాటి టి.విఛానల్స్‌కు తోడు టి.వి.9,మహాటి.వి లాంటి వాటిల్లో విదేశి సథ్థలు వస్తున్నాంటూ ఊదరగొట్టు తప్పా ఒక్క సంస్థా ఆంధ్రప్రదేశ్‌కు రాలేదు. నిరుద్యోగులకు ఒక్క నోటిఫికేషన్ విడుదల కాలేదు. అవినీతి ఇటు అధికార్లలోను,అటు రాజకీయ నాయకుల్లోనూ పెరిగిపోయింది. ప్రజలపై భారానికి అన్నీ సిద్దంచేస్తున్నారు. నూతన రాజధానికి ఆయన ప్రజలను భాగస్వామి కావాలని విరాళాలు సామాన్యులనుండి సేకరించడం తప్ప,ఆయన గానీ,ఆయన సంస్థలనుండ గానీ ఆయన అనుచరులైన మంత్రులు భూస్వాములనుండి ఒక్క పైసా విరాళం వసూలు లేదు. బాబు రైతుల నుండి భూములు లాక్కోవడం,అవి తమ వారికి కట్టబెట్టడం,తమ పార్టీ వారికి మేలు కోసం ప్రజల్ని,అధికారులను కూడా ఇబ్బంది పెట్టడమే జరుగుతున్నది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన యం.యల్.ఏలకు అందరికీ ఒకే హక్కు వుండాలి. ప్రతిపక్ష పార్టీల యం.యల్.ఏలు ఒక్క చిన్న పనీ చేయలేని స్థితి ఏర్పడింది. ఇది వారిపై కక్షసాధింపే అని సరిపెట్టుకున్నా,ఇది ఆ యా ప్రాంతాల్లో గెలిపించిన ఓటర్లయిన ప్రజలందరూ అవస్థలకు గురవుతున్నారు. వైద్యసాల ఛైర్మన్ వంటివాటిని శాసనసభ్యులను తొలగించడం అప్రజాస్వామ్యం.శాససభ్యులకు నియోజకవర్గానికి నిధుల కేటాయింపులేకపోవడం శాససభ్యుల్లో అధికారపార్టీవారైతే ఆయా మంత్రులను అడుక్కోవాలి. ప్రతిపక్షపార్టీవారైతే ఆ అడుక్కోనే అవకాశం కూడాలేదు. దొరికినంతా దోచుకో అనే చందంగా అధికారులను వినియోగించుకొని పనిచేసుకోమంటున్నారు,మీరు సంపాదించేదాంట్లో అధికారులకు కూడా పంచండి అంటూ కాలం గడుపుతున్నారు. రెండేళ్లయినా గత ప్రభుత్వంలోని అధికారులే ఉన్నారు. మార్చండని అధికార పక్షం కోరినా బాబు ఖాతరు పెట్టడం లేదు. ఆయన వరకు ఐ.ఏ.యస్.ఐ.పి.యస్‌లను మాత్రం మార్చుకుంటూ తాను పరిపాలన సాగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో సరైన ప్రతిపక్షం ఒక లక్ష్యంగా పనిచేసే అవకాశం లేకుండా పోయింది. ప్రతిపక్ష పార్టీ అన్నిటా వైఫల్యాలే. ఏ ఒక్కటీ సాధించలేక పోతున్నది. అధికార పక్షం మెడలు వంచి విజయం సాధించింది ఒక్కటీ లేదు. ఎలాంటి విసుగుచెందకుండా ఓదార్పులపై ఓదార్పుల పర్యటనలు తప్ప,ప్రజలనుండి ప్రతిపక్ష పార్టీకి ఎలాంటి ఓదార్పు లేదనే చెప్పాలి.అధికార పార్టీ జగన్‌ను గానీ,ప్రతిపక్షపార్టీగా అసలు లక్ష్య పెట్టడం లేదనే చెప్పాలి. ఇది ఆంధ్రరాష్ట్రప్రజలకు శాపమయ్యింది.

**మీ ఆలోచనలను గంధం వలే సుగంధ భరితంగా, శ్రేష్టంగా, ఉన్నతంగా ఉంచుకోవాలి!**

# టి.వి 9 సంస్కారానికి ఇదో నిదర్శనం







టి.వి.9 ఎంతో ఆదర్శవంతమైన ఛానల్‌గా మనకు వారు కొత్తకొత్త స్లోగన్‌లను తెలుపుతుంది. కట్నం తీసుకున్నవాడు గాడిద.ఫ్యాక్షనిస్టు ఆస్తులను జాతీయం చేయాలి అంటూ ఇలాంటి స్లోగన్లతోపాటు హిందూ మత విశ్వాసాలకు చెందిన జ్యోతిషం శాస్త్రంకాదు,ముహూర్తం మూఢనమ్మకం ఇలా అనేకం డిస్లే చేస్తుంటుంది. సరే అసలు విషయంకు వద్దాం. నవంబరు 15వతేదీ మధ్యాహ్నాం 4గంటలకు“ముఖాముఖి”అనే పేరుతో విశాఖశారదా పీఠ స్వామీజీతో ఇంటర్వ్యూ అనేకంటే ఎన్ కౌంటర్ 23నిముషాలపాటు జరిగింది. ఇంటర్వ్యూకు టి.వి వారికి ఏ హిందువైన వ్యక్తీ దొరకలేదో,లేక కావాలనే ఓ ముస్లీం వ్యక్తి జాఫర్ అనే వ్యక్తి వచ్చారు. స్వామివారు తన పీఠం ఆవరణలో తన వేదపాఠశాల విద్యార్థుల ఎదుటనే రెండు కుర్చీలు వేయించారు. ఓ కుర్చీలో స్వామీజీవారు మామూలుగా కూర్చోగా మరో కుర్చీలో మన టి.వీ ప్రతినిధి కూర్చున్నారు. **ఎలా కూర్చున్నారో ఒకసారి చూడండి. కాలుమీద కాలు వేసుకొని ఇంటర్వ్యూ జరిపారు.** ఇలాంటి సంస్కారం టి.వి.9 యాజమాన్యం వారికి నేర్పిందే అని ఇది చూసిన హిందువుల తీవ్రంగా కలత చెందారు. **ఇక ఈవ్యక్తి ఒక పీఠాధిపతి దగ్గర తాను వచ్చానని గాక,ఓ రాజకీయ నాయకునివద్ద లేదా ఓ క్రిమినల్ దగ్గర ఇంటర్వ్యూ జరిపినట్లుగా జరిపారు**ఆయన అడిన ప్రశ్నలన్నీ అభ్యంతరకరమైనవే. **వివాదస్పద స్వామీ అని,బ్లాక్‌మైల్ చేస్తారని,బోధనలకంటే వివాదస్పద అంశాలనే లేవనెత్తుతారని.అల్లాఉద్దీన్ ఓవైసీతో స్వామివారిని కలిసి ఒకే విధంగా పరిగణించడం,మీడియాను ఎక్కువగా వాడుకుని పాపులారిటీ సంపాదిస్తున్నారని,సంబంధంలేని విషయాల్లో తలదూరుస్తారని,అనుకూలంగాలేని ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తారని,పరమత సహనం లేదని,నిప్పులేనిది పొగరాదని,ఆరోపణల్లో ఎంతో కొంత నిజం వుంటుందని,డబుల్‌స్టాండర్డ్‌గా వ్యవహరిస్తారని ఇలా అనేక వివాదస్పదమైన వ్యాఖ్యలతో టి.వి.9 జాఫర్ ఇంటర్వ్యూ చేశారు.** ఈ ఇంటర్వ్యూ యూట్యూబ్‌లో వుంది. పాఠకులు ఈ ఇంటర్వ్యూచూచి తగు అభిప్రాయాలను “యజ్ఞోపవీతం”కు ఈమైల్ లేఖ ద్వారా పంపిన ప్రచురించగలం.



**ఇది రాష్ట్రపతి హెూదాలో వున్నఅబ్దుల్ కలాం స్వామి శివానంద ను కలిసిన దృశ్యం.ఇది ఆయనకున్న సంస్కారం.**

---

# అమీర్‌ఖాన్‌గారు అసహనానికి గురయ్యారట!



అమీర్‌ఖాన్ నవంబరు 23వతేదీన ఢిల్లీలోని రామ్‌నాథ్ గోయంకా జర్నలిజం విద్యాలయ స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ఆరునెలలగా తాను,తనభార్య అభద్రతాభావంతోను. అసహనంతోనూ వున్నామని ఆయన వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.భారతదేశంలో ఓ రాష్ట్రంలో ఓ శివారు గ్రామమైన దాదిలోజరిగిన ఓ చిన్న ఘటనకు ఇంతలా ఆయన అసహనానికి గురవుతై,గతంలో ఎన్ని ఘటనలు భారతదేశంలో జరగలేదు. దీనిపై ఆయనెందుకు స్పందించలేదు. ముంబైలోని తాజ్ హెూటల్‌లో తీవ్రవాదులు జరిపిన దాడిలో అనేకమంది అమాయకులు మరణిస్తే ఆయన స్పందించలేదే.కాశీలో సంకట మోచన్ హనుమాన్ దాడి చేసి అమాయకులపై దాడిచేస్తే ఆయనతెలియదా?,కాశీలో ఘాట్లలో బాంబులు కురిపించిన విషయం ఈయనకు తెలియదా?,పార్లమెంటుపై, అక్షరధామంపై దాడులు జరిపినపుడు ఈయనకు భయం వేయలేదా?,గయలో బుద్ధుడు ఆలయంపై జరిగిన దాడి,లుంబినిపార్కుపైదాడులు,కాశ్మీరపండితులపై దాడులు,వారిస్త్రీలపై అత్యాచారం చేసినపుడు,సిక్కుల ఊచకోత కోసినపుడు,గోద్రాలో రైలుభోగీలో అనేకమంది భక్తులు తగలబట్టినపుడు,హైదరాబాద్‌లోని గోకుల్‌ఛాట్‌లో దాడిలో ఎంతమంది హిందువులు,ముస్లీములు సైతం మరణించగా అమీర్‌ఖాన్ చెవికి వినపడలేదా? లేక ఆయనకు మీడియాలో ఇవి కన్పించలేదా? పదినిముసాలు టైమిస్తే హిందువుల అంతుచూస్తా అన్నప్పుడు ఈయన స్పందించలేదే! గోవధకు వ్యతిరేకంగా పోరాడిన ప్రశాంత్ పూజారిని చంపినపుడు,అమ్మాయిలను అల్లరిపెడుతున్న ముస్లీం కుర్రాడిని అడ్డుకున్న పూజారి మిశ్రానుపీకనులిమి చంపినపుడు,మసీదు ఎదురుగా డ్రైవర్ సంజయ్ హారన్ కొడితే ఆయనను చంపితే అమీర్‌ఖాన్‌కు భయమనిపించలదేమో ఇన్ని ఘోరాలు జరిగినా ఇదేమని పెదవి విప్పని అమీర్ ఇలా తాను అసహనానికి గురవుతున్నానని చెప్పడం ఆయన మత ఛాందసానికి నిదర్శనం.ప్రస్తుత నరేంద్రమోడికి అమెరికాకు అమనుమతివ్వద్దని సంతకాలు చేసిన వ్యక్తుల్లో అమీర్ మొదటి వాడనే వార్తలు ఇపుడు పతానికొస్తున్నాయి. ప్రాణం,మానం,అవమానం ఎవరికైనా ఒకటే.నిన్ను అభిమానించింది కేవలం ముస్లీములేకాదు హిందువులూ కోట్ల సంఖ్యలో వున్నారు. ఈ అనుచిత వ్యాఖ్యలవల్ల హిందువులైన అభిమానుల అభిమానాన్ని కోల్పోవడమే జరుగుతుంది.కనుక జాగ్రత్తగా, సహనంగా మాట్లాడ్డం మంచిది మహాశయా!

**అంతరాత్మ మీకు మంచి స్నేహితుడు. కావున తరచుగా తన మాట ఏకాంతంగా వినవలసిందే!**

డిశంబరు 21వతేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా...

# వైకుంఠ ఏకాదశి ప్రాశస్త్యము




బెంగళూరులోని ఇస్కాన్ దేవాలయం

**వి**ష్ణుపురాణం ప్రకారం **'వైకుంఠ ఏకాదశి"** సంవత్సరంలో వచ్చే 23 ఏకాదశులతో సమానమైనది ఈ ఒక్క ఏకాదశి. అదే వైకుంఠ ఏకాదశి. శుక్ల మరియు కృష్ణ పక్ష ఏకాదశిలలో ఉపవాసం చేయడం అనవాయితీగా వస్తున్న సంప్రదాయం.విష్ణువు శక్తి ధనురాశిలో సూర్యుడు యొక్క ప్రయాణ సమయంలో చాంద్రమాన పదకొండవ రోజున జరిగింది.హిందువులు ఈ వైకుంఠే కాదశిరోజు రోజంతా ఉపవాసం చేసి,రాత్రి జాగరం చేస్తూ,రోజంతా విష్ణు నామాన్ని జపించి,విష్ణు ఆలయాన్ని సందర్శించిన మంచి పుణ్యమఫలమొస్తుందని ప్రజల విశ్వాసం.శ్రీరంగంలోని శ్రీరంగ నాథస్వామి దేవస్థానం ప్రాధానమైనది. ఈరోజు వైష్ణవ దేవాలయాల్లో ఉత్తరద్వారంలో ఉత్సవ దేవుడు కొలువై వుంటాడు. భక్తులందరూ ఆ ద్వారంలోనే స్వామివారిని దర్శించుకుంటారు.

**కార్తీక వనభోజనం:-"కార్తీకపురాణం"**లో కార్తీక పౌర్ణమినాడు నైమిశారణ్యంలో మునులందరూ సూతమహర్షి ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నట్లు లిఖితమైంది.ఉసిరిచెట్టు కింద కార్తీక దామోదరునిగా ప్రఖ్యాతుడైన శ్రీహరి ప్రతిమను ప్రతిష్ఠించి, ఉసిరికలతో హరిని పూజించి, గోవింద నామస్మరణ చేస్తూ షోడశోపచారాలతో పూజించి, ఆతర్వాత వనభోజనాలు చేశారు.అలా పూర్వం మహర్షులు ఆచరించిన కార్తీక వనభోజనాలు ఇప్పటికీ ఏర్పాటు చేసుకుంటున్నాం. కార్తీకమాసం అంటే వర్షాకాలం తర్వాత వస్తుంది. అంటే అప్పటిదాకా వానలు పడి చిత్తడిగా ఉన్న భూములు పొడివారతాయి.అటు వానలు, ఇటు ఎండలు లేకుండా వాతావ రణం ఎంతో ఆహ్లారకరంగా ఉంటుంది. అలాంటి వాతావరణంలో నాలుగ్గోడల మధ్య కాకుండా వనంలో అందునా ఔషధప్రాయ మైన ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం ఆరోగ్యానికి మంచిది. వీలైనంతవరకూ **వనభోజనాలు కార్తీక పౌర్ణమి లేదా కార్తీక సోమ వారాల్లో ఏర్పాటు చేసుకోడం ఉత్తమం.** వృత్తి ఉద్యోగాలతో కొందరికి తీరుబాటు దొరకని మాటా నిజమే. అలా కార్తీక పౌర్ణమి, కార్తీక సోమవారాల్లో వీలు కుదరని పక్షంలో కార్తీకమాసంలో ఏదో ఒక రోజు పెట్టుకోవచ్చు. వనభోజనం పేరుతో ఇంట్లో కాకుండా ఎక్కడో ఒకచోట భోజనం చేయడం అనుకుని కొందరు హోటల్సు, రిసార్ట్స్ రిజర్వ్ చేయించుకుంటున్నారు.అలా చేస్తే అది వనభోజనం అని పించుకోదు. ఏదో మార్పు కోసం సరదాగా తినడం అవుతుంది. మన పెద్దలు ఉద్దేశించిన ప్రకారం కార్తీక వనభోజనానికి ఉ సిరిచెట్టు తోట లేదా ఉద్యానవనాన్ని ఎంచుకోవాలి అక్కడ ఉసిరిచెట్టు (A tree with acid fruit used for pickles. Phyllanthus Emblica; Emblic myrobalan) కింద భోజనం చేయాలి. బంధువులు,స్నేహితులు,సహోద్యగులు ,ఇరుగుపొరుగువారు ఒక ఊరివారు – ఇలా రకరకాలుగా కలిసి వనభోజనాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్కొక్కరూ ఒక్కో పదార్ధం తయారుచేసి తీసుకురావడం ఒక పద్ధతి కాగా అందరూ తలా ఇంత అని డబ్బు చెల్లించి,కేటరింగ్ చెప్పడం మరో పద్ధతి. మొత్తానికి మామూలు కూరలు, పచ్చళ్ళతోబాటు గోంగూరు పచ్చడి, ఉలవచారు, పులిహోర, బొబ్బట్లు, గారెలు, పూర్ణాలు లాంటి ప్రత్యేక వంటకాలతో ఆహా అనిపించే రుచికరమైన భోజనం చేయడం ఆనవాయితీ.వనభోజనానికి ముందు వెనుక రోజువారి రొటీన్‌కు భిన్నంగా అందరూ ఆటపాటలతో హాయిగా, ఆనందంగా గడుపుతారు. మనదేశంలోనే కాకుండా ప్రవాసాంధ్రులు కూడా కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసుకుని ఆనందిస్తున్నారు కేవలం ఆంధ్రులే కాదు తమిళులు, తదితర దక్షిణభారతీయులు వనభోజన మహోత్సవాలు జరుపుకుంటున్నారు. కార్తీక వనభోజనాలు స్నేహాన్ని, సమైక్యతను పెంపొందిస్తాయి.పరస్పరం ఆహార పదార్థాలు పంచుకు తినడంవల్ల భిన్న రుచులు అనుభూతికి రావడమే కాకుండా, నచ్చిన వాటిని నేర్చుకోవడానికి అవకాశం లభిస్తుంది.దైనందిన జీవితంలో ఎదురయ్యే చికాకులు, పరాకులకు దూరంగా అందరూ కలిసి వేడుక చేసుకోవడం వల్ల వత్తిళ్ళు, వేదనలు తీరతాయి.వనభోజనాలను పెద్దల కంటే పిల్లలు మరీమరీ ఆనందిస్తారు.

భక్తిటి.వి వారు ఎంతో భక్తిశ్రద్ధలతో గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న "కోటి దీపారాధన"కార్యక్రమం కన్నుల పండుగలా 15రోజులపాటు ఘనంగా నిర్వహించారు.టి.వి.అధినేత నరేంద్రచౌదరి జన్మ ధన్యమయ్యింది.ఆస్తి కత్వానికి నరేంద్రచౌదరి కొత్తఊపిరినిస్తున్నారు.వైష్ణవం,శైవం బేధంలేకుండా ఈసారి ఈ శైవకార్యక్రమంలో చిన్నజియ్యర్ స్వామివారిని సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనెలా చేయడం శుభపరిణామం.అయితే ఆయన అనుగ్రహభాష్యంలో శివం అనకుండానే వామనావతార కథకు కార్తీకమాసానికి లింకుతో వైష్ణవంను చాటుకున్నారు.ఇంత భారీస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాన్నిఇతర టీ.వి.ఛానల్స్,ప్రింట్ మీడియా వారు ప్రాధాన్యత చూపకపోవడం శోచనీయమైన విషయం. ఈ సారి ప్రతిరోజు ఆధ్యాత్మిక ప్రసంగాలతోపాటు,నిత్యం కళ్యాణోత్సవాలు నిర్వహించడం ప్రత్యేకం. టి.వి.ప్రింట్‌మీడియాలకు చెందిన చౌదరి సమాజికవర్గానికిచెందిన రామోజీరావు,రాధాకృష్ణలు హాజరుకాలేకపోవడం బాగాలేదు. నరేంద్రచౌదరి ఈ కార్యక్రమంతో పురోహిత,అర్చకులకు సముచిత గౌరవం లభిస్తున్నది.సంతోషం.

**అభ్యాసంచేత విద్య. గుణంచేత మానవుడు, దానంవల్ల డబ్బు, సాధుస్వభావం వల్ల అధికారం రాణిస్తాయి.**



# ధర్మసందేహాలకు సమాధానాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్: 040-24033326.సెల్: 9494872432.

శ్రీనాగేంద్రప్రసాద్,హైదరాబాద్,

**1.నిత్యపితృతర్పణాలలోపితృ,పితామహ,ప్రపితామహులతో పాటు మాతృవర్గము మాతృ, మాతృపితామహి, ప్రపితామహి తర్పణములు చేయవలెనా? తెలుపగలరు?**

**జవాబు:** నిత్యతర్పణములలో కూడ మహాలయములో పితృదేవ తల వర్గమువలెనే అమావాస్య, తిలతర్పణములు సమానము. నిత్యజలతర్పణములు కూడా ఇదే క్రమము. **అదౌ పితా తథా మాతా సనత్నీ,జననీ తథా!** ఇత్యాది వరుసలోనే నిత్యజలతర్పణ ములు అమావాస్య తిలతర్పణములు మహాలయపిండ ప్రదాన ములు చేయవలెను.

**శ్రీమల్లుభొట్ల శేషగిరిశర్మ,కవలకుంట్ల,కడపజిల్లా.**

***1.అపవిత్ర పవిత్రోవా...... సబాహ్యాభ్యంతర శ్శుచి: అభ్యంతర శ్శుచి యా లేక సబాహ్యా అంతరశ్శుచి యా లేక సబాహ్యాంతర శ్శుచి:*** అని చెప్పవలయునా?

**అపవిత్ర: పవిత్రోవా సర్వావస్థాం గతో2పి వా। యస్స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచి:॥**ఇందులో బాహ్య అనగా మన శరీరము బయట ఆభ్యంతరమనగా మన శరీరము లోపల పవిత్రమగునని భావము. విష్ణువును కాదు స్మరించుకోవలసినది కాదు ఇక్కడ. విష్ణువే ఐనను పుండరీకాక్ష నామముతోనే స్మరిం చుకోవలెను.

***2. మూడు సంవత్సరముల కన్నా ఎక్కువగా యుండి 25 సంవత్సరములు వయస్సు కన్నా ఎక్కువ యుండిన వ్యక్తి మరణి స్తే జ్ఞాతులకు ఆశౌచము ఎన్నిరోజులు? 3రోజులా లేదా 10 రోజులా? అతనికి దహనకాండ జరిగితే తదుపరి ఉత్తరక్రియ లు అన్నియు ఆచరించవలయునా?***

***జవాబు:*** చౌల సంస్కారము ఐనను, కాకున్నను మూడు సంవత్స ముల వయస్సు ఉన్నవానికి చౌల సంస్కారము ఐనటిగానే భావించి దశాహ జ్ఞాతులు 10దినములు ఆశుచిత్వమును పాటింపవలెను. అప్పుడు సంధ్యావందనము ఒక్కటి అర్ఘ్యప్రదా నము వరకు మానసికముగా చేసి అర్ఘ్యప్రదాన మంత్రము మాత్రము వాచికముగా చెప్పుచు నిర్వహించు కొనవలెను. ఉపనయన సంస్కారము ఐతేనే అన్ని సంస్కారములు ఉంటవి. లేనిచో పూడ్చి పెట్టిన తర్వాత దహనము లేదు. స్నానము చేయుట ఇంటికి వెళ్ళిపోవుట అంతే ఉండును. తిలోదక, వాసో దకలు ఉండవు. అమావాస్య, తిలతర్పణములలో మాత్రము **యేకేచాస్మత్ కులేజాతా అపుత్రా గోత్రనామకా:। తే గృహ్ణన్తు** మయా దత్తం సూత్రనిష్పీడనోదకం॥ అని జంధ్యమును పిండిన నీరు ఇటువంటి వారికి చెందును.

***3. శవదర్శనము లేక శవస్పర్శ అయిన ఆ రోజున నే ఇతదులు యజ్ఞోప వీతము మార్చుకొనవలయునా?***

***జవాబు:*** శవస్పర్శ అయిన వారు మాత్రమే యజ్ఞోపవీతమును ఆ దిన మునసే మార్చుకోవలనయును. ఒకవేళ అప్పటికి అతడు భోజనము చేసి ఉన్నచో తర్వాత రాత్రి భోజనాదులు చేయకుండ ఉండి అర్ఘ్యప్రధాన ము వరకు సంధ్యావందనం చేసి మరుదినము ప్రాత:కాలముననే మార్చు కొనవలయును. శవదర్శనం అయిన వారికి ఏ అశుచిత్వమును లేదు.

***4. ధర్మోదక సమయములో ఇతరులు అదేస్థలములో అనగా జ్ఞాతులు, మరియు ఇతరులు అచటనే యజ్ఞోపవీతములు మార్చుకొనవలయునా? లేక ఇంటికి వచ్చిన తరువాత మార్చు కొనవలయునా?***

***జవాబు:*** **మరణదినాదారభ్య దశమే2హ్ని ప్రమీతస్య దహనజనిత తాపోప శమనార్థం ప్రేతస్య ఆప్యాయనార్థం చ ధర్మోదకం ఏతత్ ధర్మోదకం ఉపతిష్టతు** అని విడిచి జ్ఞాతులు శిల పైన అజ్ఞాతులు కూర్చపైనను వదలవలెను. తర్వాత స్నానం చేసి అక్కడనే యజ్ఞోపవీతమును మార్చు కొనవచ్చును. తర్వాత ఆశౌచము ఉన్నవారికి స్ప ృశింపరాదు. లేదా ఇంటికి వెళ్ళిన తర్వాత కూడ మార్చుకొనవచ్చును. దీనికి నియమములు లేవు. యజ్ఞోపవీతములు ఎప్పటికేగాని వివాహితులైతే రెండు, తండ్రిగాని జ్యేష్ఠసోదరుడుగాని లేనిచో 3 యజ్ఞోపవీతములు విడివిడిగా వేసికొన వలెను. వారిద్దరిలో ఎవరైనను సజీవముగా ఉన్నచో ఉత్తరీయ ప్రత్యామ్నా యమైన తృతీయ యజ్ఞోపవీతము ధరింపరాదు.

***5. మాధ్యాహ్నిక సంధ్యా వందనము సమయములో ఆచరించాలి?***

***జవాబు:***ఉదయం ఉపాహారము చేసినను మధ్యాహ్న భోజనము కాకపూర్వము ఎప్పుడైనను చేయవచ్చును. సంగవకాలము మొదలుకొని ఎప్పుడైనను చేయవచ్చును.

***6. దేవుడొక్కడే...... సర్వాంతర్యామి ఆకాశాత్పతితం తోయం..... అని అన్నప్పుడు మరి ఈ ముక్కోటి దేవతలు ఎవరు? ఎవరిని ధ్యానించాలి? అందరిపై మనస్సు లగ్నము అగుట కష్టము కదా? యోగరతోవా.... భోగరతోవా.... ప్రకారము మానసికంగా ఎల్లవేళలా "ఓం నమ:శివాయ , ఓం నమో నారాయణాయ 'లేక రామనామము అన్నివేళలా జపిస్తుంటే మంచిది కదా?***

***జవాబు:*** **సత్యం,జ్ఞాన మనన్తం బ్రహ్మ** అని సర్వనియామకుడై సర్వస్రష్టయై సర్వజ్ఞమై సర్వశక్తియుక్తమైన పరతత్వము ఒక్కటే. అది చేసే పనులనుబట్టి నామభేదములు వచ్చినవి. కాని పరతత్వభేదము లేదు.

***7. అన్నింటికంటె మరి యొక ముఖ్య విషయము ఇటీవల చాలమంది సంఖ్యాశాస్త్రజ్ఞులు, వాస్తు పండితులు పేరు మార్చుకొంటే, ఇంటి వాస్తు మార్చుకొంటే అన్ని సంపదలు కలుగుతాయి. రోజుకు రు 100/- లు***

మిగతా ప్రక్కపేజీలో . . .

ఐశ్వర్యానికి ఆభరణం మంచితనం, విద్యకు ఆలంకారం నీతి. ధనానికి అలంకారం దానం. అన్ని గుణాలకి అలంకారం మంచి శీలం!

10వ పేజీ తరువాయి . ..

*సంపాదించే వ్యక్తి తనపేరు మార్చుకొని 8 పెట్రో లు బంకులు పెట్టుకొని కోటీశ్వరుడయినట్లు ప్రకటనలు చేయుచున్నారు. అలాంటపుడు వారే తమపేరు లోని అక్షరము మార్చుకొని ముఖ్యమంత్రిగానో, రాష్ట్రపతిగానో కావచ్చుగదా?*

***జవాబు:*** మా దంతపిష్టము వాడినచో గుండ్రాతితో కొట్టినను దంతములు ఊడిపోవని ప్రకటనలు చేయుచుందురు. ఇట్టివే మీరు చెప్పన ప్రకటనలు కూడ. ఋషి వాక్యము లేనిచో ఏదియు ప్రమాణము కాదు.

**8. ధావళి ధరించి సంధ్యావందనము, మరియు ఇతర శుభకార్య క్రమము లు చేయవచ్చునా? అపరకర్మలు కూడ ఆచరించవచ్చునా? కొందరు పురోహితులు ధావళి ధరించి అపర కర్మలు చేయించుట జరిగినది చేయవచ్చునా?**

***జవాబు:*** కొందరు ఏమి చేసిరో కాని అది వారి కర్మ. ధావళము అపరకర్మ లకు పనికిరాదు. సంధ్యావందనమునకు ధావళము అవసరము లేదు. ***శుచిర్వా పృ2శుచిర్వాప్య కాలే సంధ్యావిధీయతే***అని సంధ్యా నియమము.

***9.క్రొత్త ప్రదేశాలకు, ఇతరుల ఇండ్లకు (గృహములకు) వెళ్ళినపుడు అచట మడినీరు లభ్యము కానపుడు మానసికంగా సంధ్యావందనము, విష్ణు సహస్ర నామ, శతరుద్రీయ పారాయణము, అష్టోత్తర పారాయణము, చేయవచ్చునా? లేదా అచట లభించెడి మాములు ఉదకంతో సంధ్యావం దనాది కార్యక్రమములు ఆచరించ వచ్చునా?***

***జవాబు:*** ఆ ఇంటిలోని ఆడవారు మూత్రవిసర్జన చేసి పాదప్రక్షాళన లేకుం డా కూడ నీరు పెట్టినచో ఆ నీరు మడియే అని కలియుగ ధర్మశాస్త్రమైన పరాశరుల వారు చెప్పరి.

***10.ఒక వ్యక్తి మరియొక ఇంటికి దత్తు వెళ్ళినపుడు అతని ఇంటి పేరు, గోత్రము మారి పోతుంది కాదా? అలాంటపుడు ఆవ్యక్తి చనిపోయిన తన జనకతండ్రి, మరియు తల్లికి గ్రహణ సమయములో, మహాలయ అమావాస్య సమయములో మరియు పుణ్యతీర్థములలో (గయ మరియు ప్రయాగ) తర్పణాది కార్యక్రమములు నిర్వర్తించవచ్చునా?***

***జవాబు:*** నిర్వర్తించవచ్చును. జనకపితరం, జనకమాతరం అని చెప్పవల యును. అట్టి వేరు గోత్రమునకు దత్తు పోయినవారికి **ద్వాముష్యాయణుడు** అని పేరు. మూడుతరాల వరకు రెండు గోత్రములలోను అనగా జనక గోత్రములోను, పాలక గోత్రములోను **వివాహ సంబంధములు చేసికొన రాదు.**

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..........................................................................

ఊరు:..........................................................................

మీప్రశ్న:......................................................................

...................................................................................

...................................................................................

పంపినవారి సంతకము.

# బొడ్డుతాడు



**తా**యత్తుని మనం చాలా అవహేళన చేస్తునాము, వెక్కిరిస్తున్నాం. గతంలో పుట్టిన ప్రతిబిడ్డ ఊడిన బొడ్డు (అమ్బ్లికల్ కార్డ్) ఈ తాయ త్తులలో పెట్టి మొలతాడుకు కట్టేవారు. "బోడ్డుతాడు" మందు లు లేని వైద్యానికి అందని ఎన్నో రోగాలు ఈ బొడ్డుని తిరగతీసి నాకిస్తే తగ్గేవి. ఎవరి బొడ్డు వారికే పనికొచ్చేది కనుక దాన్ని వారికి అందుబాటులో ఉంచటం కోసం చాలా తేలికైన ఖర్చులేని పని ఒక తాయత్తు చేసి దానిలో పెట్టి ఎవరి బొడ్డుని వారి మొలకే కట్టేవారు. స్తోమత ఉన్నవారు, వెండి తాయత్తులు చేయించుకునేవారు. లేనివారు ఏ రాగివో వాడుకునేవారు. ఏ మందుకు తగ్గని వ్యాధి ఎలా తగ్గిందంటే **"తాయత్తు మహిమ"** అనేవారు. ఈ **"తాయత్తుమహిమ"** అనే పదానికి అసలైన అర్థమిదే. ఆధునిక సైన్సు కూడా దీనినే నిరూపించి, ఈ స్టె సెల్ఫ్ క్యాన్సర్, జుట్టు ఊడిపోవటం ,కిడ్ని, రక్త సంబంధంవ్యాధులు, ఎముకల సమస్యలకి ఇలా ఎన్నో అంతుబట్టని,ఇక పట్టాన తగ్గని రోగాలకు కూడా పని చేస్తుందని ప్రచారం చేసుకుంటూ వాటిని భద్రపరచ టానికి బ్యాంకుల తెరిచి కోట్ల వ్యాపారం చేస్తున్నారు. ఈ వాళ ఒక బొడ్డుని భద్రపరచటానికి ఒక బ్యాంకు లాకర్ అద్దె సూమారు 20,000 రూపాయలుంది. ఆ అవసరం లేకుండా తాయత్తులో పెట్టుకుని మొలకు చుట్టుకుంటే అనాగ రికమయింది. అవహేళన చేయబడుతుంది. వెక్కిరించబడు తుంది. అవునులే. బట్ట కట్టుకోవటమే అనాగరికమనప్పుడు మొలతాడు. దానికొక తాయత్తు మరింత అనాగరికమే అవు తుంది. .





**శ్రీరామచంద్రుడు ఇక్కడి శివలింగాన్ని పెన్నానది ఇసుకతో స్వయంగా ప్రతిష్టి:చాడు. ఇది చాలా పురాతన దేవాలయం. గొప్ప విశేషం:-ఈ ఆలయంలోని శివలింగాన్ని మన ం చేతులతో తాకితే మన చేతులకు ఇసుక వస్తుంది. కానీ, ఆ లింగం తరగదు. కరగదు. తరతరాలుగా ముక్తి రామేశ్వరంగా ప్రసిద్ధికెక్కింది.**

**ఈ ఆలయం కడపజిల్లా ప్రొద్దులూరు పట్టణంలోనే ఉంది.**

మన జీవితం విలువను మనం చేసిన పనులనుబట్టి అంచనా వేస్తారు కానీ, జీవించిన కాలాన్నిబట్టి కాదు!

# బ్రాహ్మలు చేసిన పాపం ఏమిటి?

-శ్రీసర్వాభట్ల కుమార్,నెల్లూరు



చరిత్రలో హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, మారణ హోమాలూ సాగించినవారిని ఆధునిక భారతం గతం గత: అనుకుని క్షమించి వదలివేసింది. అంతకు మించి.... మన సాంస్కృతిక వారసత్వ సంపదను, జ్ఞానసంపదను పంచిపెట్టిన విశ్వవిద్యాలయాలను, సము న్నతమైన చారిత్రక కట్టడాలనూ విధ్వంసం చేసిన వారికి విలాస వంతమైన జీవితాన్నను భవించేందుకు కావలసిన వసతులు సమ కూర్చు తున్నాయి. కానీ..... ధర్మ పరిరక్షణకు, సమాజ సంక్షేమానికి కట్టుబడిన బ్రాహ్మణులు మాత్రం ఆధునిక భారతావనిలో పీడనకు గురవుతూనే ఉన్నారు.

గత రెండు శతాబ్దాలుగా ఈ విధమైన బ్రాహ్మణ వ్యతిరేక వాదం సమాజంలో వేళ్ళూనుకుపోయింది. ఇతరులెవరికీ విద్యాబుద్ధులు నేర్చుకునే అవకాశాన్ని బ్రాహ్మణులు ఇవ్వలేదనేది వారు చేసే వితండ వాదం. సమాజంలో తమదే ఉన్నతస్థానమని చాటుకునేందుకే బ్రాహ్మణులు హిందూ ధర్మశాస్త్రాలను స్వయంగా రూపొందించుకున్నారని, సమాజంలో తలెత్తిన వైపరీత్యాలకు ఈ ధోరణే కారణమైందనేది చాలామంది మేధావులనుకునే వారి అభిప్రాయం . అయితే ఈ రకమైన వాదనల్లో హేతుబద్ధతగానీ, వాటికి చారిత్రక ఆధారాలుగానీ లేవు. ఒక అబద్ధాన్ని పదేపదే చెబితే అదే నిజమవుతుందనే నానుడికి ఇలాంటి వాదనలు అద్దం పడతాయి.

బ్రాహ్మణులు ఎప్పుడూ పేదలే. వారెప్పుడూ భారతదేశాన్ని పాలించలేదు. చరిత్రలో బ్రాహ్మణులెవరైనా ఏదైనా భూభాగాన్ని పాలించారనడానికి చారిత్రక ఆధారమేదైనా ఉందా? సమైక్య భారతావనికోసం చంద్రగుప్త మౌర్యుడికి, చాణక్యుడు సహకరించాడు. చంద్రగుప్తుడు చక్రవర్తి అయ్యాక చాణక్యుడి కాళ్లపై పడి రాజగురువుగా కొనసాగుతూ తన ఆస్థానంలోనే ఉండి పొమ్మని వేడుకున్నాడు. అప్పుడు చాణక్యుడు **'నేను బ్రాహ్మణుడిని. పిల్లలకు విద్యాబుద్ధులు గరపడం నా ధర్మం.వారు భిక్షమెత్తుకుని తెచ్చిందే నాకు జీవనాధారం. కాబట్టి నేను నా గ్రామానికి వెళ్ళిపోవడమే ధర్మం'** అని జవాబిచ్చాడు. పురాణాల్లోగాని, చరిత్రలోగానీ ధనవంతులైన బ్రాహ్మణులే ఉన్న ఉదంతాన్ని ఒక్కటైనా చెప్పగలరా? కృష్ణ భగవానుడి జీవితగాధలో సుధాముడి (కుచేలుడు) కి ప్రత్యేక స్థానం ఉంది. సుధాముడు పేద బ్రాహ్మణుడు కాగా, కృష్ణుడు యాదవుడు. ప్రస్తుతం యాదవులు ఇతర వెనుకబడిన కులాల (ఓబిసి) జాబితాలో ఉన్నారన్నది గమనార్హం. బ్రాహ్మణులు అహంభావానికి ప్రతీకలే అయితే తమకంటే తక్కువ కులాలకు చెందిన దేవుళ్ళని వారెందుకు పూజిస్తారు? భోళా శంకరుణ్నే తీసుకోండి. ఆయన కిరాతుడని పురాణాలు చెబుతున్నాయి. మతపరమైన ఆచారాల నిర్వహణ బాధ్యతలు చేపట్టే పౌరోహిత్యం- బ్రాహ్మణుల సాంప్రదాయకమైన వృత్తి. భూస్వాములు (బ్రాహ్మణే తరులు) ఇచ్చే భిక్షతో వారు జీవితం గడిపేవారు. బ్రాహ్మణుల్లోనే మరో శాఖకు చెందినవారు వేతనమేమీ లేకుండానే ఆచార్యులు (ఉపాధ్యాయులు) గా కొనసాగేవారు. మరి... ఇదే సమాజంలో అత్యున్నతమైన పదవులా? వాస్తవానికి దళితులను అణగదొక్కింది భూస్వాములే తప్ప, బ్రాహ్మణులు కారు. ఓబిసీలు సైతం దళితులను అణగదొక్కినవారే. ఈనింద పడింది మాత్రం బ్రాహ్మణులపైన. బ్రాహ్మణుల్లో పౌరహిత్యం చేసేవారు 20శాతానికి మించరన్న నిజం ఎంతమందికి తెలుసు? చదువుకోవద్దని బ్రాహ్మణులు ఎవరినీ ఆదేశించలేదే? ఆ మాటకొస్తే జ్ఞాన సముపార్జనే వారి ఆశయం. ఇదే వారిని శక్తిమంతుల్ని చేసింది. ఇతరులు అసూయ చెందడానికీ ఇదే కారణం. ఇందులో తప్పేవరది? **చదువు సంధ్యలనేవి బ్రాహ్మణులకు మాత్రమే పరిమితమైనవైతే, వాల్మీకి మహర్షి రామాయణాన్ని ఎలా రాయగలిగాడు? తిరువళ్లువార్ తిరుక్కురళ్‌ను ఎలా లిఖించగలిగాడు? ఇతర కులాలకు చెందిన ఎందరో సాధుసంతులు భక్తిపరమైన రచనలెన్నో చేశారు కదా? మహాభారతాన్ని రాసిన వేద వ్యాసుడు ఓ మత్స్య కన్యకు జన్మించినవాడుకాదా? వశిష్టుడు, వాల్మీకి, కృష్ణుడు, రాముడు బుద్ధుడు, మహావీరుడు, తులసీదాసు, కబీర్, వివేకానంద..... వీరంతా బ్రాహ్మణేతరులే.** వీరు చేసిన బోధనలను మనమంతా శిరోధార్యంగా భావించడం లేదా? అలాంటప్పుడు ఇతరులు **విద్యార్జన చేసేందుకు బ్రాహ్మణులు అంగీకరించేవారు కారన్న వాదనకు హేతువెక్కడ? మనుస్మృతిని రచించిన మనువు బ్రాహ్మ ణుడు కాదే! ఆయన ఓ క్షత్రియుడు. కుల వ్యవస్థను వివరించి చెప్పిన భగవద్గీతను రచించినది వ్యాసుడు.**<u>ప్రాచీన గ్రంథాలన్నీ బ్రాహ్మణులకే ఉన్నత స్థానమిచ్చాయి.</u> అందుకు కారణం వారు ధర్మాన్నీ, విలువలనూ పాటించడమే.అరేబియానుంచి వచ్చిన ఆక్రమణదారులు బ్రాహ్మణుల తలలు నరికారు. గోవాను దురాక్ర మించిన పోర్చుగీసువారు బ్రాహ్మణులకు శిలువ వేశారు. బ్రిటిష్ మిషనరీలు అనేక వేధింపులకు గురిచేశాయి. ఇప్పుడు సోదర సమానులైన స్వదేశీయులే వారిని మానసిక క్షోభకు గురిచేస్తు న్నారు. ఇంత జరుగుతున్నా ఎవరైనా తిరగబడ్డారా? వారాణాసి, గంగాఘాట్, హరిద్వార్ ప్రాంతాల్లో నివసంచే 1,50,000 మంది బ్రాహ్మణు

మిగతా ప్రక్కపేజీలో . . .

12వ పేజీ తరువాయి . . .



లను ఔరంగజేబు ఊచకోత కోశాడు. పది మైళ్ళ దూరం నుంచి చూస్తే కూడా కనబడే విధంగా వారి తలలను తెగ్గొట్టి గుట్టగా పోశాడు. ఇస్లాం మతం స్వీకరించనందుకు ఔరంగజేబు బ్రాహ్మణు ల తలలు తెగనరికి, వారి జంధ్యాలను తెంచి వాటిని ఒకచోట చేర్చి నిప్పంటించి చలి కాచుకున్నాడు. కొంకణ్– ప్రాం తంలో మతం మారేందుకు నిరాకరించినందుకు పోర్చుగీసు దురాక్రమణ దారులు లక్షలాది కొంకణ్ బ్రాహ్మణుల్ని ఊచకోత కోశారు. ఒక్క బ్రాహ్మణుడైనా తిరగబడి పోర్చుగీసువారిని చంపిన దృష్టాంత ముందా?

భారత్‌కు పోర్చుగీసువారు వచ్చినపుడు సెయింట్ జేవియర్.. పోర్చుగీస్ రాజుకు ఓ ఉత్తరం రాశాడు. దాని సారాంశ మేమిటంటే.... **ఇక్కడ బ్రాహ్మణులెవరూ లేకపోతే అందర్నీ సునాయాసంగా మన మతంలోకి మార్చేయవచ్చు**' అని. సెయింట్ జేవియర్ బ్రాహ్మణులను విపరీతంగా ద్వేషించేవాడు. జేవియర్ వేధింపులు భరించలేక వేలాది కొంకణ బ్రాహ్మణులు సర్వస్వం వదులుకుని కట్టుబట్టలతో గోవాను వదలి వెళ్లిపో యారు.కాశ్మీర, గంధార దేశాల్లో (ఇప్పటి అఫ్గానిస్తాన్, పాకిస్తాన్ దేశాల్లోని భాగాలు) సారస్వత బ్రాహ్మణులను విదేశీ ఆక్రమణ దారుల ఊచ కోత కోశారు. ఇప్పుడు ఈ ప్రాంతాల్లో సారస్వత బ్రాహ్మలు ముచ్చుకైనా కనిపించరు. ఇంతలా మారణహోమం జరుగుతున్నప్పుడు ఏ ఒక్క సారస్వత బ్రాహ్మడైనా తిరగబడిన దాఖలాలు ఉన్నాయా? (పాకిస్తానీ మిలిటెంట్ల దురాగతాలకు తాళలేక కాశ్మీరీ పండిట్లు తమ స్వస్థలాలను వదిలి వెళ్లిపోయారు. ఉగ్రవాదులు చేపట్టిన కాశ్మీరీ లోయ '**ప్రక్షాళన**' కార్యక్రమానికి తాళలేక కాశ్మీరి పండిట్లు విలువైన తమ ఆస్తిపాస్తులనే కాదు.... ప్రాణాలనూ కోల్పోయారు. ఐదు లక్షల మందికి పైగా పండిట్లు కాశ్మీర్ లోయను వదిలిపెట్టి వలస పోయారు. వీరిలో 50వేల మందికి పైగా ఇప్పటికీ శరణార్థి శిభిరాల్లోనే కాలం గడుపు తున్నారు. కాశ్మీరీ పండిట్లు ఇంత పీడనకూ, వేదనకూ, గురైనా ఎన్నడైనా తిరగపడిన ఉదంతాలు ఉన్నాయా? **భారత్‌పైకి అరబ్బు దేశంనుంచి దండెత్తి వచ్చిన మహమ్మద్ బీన్ ఖాసీం బ్రాహ్మణు లంతా సున్తీ చేయించుకోవాలని షరతు విధించే వాడట.**వారు నిరాకరించినందుకు **పదిహేడేళ్ల వయస్సు పైబడిన బ్రాహ్మణులకు మరణశిక్ష విధించేవాడట. ముస్లిం చరిత్రకారులను ఉటంకిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చెప్పిన వాస్తవమిది.** భారత్‌పై దండయాత్రలు జరిగిన సమయాల్లోనూ, మొఘలుల కాలంలోనూ వందలు, వేల మంది బ్రాహ్మణులు ఊచ కోత గురయ్యారు. కానీ..... బ్రాహ్మణులు తిరగబడిన ఉదంతాలు ఒక్కటీ కనబడవు.

19వ శాతాబ్దం తొలినాళ్లలో ఓ దీపావళి రోజున టిప్పు సుల్తాన్ సైన్యం మేల్కోటే ప్రాంతంపైకి దండెత్తివచ్చి 800 మందిని ఊచకోత కోసింది. **మృతుల్లో అత్యధికులు మాండ్యం అయ్యేంగార్లే.** సంస్కృతంలో ప్రవీణులు వారు. **(ఇప్పటికీ మేల్కోటేలు దీపావళి పండుగ జరుపుకోరు). వారణాసిలో రిక్షా తొక్కేవారిలో చాలమంది బ్రాహ్మణులనే విషయం ఎంతమందికి తెలుసు? ఢిల్లీ రైల్వే స్టేషన్లో బ్రాహ్మణులు కూలీలుగా పనిచేస్తున్నారనే సంగతి తెలిస్తే చాలామందికి ఆశ్చర్యం కలుగుతుంది. కానీ ఇది నిజం. న్యూ ఢిల్లీలోని పటేల్ నగర్‌లో నివసించే రిక్షా కార్మికుల్లో 50శాతం మంది బ్రాహ్మణులే. ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్లలో పనిచేసేవారు, వంటవాళ్లలో 75శాతం మంది బ్రాహ్మణులే. మన దేశంలో 60శాతం మంది బ్రాహ్మణులు పేదరి కంలో మగ్గుతున్నారు.** వేలాది బ్రాహ్మణుల పిల్లలు ఉద్యోగాల వేటలో అమెరికాకు ఇపుడు వలస పోతున్నారు. అక్కడ సైంటిస్టులుగా, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడుతున్నారు. మన దేశంలో నిపుణులు కొరత ఉన్నప్పుడు ప్రభుత్వాలు వారి గురించి ఎందుకు ఆలోచించడం లేదు? గత కాలపు బ్రాహ్మణ సమాజం మొత్తం కడిగిన ముత్యం కాకపోవచ్చు. వారిలో ఏ కొద్ది మంది చేతులకో రక్తం అంటి ఉం డవచ్చు. వారు చేసిన తప్పులను మొత్తం బ్రాహ్మణులందరికీ అంటగట్టడం సబబేనా? **సమాజానికి బ్రాహ్మణులు చేసిన మేలును ఈ ప్రపంచం ఏనాడో మరచిపోయింది. బ్రాహ్మణులు కేవలం వేదాలు, గణిత, ఖగోళ శాస్త్రాల అధ్యయనానికి మాత్రమే పరిమితం కాలేదు. ఆయుర్వేద, ప్రాణాయామ, కామసూత్ర, యోగ, నాట్య శాస్త్రాలను అభివృద్ధి చేసి మానవాళికి అందించిన ఘనత నిస్సందేహంగా వారిదే. బ్రాహ్మణులు స్వార్థపరులే అయితే, విలువైన ఈ శాస్త్రాలన్నిటి మీద హక్కు తమదే అని చాటుకునేవారు. అతి ప్రాచీనమైన శాస్త్రాలపై తమ పేర్లు లిఖించుకుని ఉండేవారు. 'లోకాస్సమస్తాస్సుఖినోభవన్తు' అనే ఒకే ఆశయంతో మానవాళి సంక్షేమం కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. అందుకు ప్రతిఫలంగా బ్రాహ్మణుల్ని శిలువపైకి ఎక్కించేందుకు ఈ లోకం ప్రయత్నిస్తోంది. ఎంత విచారకరం!**

## పుట్టిన రోజు బట్టి మన మనస్తత్వం

**సోమవారం** –ఈ రోజున పట్టిన వారికి ముఖం కళగా ఉంటుంది.

**మంగళవారం**– ఈ రోజున పుట్టిన వారు తమకి, తల్లితండ్రులకి కీర్తి ప్రతిష్టలు వచ్చేలాగా మసులుకుంటారు.

**బుధవారం** – ఈ రోజున పుట్టిన వారు సమ్రతగా ఉంటారు.

**గురువారం** – ఈ రోజున పుట్టిన వారు తల్లితండ్రులకి దూరంగా వెళ్ళి మంచి సంపాదనతో సుఖంగా ఉంటారు.


**శుక్రవారం** – ఈ రోజున పుట్టిన వారు ప్రేమను అందిస్తారు. ప్రేమించబడతారు.

**శనివారం** – ఈ రోజున పుట్టినవారు బ్రతుకుతరువు కోసమే పని చేస్తారు.

**ఆదివారం** – ఈ రోజున పుట్టిన వారు ఆకర్షణీయంగా, కలివిడిగా ఉంటారు.

సంకల్పబలం వున్నవారు అన్నింటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు!



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

గత సంచిక తరువాయి

4.<u>బుధుడు</u> :
ఓం ఉద్బుద్యస్వాగ్నే సమిష్టా పూర్తేసగ్ంస్రుజే ధామయంచ ।
పున: కృణ్వగ్ం స్వాపితరం యువానమన్వాతాగ్ం సీత్వయితంతుమేతం ॥<u>బీజమంత్రము</u> :ఓం బ్రాం బ్రీం బ్రౌం స: బుధాయనమ:
40రోజులు । 17000 జపం చేయాలి.**బుధవారం ప్రారంభించాలి.**
5.<u>బృహస్పతి</u> :ఓంబృహస్పతే అతియదర్యో అర్హాద్యుమద్విభాతి క్రతుమ జ్జేనేషు ।
యద్దీద యచ్చ వసత్తప్రభాత తదస్మాను ద్రవిణం దేహేచిత్రం ॥
<u>బీజమంత్రము</u> : ఓం హ్రాం హ్రీం హ్రౌం స: బృహస్పతయేనమ:
40 రోజులు – 16000జపం చేయాలి. **గురువారం ప్రారంభించాలి.**
6.<u>శుక్రుడు</u> :ఓం శుక్రంతే అన్యద్యజతంతే అన్యద్విషురూపే అహనీ ద్యౌరివాసి ।విశ్వాహిమాయా అవసి స్వధావో భద్రాతేపూషన్ని రాతిరస్తు॥
<u>బీజమంత్రము</u> : ఓం ద్రాం ద్రీం ద్రౌం స: శుక్రాయనమ:
40రోజులు –20000 జపం చేయాలి. **శుక్రవారం ప్రారంభించాలి.**
7.<u>శని</u> :ఓం శమగ్ని రగ్నిభిస్కర్చన్న స్తపతు సూర్యం శంవాతో వాత్వరపా అప్రిధ: ।
<u>బీజమంత్రము</u> : ఓం ఖ్రాం ఖ్రీం ఖ్రౌం స: శనయేనమ: ।
40 రోజులు – 19000 జపం చేయాలి. **శనివారం ప్రారంభించాలి.**
8.<u>రాహువు</u> : ఓం కయానశ్చిత్ర అభవదూత్ సదావృథస్సఖా: కయాశచిష్ఠ యావృతా ।
<u>బీజమంత్రము</u> :ఓం బ్రాం బ్రీం బ్రౌం స: రాహవేనమ:
40రోజులు –18000 జపం చేయాలి.**ఆదివారం ప్రారంభించాలి.**
9.<u>కేతువు</u> :ఓం కేతం కృణ్వన్న కేతవే పేశోమర్యా అపేశషే సముష్భి రజాయథా:
బీజమంత్రము :ఓం ప్రాం(ప్రీం(ప్రౌంస: కేతవేనమ:
40రోజులు– 7000జపం చేయాలి. **మంగళవారం ప్రారభించాలి.**

772.<u>నవరత్న వైభవము</u> : జన్మలగ్న రాశి, నక్షత్రములను బట్టి, ఆరోగ్య ములననుసరించి రత్నములను ఉపయోగించి ఆయురారోగ్యములందేది.

1.<u>కెంపు (రవి)</u>: ఎరుపురంగు, ఉదయ భాస్కరుని పోలియుండును. (మాణిక్యం, పద్మారాగం) ఉత్సాహం,ఆరోగ్యం,ధనలాభం,రాజకీయ విజయం; నేత్ర,ఉష్ణరోగాలు రావు. మనశ్శాంతి కల్గును. ఆయుర్వృద్ధి, క్షయ, శిరోబాధ, ఎముకలు, కండరాల వ్యాధులకు ఉపయోగము. ధైర్యము కల్గును. కడుపులో మంట,కీళ్లవ్యాధులకు, కుష్ఠు, దంతవ్యాధులకు, ముక్కు నుండి రక్తము కారు వ్యాధుల నివారణకుపయోగపడును. ఉద్యోగ లాభం, పితృసౌఖ్యమునకుపయోగపడును.

2.<u>ముత్యము (చంద్రుడు)</u> :తెలుపురంగు,గోమూత్రంలో కొంచెము, లవణమేసి ఆ మూత్రంతో వరి ఆకుతో ముత్యమును కడిగిన మంచిది. కానిచో పగిలిపోవును. స్త్రీ వశీకరణ, ధనలాభము, ఆరోగ్యము కల్గును. స్త్రీలకు సౌభాగ్యవృద్ధియై భర్తృసౌఖ్యం, కుటుంబవృద్ధి, త్వరలో వివాహము కాని వారికి వివాహ యోగ్యత. మనశ్శాంతి, గుండె జబ్బులకుపయోగపడును. స్త్రీ వ్యాధులు, పాండురోగం, గౌరవం, వైభవము,మాతృసౌఖ్యము,శుక్లపుష్టి,అందం, ఆహారాలకు కారకుడు.మలబద్ధకము, నేత్రవ్యాధులు, క్షయ వ్యాధులకు, (చంద్రుడు కారకుడు).చర్మవ్యాధులు, ఉబ్బసం, జ్ఞాపక శక్తికి కారకుడు చంద్రుడు. వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతుంది. సుఖ నిద్ర, వీర్యవృద్ధికి ఉపయోగపడును.

3.<u>పుష్యరాగం (బృహస్పతి)</u>:తెల్లగా వుండును. కనక పుష్యరాగం కొంచెము పసుపుపచ్చ ధనాభివృద్ధి, సంతానం, వ్యాపార విజయం,శత్రువిజయం,ఋణవిముక్తి,వంశవృద్ధి,గృహజీవితానందం; గుల్మరోగం, శుభకార్యాలకు, హృదయం, విద్య, గౌరవములకు, గొంతువ్యాధులకు, కలరా, మూర్ఛవ్యాధులకుపయోగము,కీర్తికి,మంత్రసిద్ధికుపయోగపడును. పుత్ర సంతతికి, శాస్త్ర విజ్ఞానమునకు,రాజకీయవృత్తులకనుకూలము.

4.<u>గోమేధికము (రాహువు)</u> :గోమూత్రపురంగు, తేనెరంగులో వుండును. శాంతస్వభావము, ఉత్సాహం, ధనప్రాప్తి, నష్టద్రవ్య లాభం,స్త్రీమూలక లాభం,సంఘగౌరవం,గృహలాభం, అపస్మారము,మశూచి, పిశాచభయం, యుద్ధాలకు ఉపయోగపడును.. పరవిద్య, కార్యసిద్ధి, తీర్థయాత్రలు, అదృష్టం,వలసలకుపయోగము.కడుపులో మంట, స్త్రీల ప్రసవకాలమందు, సూక్ష్మక్రిములు, విషజంతుకాటుల నివారణకుపయోగపడును.శత్రు, ఋణ, రోగ, కష్టనష్టాలను, ప్రతికూలతలను నివారిస్తుంది.

5.<u>మరకతము(పచ్చ) – (బుధుడు)</u>:చిలకాకుపచ్చరంగు. పైన సున్నము పూసిన బాలసూర్యునివలె ప్రకాశించును. మనోవిచారములు తొలగి కోరికలుతీరును.నేత్రరోగములు రావు. వ్యాపార వృద్ధి,లాభం,జ్ఞాపకశక్తి, బుద్ధిచాతుర్యము, కల్గును. ఉన్మాదము, పిచ్చి, దృష్టిదోషములు తొలగును. ఉదరరోగం, అతిసారం, కుష్ఠు, స్త్రీ–పురుష గుతి, నూతన ప్రయత్నాలు, బంధుసఖ్యత, కార్యసిద్ధి, నిత్యకౌమారత,సంపదలకుపయోగపడును. రక్తపోటు, కడుపులో మంట, కాన్సర్, నరాల వ్యాధులకు పచ్చకామెర్లు, కడుపునొప్పి వ్యాధులకుపయోగము. వైద్యవృత్తికి తోడ్పడుతుంది.

మిగతా వచ్చే సంచికలో . . .

జ్ఞానం వంశపారంపర్య హక్కు కాదు. ఎవరకి వారు కష్టపడి ఆర్జించుకోవల్సిందే!






వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

## "అరణ్య కాండము"



ఆ ప్రశాంత వాతావరణమును జూచి రాముడు సుతీక్ష్ణమునితో-మునివర్యా-మీ గురువర్యులతో సీతా లక్ష్మణ సమేతుడై శ్రీరాముడు తమ దర్శనము కొఱకు వేచి యున్నాడని చెప్పుమనగా-ఆ ఋషివర్యుండు వేగిర రమే ఆశ్రమ ఉపరి భాగములోనికి వెళ్లెను. అచట అగస్త్యుల వారు తోటి మునులకు రామకథా విశేషములను బోధించుచున్నారు. సుతీక్ష్ణుడు వచ్చి, సీతాలక్ష్మణ సమేతుడై శ్రీరాముడు తమ దర్శనమునకు వేచియున్నాడని చెప్పిన తోడనే, అగస్త్యులు అమితానంద కందితుడై-నీకు శుభముగుగాక-నా హృదయ పీఠమున సుస్థిరముగా ఉన్న ఆ రామభూపాలుని వెంటనే తీసుకుని రమ్ము. నేనా రాముణ్ణే ధ్యానించుచూ ఆయన రాకను స్వాగతిస్తూ ఇక్కడనే నిలిచి యుందునని-అగస్త్యులనిన తోడనే- రఘుకుల భూపాలుడు రావడం జూచి- అగస్త్యుడు ఆనందపులకితుడై-**రామా రఘువంశ సోమా! నీకు స్వాగతం, నీకు మేలగుగాక- నా మహద్భాగ్యం కారణంగా మీ తోడి సమాగము లభించినది, నేటి దినము శుభదినముగా సఫలమైనది, నా మహద్భాగ్యవశమున మీ సమాగము లభించింది. నాకు అత్యంత ప్రియుడగు రాముడే అతిధిగా వచ్చిన ఈ దినము ఎంతటి శుభదినమో కదా!** ప్రస్తుతించగనే-

రాముడు ఆనంద పులకితుడై-అగస్త్యునికి సీతా లక్ష్మణులతో సాష్టాంగ దండప్రణామం చేసెను. అగస్త్యుడు రాముణ్ణి లేవనెత్తి హృదయానికి హత్తుకుని భక్తి పూర్వకముగా స్పృశిస్తూ-రాముని స్పర్శచే ఆయన కనుల వెంట ఆనంద బాష్పములు రాలినవి. అనన్తరము అగస్త్యులు రాముని హస్తమును తన హస్తము నందుంచుకుని, ఆశ్రమములోనికి గొనివచ్చి సుఖాసనముపై ఆసీనుణ్ణి చేసి, విధివిధానముగా అర్చించెను. తరువాత వివిధ వనఫలములను కొసరి కొసరి ఆరగింపచేసెను.

భుజించిన పదప ఏకాంతుడై ఉన్న రాముణ్ణి జూచి మునివర్యుండు-రఘునందనా, పూర్వము క్షీరసాగర తీరమున బ్రహ్మదేవుడు భూభారమును హరింపగ, రావణుణ్ణి సంహరింపమని ప్రార్థనం చేసియున్నాడు. నాటి నుండియూ నీ దర్శనాభిలాషతో తపము చేసుకుంటూ ఉన్నాను. నీ స్మరణ చేయుచు, నీ రాకకు ఎదురుచూస్తూ ఇక్కడనే ఈ మునులతో నివసించుచున్నాను. సృష్టికి పూర్వము నీవొక్కడివే ఉంటివి. ఆ సమయమున వేరేదియూ లేదు. నిన్నే ఆశ్రయించుకుని, నిన్నే విషయము గావించుకుని మాయ నీ శక్తియేయని చెప్పబడుచున్నది. నిర్గుణుడవైన నిన్ను ఆవరించిన ఆ మాయను వేద పారంగతులు **'అవాకృత'** మని చెబుతున్నారు. మరి కొందరు దీనికి మూల ప్రకృతి అంటున్నారు. వేరొకరు **'మాయ'** మరొకరు **'బంధన'** మని అనేకానేకములుగా చెప్పుచున్నారు.

క్షుభితమైనపుడు ఆ శక్తి నుండి మీ ప్రేరణచే అహంకారము పుట్టును. అనృతమైన అహంకారము, సాత్విక రాజస తామసములని మూడు విధములాయెను. రామా! నీ అహంకారము నుండి శబ్దరస స్పర్శరూప గంధములను తన్మాత్రలు ఐదు జనించినవి. వీనిలో పూర్ణ గుణములతో కూడి ఉత్తర గుణవృద్ధి క్రమముగా ఆకాశము,వాయువు, అగ్ని, జలము, పృథ్వి అను పంచభూతములు జన్మించినవి. రాజసాహంకారము నుండి దశేంద్రియములు మాత్రమే జన్మించినవి. సాత్విక అహంకారము నుండీ ఇంద్రియ అధిష్టాన దేవతలు, మనుస్సు ఉత్పన్నమయినవి. పైన ఉదహరించిన మాయా విస్తార రూపము నుండి అనగా సూక్ష్మ పంచభూతముల నుండీ సూక్ష్మ శరీరరూప హిరణ్యగర్భుడుద్భవించెను. ఇతనినే మహాలింగమనీ, సూత్రాత్మ యనీ, ప్రాణశక్తియనీ, క్రియాశక్తి యనీ అందురు. ఇదియే సర్వవ్యాపి పటములోని సూత్రము వలె తెలియును.

పిమ్మట స్థూలమైన భూత సమూహము నుండి విరాట్పురుషుడు జన్మించెను. విరాట్పురుషుని నుండీ సంపూర్ణ స్థావర జంగమగు ప్రపంచ ముద్భవించెను. హే ప్రభూ! కాలము, కర్మము వీటి క్రమమున నీవే దేవ తిర్యక మనుష్యాది యోనులలో ప్రకటితమగుచున్నావు. నీ మాయా గుణ భేదము ననుసరించి, నీవే రజోగుణము ద్వారా జగత్ సృష్టికర్త బ్రహ్మదేవునిగా, సత్వగుణము ద్వారా జగద్రక్షణ కావించు విష్ణువుగా, తమోగుణముచేత సంహార కర్తయైన శివునిగా రూపులు దాల్తువని విద్వాంసులగు వారందురు.

లోకములో నీ భక్తి తత్పరులై నీ మంత్రజపము చేయు వారికి, ఉపాసించెడు వారికి, వారి అంత:కరణమునందే విద్య ప్రావిర్భవించును. వేరెవ్వరి యందనూ కలుగదు. కావున మీ యందు భక్తిగల పురుషుడు నిస్సందేహముగా ముక్తుడగును.నీ భక్తి రూపామృతం లేనివానికి స్వప్నమునందుకూడా మోక్షము కలుగదు.

లోకమున సాధుసాంగత్యమే మోక్షమునకు ముఖ్య కారణము. సంపత్తులో విపత్తులో సమాన చిత్తము గలవారు, నింద్రియ నిగ్రహము కలవారు శాంతచిత్తులు, నీయందు భక్తి

మిగతా ప్రక్క పేజీలో . . .

సుఖశాంతులు అనేవి సంపదలో కాదు, సంతృప్తిలో ఉన్నాయి!



**15వ పేజీ తరువాయి . . .**

కలవారు, ఏ కోరికలూ లేనివారూ, ఇష్టా ఇష్టములందు ప్రాప్తియందు సమభావం కలవారు. ఆసక్తి రహితులు, సర్వాదా బ్రహ్మపరాయణులై ఉండువారు, నియమ నియమాది గుణసంపద కలవారు. వీరే సాధుజనులన బడుదురు. ఇట్టి సాధుపురుషుల సాంగత్యము కలిగినపుడు మానవులకు కథా శ్రవణమున ప్రీతి కలుగును. అట్లు మీయందు ప్రీతి కలిగిన మీదట విస్తారముగ విషయ జ్ఞానము కలుగును. ఇదియే ముక్తికి కుశలజన సేవితమగు ప్రథమ మార్గము. రాఘవా-నాకు మీయందు ప్రేమలక్షితమైన ఉత్తమభక్తి సదా ఉండుగాక. రామా - నాకు అత్యధికముగా నీ భక్తుల సాంగత్యము కలుగు గాక. రామా నేడు మీ దర్శనముచే జన్మ సఫలమైనది. యజ్ఞములన్నియూ ఏడు సఫలమైనవి. నేను చాలాకాలము అనన్య భావముతో తపమాచరించితిని. ప్రత్యక్షముగా నిన్ను పూజించ కలిగితిని. ఇది నా అదృష్టము. ఓ రామా నీవు సీతాసమేతుడవై నా హృదయమందు నివసింతువు గాక. నేను నడుచుచున్ననూ, తిరుగుచున్ననూ సార్వకాలికముగా నీ స్మరణ నిలిచి యుండుగాక.

ఈ విధముగా కొలిచిన అగస్త్య మునీంద్రుడు, శ్రీరాముని కొరకే ఇంద్రుడు యిచ్చిన ధనస్సును, రెండు అక్షయ తూణీరములను, రత్నఖచిత ఖడ్గమును యిచ్చి, రామా! భూమికి భారమైన రాక్షసులను సంహరింపుము. ఆ కార్యమును నిర్వర్తించుటకే కదా నీవీ మాయా వేషధారివైతివి. ఇచ్చట నుండి రెండు యోజనముల దూరమున గౌతమీ నదీ తీరమున పవిత్రమగు సుందరమగు నామముతో పంచవటి యను ఆశ్రమము కలదు. రాఘవా-మీగా వనవాస శేషకాలమును అక్కడే గడుపుదు. అచ్చటనుండియే మీ దేవకార్యములన్నీ నడుపుదు' అన్న అగస్త్యుని మధుర వచనములతో, ఆయన స్తోత్రము విని, ఆయనిచ్చిన ఆయుధములతో ఆయన చూపిన మార్గమున ఏగెను.

సీతా రామలక్ష్మణుల అలా మార్గమున వెడుతూ ఎదుట ఓ కొండశిఖరములా కూర్చుని ఉన్న జటాయువును జూచి రాముడు లక్ష్మణుని పిలిచి-సౌమిత్రీ నా ధనుర్బాణములను తెమ్ము- అతడెవడో రాక్షసునిలా ఉన్నాడు. ఋషులను భక్షించు ఈ రాక్షసుణ్ణి తక్షణమే వధించెదను అనగానే - ఆ వచములను విన్న జటాయువు భయపడి 'రామా-నేను రాక్షసుడను కాను, నీ తండ్రి ప్రియ సుఖుడను. జటాయువను నామము కల గృధ్రమును.నీకు మేలు చేయటకే పంచవటి యందు నివసించుచున్నాను. నీవునూ లక్ష్మణుడునూ వనమున వేటకేగిన సమయములో సీతను సంరక్షించుచుందును-అనుచు స్నేహము కోరుతూ ఆడిన మాటలను విని రాముడు "గృధ మహారాజా బాగు,బాగు.ఇచట సమీపమునందే యుండుము.మాకు ప్రియము సేయుము,అంటూ జటియువును ఆలింగనము చేసుకుని సీతాలక్ష్మణ సహితుడై పంచవటి కేగెను.

గౌతమీ తటమును సమీపించి, అచట పంచవటిలో నొక పర్ణశాలను లక్ష్మణునితో కూడి విశాలముగ నిర్మింప చేసెను. ఆ ప్రాంతము కాలుష్యరహితమై జనసంచారము లేని ప్రశాంత వాతావరణమున, మువ్వురునూ వసించుట కనువుగ దేవలోక వాతావరణమును దీప్తి చెందించినట్లుండెను.లక్ష్మణుడు సీతారాములకు కంధమూల ఫలాలను తెచ్చి యిస్తూ,నిరంతరము ధనుర్బాణ ధారియై సీతారామసేవాతత్పరుడగుచూ, నలు దిక్కులా వీక్షిస్తూ సంరక్షకుడిగా ఉండెను.రాత్రిళ్ళు సైతం లక్ష్మణుడు కునుకు పోయెడివాడు కాదు.పూర్తి రక్షణ భారం వహించిన రక్షకుడివలె అప్రమత్తంగా ఉండెడివాడు. వారు మువ్వురునూ గౌతమిలోనే స్నానమాచరించెడివారు.నిత్యమూ వారికి నీరును తెస్తూ, లక్ష్మణుడు సకల సేవలూ చేస్తుండెడివాడు.

మిగతా వచ్చే సంచికలో . . .

శ్రీలక్ష్మీమదనందనంతిప్రసన్న:

**శ్రీ అనంతపద్మనాభ టూర్స్ & ట్రావెల్స్,**



**దక్షిణభారత (ఉడిపి పర్యాయ,రామేశ్వర) యాత్ర**



తేదీ 1-1-2016 నుండి 20-1-2016 వరకు

**ప్రతినిత్యం దేవతార్చన, మడితో భోజనము, రాత్రి ఉపాహారము,2 టీ/కాఫీ, వసతి సౌకర్యము, బస్సు చార్జీ, లగేజి కూలి చార్జీలు కలిపి.**

**యాత్రాస్థలములు:** శ్రీశైలం,అహోబిలం,మహానంది,తిరుపతి,గోవిందరాజపట్టణం,మంగాపురం,గోల్డెన్ టెంపుల్,(వెల్లూరు),కంచి,తిరుక్కోయిలూరు,శ్రీముష్ణం,కుంభకోణం,తంజావూరు, శ్రీరంగం, మధురై, రామేశ్వరం, కన్యాకుమారి, సుసీంద్రం, తిరువనంతపురం,గురువాయూరు,సుబ్రమణ్యం ధర్మస్థళ,ఉడిపి,దుర్గాబెట్ట,పాజకాక్షేత్రం,గోకర్ణ,స్వాతిసవణూరు,హైదరాబాద్.

**సీటు ఒక్కింటికి చార్జీ రూ.14,800/-లు మాత్రమే,సీటు ఒక్కింటికి ముందుగా రూ.3000/- చెల్లించి మీ సీటు రిజర్వు చేయించు**

వ్యవస్థాపకులు:- డి.విజయేంద్ర చార్య కోస్గి,12-1-321/ఏ,ప్లాట్‌నెం.12,ఆనంద్‌నగర్,రోడ్‌నెం.4, నాగోల్,బండ్లగూడ, హైదరాబాద్, సెల్: 9866305191,9440702447.

**సూచన: 2015-నవంబరు,డిసెంబరులో 9రోజుల శ్రీలంక శాంకరీ దేవిశక్తి పీఠం యాత్ర కలదు.సీటు ఒక్కింటికి రూ.35,000/-**

## వచ్చే ఏడాది మారిషస్‌లో ప్రపంచ తెలుగు మహాసభలు

బెంగళూరు: **మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్ నగరంలో వచ్చే ఏడాది నవంబరులో రెండు రోజుల పాటు ప్రపంచ తెలుగు మహాసభల్ని నిర్వహించనున్నట్లు మారిషస్ తెలుగు సాంస్కృతిక నిలయం అధ్యక్షుడు నారాయణస్వామి సన్యాసి ప్రకటించారు.** బెంగుళూరు తెలుగు విజ్ఞాన సమితి అధ్యక్షుడు రాధాకృష్ణరాజు, పదాధికార్లు జయచంద్రారెడ్డి, గంగరాజు, శ్రీనివాసయ్యాలతో కలసి ఆయన ఈనెల 20వతేదీన విలేకరులతో మాట్లాడారు. పోర్ట్‌లూస్‌లోని మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్, ఇందిరాగాంధీ ఆడిటోరియాల్లో ఈ సమావేశాల్ని నిర్వహిస్తామన్నారు. సభలకు భారత, ఇతర దేశాల నుంచి వేయిమంది ప్రతినిధులు హాజరుకానున్నారని చెప్పారు. ప్రతి రెండేళ్లకోమారు ఇరుగు పొరుగు దేశాల్లోని తెలుగు సంతతి సమావేశాల్ని కూడా పోర్ట్ లూయిస్‌లో నిర్వహించనున్నట్లు నారాయణస్వామి తెలిపారు. 125 తెలుగు ప్రాథమిక పాఠశాలల నిర్వహణకు మారిషన్ ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తోందని నారాయణస్వామి చెప్పారు. ఉన్నతపాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో తెలుగును ఒక సబ్జెక్ట్‌గా బోధిస్తున్నారని, ఇందుకూ సాయాన్ని అందిస్తోందని వివరించారు. **కొత్త రాష్ట్రాల ఆవిర్భావం కావటంతో తమ సంఘం పేరులో ఆంధ్రపదాన్ని తెలుగుగా మార్చినట్లు చెప్పారు.**




నెల్లూరు: సూరం బాలకృష్ణన్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు శ్రీమతి రాజ్యలక్ష్మి, సరస్వతి, భట్టారం శ్రీనివాసులు దాతృత్వంతో బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో వెంగ్రావు నగర్ తాతయ్య మునిసిఫల్ పాఠశాలకు చెందిన 350మంది విద్యార్థినీ విద్యార్థులకు మతాలకతీతంగా బాలలదినోత్సవం సందర్భంగా భోజన ప్లేట్లు, పెన్సిల్ బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమ మునకు ప్రధానోపాధ్యాయులు గోపాలరాజు, బ్రాహ్మణమహాసభ ప్రతినిధులు డా॥సర్వేపల్లి అజయ్‌కుమార్, రాళ్ళపల్లి రామ సుబ్బారావు, వి.నాగదేవిప్రసాద్, ఆర్.వెంకట్రామన్, సతీష్, ఆర్.వి.యస్.ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మనిషి విలువ.???

**ఒ**కరోజు ఒక మనిషి గురునానక్‌దగ్గరకు వెళ్ళి గురూజీ మనిషి బ్రతుకు వెల ఎంత? అని అడిగితే ఆయన ఆయన దగ్గరవున్న రాయిని ఆ వ్యక్తికి ఇచ్చి దాని వెల ఎంతో కనుక్కొని రమ్మని చెప్పి పంపించారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని అమ్మరాదని షరతు విధించారు.

ఆ వ్యక్తి ఆ రాయిని తీసుకుని వెళుతుంటే, ఓ పళ్ళ వ్యాపారి ఎదురుగా వచ్చాడు. వ్యాపారి రాయిని చూచి, అది ఇస్తే 12పళ్ళు ఇస్తానన్నారు. ఆ రాయి అమ్మకూడదు కాబట్టి అతను ఇంకొంచెం ముందుకు నడిచాడు.

ఈసారి కూరల వ్యాపారి తారసపడ్డాడు. రాయిని పరీక్షగా చూచి ఓ బస్తా బంగాళాదుంపలు ఇస్తానన్నాడు. ఆ రాయి అమ్మకూడదు కాబట్టి అతను ఇంకొంచెం ముందుకు నడిచాడు.

ఈసారి బంగారు వ్యాపారి ఎదురుపడ్డాడు. ఆయన రాయిని అటూ ఇటూ తిప్పిచూచి, అయ్యా! ఇది విలువైన వస్తువు. నేను ఇచ్చుకోలేను కానీ, కోటిరూపాయలపై వరకు తూగుతుంది. ఆ రాయి అమ్మకూడదు కాబట్టి అతను ఇంకొంచెం ముందుకు నడిచాడు.

చివరకు ఓ రత్నాల వ్యాపారి దగ్గరకు వెళ్ళి రాయిని చూపించారు. అతను పరిశీలన చేసి అయ్యా! దీనికి వెల కట్టగలవారు లేరు. అత్యంత విలువైన రాయి అని చెప్పాడు. ఆ రాయి అమ్మకూడదు కాబట్టి ఆ వ్యక్తి తిరిగి నానక్‌గారి వద్దకు వచ్చి జరిగినదంతా వివరించాడు.

నానక్‌గారు నవ్వుతూ, "పళ్ళవాడు 12ఫలములు, కూరల వాడు బస్తా బంగాళాదుంపలు, స్వర్ణాచారి కోటి రూపాయలు, రత్నాల వ్యాపారి వెలకట్టలేమని నిర్ణయించారు.

ఈ **రాయిలాగే ప్రతి మనిషీ ఓ రత్నంలాంటివాడే. మనిషి విలువ ముందరగల వ్యక్తి తమ తమ అనుభవాల మేరకు తమ తమ స్థాయి మేరకు అంచనా వేస్తారు. అందు మూలమున నిన్ను తక్కువ చేస్తే ఆందోళన చెంద వద్దు. నీ విలువను గుర్తించగలవారు తప్పక తారస పడతాడు. ఆరోజు వస్తుంది. నిన్ను నువ్వు గౌరవించుకో. ప్రపంచంలో ప్రతి వ్యక్తీ ప్రత్యేకం."** అని బోధించి పంపారు.

### కేతగుడిపిలో ఘనంగా జరిగిన కార్తీక వనభోజనకార్యక్రమం

మార్కాపురం రైలేంవస్టేషన్‌కు సమీపంలోని కేతగుడిపి గ్రామంలో నవంబరు 29వతేదీన "కార్తీక భోజన"కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ అధ్యక్షులు, కోశాధికారులు శిరసనగండ్ల సుబ్రహ్మణ్యం, ఉప్పల పిచ్చయ్య అధ్వర్యంలో ఉదయం అభిషేకాలు, అనంతరం భోజనకార్యక్రమం జరిగింది. మార్కాపురం పట్టణం నుండి, పరిసరప్రాంతాల నుండి భక్తులు, బ్రాహ్మణులు విరివిగా పాల్గొన్నారు.

నలుగురికీ ఉపయోగపడే గృహస్థ ధర్మం సన్యాసం కంటే శ్రేష్టం!

# హైందవ సంస్కృతి ప్రపంచానికే ఆదర్శం



హిందూ దేవాలయాల ప్రతిష్ఠాన పీఠాధిపతి కమాలానందభారతి శ్రీకాకుళం సర్వోత్తమ **భారతీయ హైందవ సంస్కృతి సాంప్ర దాయాలు భూమండలానికే ఆదర్శ వంతమైనవని హిందూదేవాలయ ప్రతిష్ఠాన పీఠాధిపతి, పరివ్రాజకాచార్య కమలానంద భారతీ స్వామీజీ స్పష్టం చేశారు.** జిల్లాలోని పొందూరు మండలం కృష్ణాపురం ఆనందాశ్రమం వేదికగా ఆశ్రమ వ్యవస్థాపకులు స్వామి శ్రీనివాసానంద సరస్వతీ అధ్యక్షతన ఈనెల 20వతేదీన జరిగిన **అఖిలాంధ్ర హిందూ మహా సమ్మేళంలో ఆయన ప్రసంగించారు.** హిందూ ధర్మాన్ని పరిరక్షించ డానికి నడుం బిగించాలని, అన్యమత ప్రచారాలను, గోవధను అడ్డుకో వడంలో సైనికులుగా హిందువులంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. హిందూ సమాజంలో చొరబడి మతమార్పిడులకు పాల్పడిన ఎంతటి శక్తినైనా అడ్డుకోవడంలో ఆశ్రమాలు, సాధువులు, ధార్మిక, పీఠాధిపతులు ప్రజలను చైతన్యం పరుస్తూ తిప్పి కొడతామని హెచ్చరించారు. హిందువులజాతి పరిరక్షణకు బాధ్యత వహించడంలో నిర్లక్ష్యత తగద న్నారు. దైవాన్ని దైవంగానే చూడాలి తప్ప, వికృత రూపాల్లో చూపడం సరికాదన్నారు. భగవంతునికి దగ్గరగా ఉండాలని, వృత్తిని దైవంగా చూడాలని పలు చారిత్రక ఆధారాలతో వృత్తిలో గత దైవం ఏ విధంగా ఉండేదో విశ్లేషించారు. హిందూ ధర్మరక్ష సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ గురవయ్య, విశ్వహిందూపరిషత్ రాష్ట్రప్రతినిధి కంధత్వవాసులు ప్రసంగిస్తూ హిందువులంతా సమన్వయంగా వ్యవహరించాలని హైందవ ధర్మానికి విఘాతం కలిగించిన ఎలాంటి శక్తినైనా తిప్పికోట్టడంలో వెనుకంజ వేయరాదన్నారు. తిరుపతికి చెందిన స్వరూపానందస్వామి, అమరావతికి చెందిన స్కంద దేవానంద స్వామిజీ. ఉత్తరాంధ్ర సాధుపరిషత్ గౌరవాధ్యక్షులు సమతానందస్వామి, ఒడిశాకు చెందిన రామానందభారతీ, రుషీకేష్ పరమేశ్వరానందస్వామి, నిరంజనానంద గిరిబాబా, ఆబేదానందస్వామీజీ, సర్వేశ్వరానంద ఉదాసీన స్వామీజీ, యోగానందభారతీ స్వామీజీ తదితర స్వామీజీలు పీఠాధిపతులు, ధార్మిక పరిషత్ సంస్థల ప్రతినుధులు తమ ప్రసంగాలు గీతాల ద్వారా భక్తులను ఉత్తేజపరిచి వారి మనస్సులో హైందవ ధర్మ బాధ్యతలను నింపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఉత్తరాంధ్ర సాధు పరిషత్, భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ పీఠ్, కృష్ణంవందే జగద్గురుమ్, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, బ్రహ్మకుమారీస్, ధర్మప్రచార మండలి తదితర ఆధ్యాత్మిక, ధార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందూ సమాజం చైతన్యానికి ఆర్ఎస్ఎస్ దోహదం

నిడదవోలు,: ప్రపంచమంతటిలో దేశభక్తిపూరితమైన సేవా భావం గల స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అని సంఘ్ ప్రాంతీయ రాష్ట్ర కార్యవాహ్ డి.వి కృష్ణంరాజు అన్నారు. స్థానిక విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో జిల్లాస్థాయి ఆర్ఎస్ఎస్ ముఖ్య కార్యకర్తల శిక్షణాశిబిరం నిర్వహించారు ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా కృష్ణంరాజు విచ్చేసి ప్రసంగించారు. శిబిరాధికారి ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు గద్దా మజ బూ సత్యానారాయణ అధ్యక్షత వహించి ప్రసంగించారు. మన దేశాన్ని, జాతిని శక్తివంతంగా చేసేందుకు యువత జాతీయతను పెంపొందించుకోవాలన్నారు. హిందూ సమాజం చైతన్యవంతానికి ఆర్ఎస్ఎస్ పనిచేస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్ సంఘ్‌చాలక్ మంతెన రామచంద్రరాజు మాట్లాడూతూ మన దేశ సమైఖ్యతకు, సంరక్షణకు గత తొమ్మిది దశాబ్దాలుగా ఆర్ఎస్ఎస్ కృషిచేస్తూ జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ శిబిరానికి జిల్లా నుండి సుమారు వంద మంది స్వయం సేవక్‌లు హాజర య్యారు. అనంతరం పట్టణ ప్రధాన వీధులలో పద సంచలన్ నిర్వహించారు. స్థానిక బాలుర జూనియర్ కళాశాల క్రీడాప్రాంగ ణంలో యోగాసనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ్ బి సుబ్బరాజు. ప్రచారక్ కొండారెడ్డి, అడ్డాల శ్రీనివాసు, వేదుల జనార్ధనరావు, ఘంటసాల గణపతి, గమిని వెంకటరత్నం, పెరునమాళ్ల సత్యానారయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



**ఎంత ప్రయత్నం చేసినా ఆదాయం పెరగక పోవడం, ఒకవేళ కష్టపడి కొంత దాచుకున్నా, ఏదో ఒక అవసరానికి అంతా బయటకు తీసి ఖర్చు చేయ్యాల్సి రావడం. సేవింగ్స్ చెయ్యడానికి ఎంత ప్రయత్నం చేసినా వీలు పడక పోవకపోవడాన్ని నిరోధించేందుకు-**

- శ్రీలక్ష్మి దేవి అష్టకం ప్రతి రోజు 9 సార్లు పారాయణ.
- ప్రతి శుక్రవారం శ్రీలక్ష్మి దేవికి 108 నామాలు మరియు ఎర్ర గులాబీలతో పూజ.
- నువ్వుల నునెతో దీపారాధన ,ప్రతిరోజూ దీపారాధనకు గుడిలో నూనె లేదా ఆవు నెయ్యి సమర్పించడం.
- శ్రీవెంకటేశ్వర స్వామి గుడిలో స్వామి వారికి పుష్పమాల సమర్పించడం.
- కొల్హాపూర్ లక్ష్మీదేవి ఆలయమునకు వెళ్ళి రావడం.
- గురు గ్రహానికి 16000 జపం. శెనగలు 1.25 కే.జీల దానం.



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురి శ్రీకాంత్,సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణశర్మ బ్రాహ్మణ సమస్యలపై వినతి పత్రాన్ని అనంతపురంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఇటీవల అందజేసిన దృశ్యం..




ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌శర్మ విజయవాడలో రాష్ట్రమహిళా అధ్యక్షురాలి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

## రాష్ట్ర సమాఖ్య వార్తలు



రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు, ప్రముఖులు

### ప్రతి పండుగ వెనుక సంస్కృతీ సంప్రదాయాలు

ప్రతి పండుగ వెనుక సంస్కృతి సంప్రదాయాలతో పాలు శాస్త్రీయత దాగి ఉందని రాష్ట్ర బ్రాహ్మణ సంఘం ఆధక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని ప్రతి దేవాలయంలో ఇటీవల వనభోజనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సేవా ట్రస్టు ద్వారా పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకారవేతనాలతోపాటు అర్చకుల అభివృద్ధికి తగు పథకాలను రూపొందించి ముఖ్యమంత్రికి అందించామని తెలిపారు. స్పందించిన ప్రభుత్వం పురోహితుల సౌకర్యార్థం ఏకలవ్య వంటి మూడు పథకాలతో ఆదుకోవాడానికి అంగీకరించిందన్నారు. రామాయణాన్ని ఆంగ్ల భాషలోకి అనువదించిన విశ్రాంత అధ్యాపకులు రాజారావు. పాగరాజారావు. భగవద్గీత అనే పుస్తకాన్ని తెలుగులో రాసిన విశ్రాంత అధ్యాపకుడు సత్యమూర్తి, క్రీడల్లో, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ప్రసంశా పత్రాలను అందించారు. జర్నలిస్టులు రామ్ ప్రసాద్, రఘు, చక్రపాణిని సన్మానించారు.సంఘం సభ్యుల బీఎస్ శ్రీధర్, ప్రసాద్, రంగారావు,శంకరమఠం అధ్యక్షులు శివానంద,సంస్కృత పండితులు కేవీఆర్ మూర్తి పాల్గొన్నారు.

*(కొందూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి)*

## బ్రాహ్మణుల సంక్షేమానికి పటిష్ఠ కార్యాచరణ

ఏలూరు : బ్రాహ్మణుల సంక్షేమానికి అంకితభావంతో సమన్వయంగా పటిష్ట కార్యాచరణ చేపట్టామని బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్ తెలిపారు. ఆర్ఆర్‌పేట లోని శ్రీమంత్ మార్కండేయ వేద పాఠశాలలో 18వతేదీన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ సమాఖ్య ద్వారా బ్రాహ్మణుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.500 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని. తొలివిడతగా రూ. 60 కోట్ల మంజూరుతో 12,800 మంది బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. **ఈ ఏడాది రూ.200 కోట్లు సమాఖ్యకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పేద అర్చకులు, వంట బ్రాహ్మణులకు రూ.5 లక్షల భీమా సదుపాయం కలుగచేయాలని విజ్ఞప్తి చేశారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు ఉపకార వేతనాలు ఇస్తోన్న నేపథ్యంలో విద్యార్థులకు కేజి నుంచి పీజీ వరకు ఉపకార వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి జిల్లాలో బ్రాహ్మణ భవన్ ఏర్పాటుకు స్థలం, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. పేద బ్రాహ్మణుల గృహ నిర్మాణం కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఎకరాల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.** సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టి.నారాయణశర్మ మాట్లాడుతూ తేదేపాకు వెన్నంటి నిలిచిన బ్రాహ్మణులకు అన్ని విభాగాల్లో కీలక పదవులు ఇచ్చి గౌరవించాలని కోరారు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఎస్.మధుబాబు, సీఏపి శ్రీనివాసరామానుజాచార్యులు. రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్ఎన్ శ్రీనివాస్, అన్యాక్రాంత బ్రాహ్మణ ఆస్తుల పరిరక్షణ సంఘం కన్వీనర్ సిహెచ్ రఘురాం, బ్రాహ్మణ ఐక్య కార్యాచరణ కమిటీ,ఏలూరు అధ్యక్షుడు వీవీవీ హనుమంతరావు, కార్యదర్శి తోలేటి శ్రీనివాస్, శ్రీశ్రీ సంస్థల అధినేత ఎంబీఎస్ శర్మ, వేద పాఠశాల కార్యనిర్వాహక కార్యదర్శి డీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ ప్రముఖులు

బ్రహ్మశ్రీ బండాత్మకూరు వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి,కడపజిల్లా.



బ్రహ్మశ్రీ బండాత్మకూరు వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి ( కుచ్చు పాప అయ్య్య గారు) **'కుచ్చుపాప అయ్య్య గారు'** గా సుపరిచితులైన బ్రహ్మశ్రీ బండాత్మకూరు వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి గారు రాయలసీమ వాసులందరికీ చిరపరిచితులే. వీరు బ్రహ్మశ్రీ నారాయణ శాస్త్రి, శ్రీమతి సుబ్బలక్ష్మమ్మ దంపతులకు 07-9-1932వ సంవత్సరంలో కడపజిల్లా పుల్లపేట మండలంలో రాజంపేట తాలుకా రెడ్డిపల్లె అనంతపల్లె గ్రామంలో జన్మించారు. **'బండాత్మకూరు'** ఇంటిపేరుతో బహు కుటుంబీకులు ఇక్కడ వున్నారు. భారద్వాజస గోత్రికులు. వీరి పూర్వికులందరూ రాజ పురోహితులు. తల్లిదండ్రులకు ద్వితీయ సంతానంగా ప్రభవించారు. వీరు తన ప్రాథమిక విద్యాభ్యాసం అంతయూ అనంతపల్లె గ్రామం లో అద్వితీయంగా పూర్తి చేశారు. సహస్ర చంద్రదర్శనం చేసుకొని శతాయువుగా జీవించి పరమ పదాన్ని పొందిన బ్రహ్మశ్రీ కులపతి తిప్పాభట్ల వెంకట సుబ్బావధాన్లు జీవితాంతం వీరివెంట ఉండి అనేక వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. వాస్తు, జ్యోతిష్య శాస్త్రములందు ఉద్ధండులుగా ప్రఖ్యాతిగాంచి, 20 గ్రామాల పౌరోహిత్యాన్ని నిర్వహిస్తూ 1952 సం॥లో కర్ణాటకకు చెందిన బ్రహ్మశ్రీ సుబ్రహ్మణ్యయ్య, శ్రీమతి రంగనాయకమ్మ గారల కనిష్ట పుత్రిక శ్రీమతి కమలాంబ గారిని వివాహం చేసుకున్నారు. నేడు 83సం॥ల వయస్సులో కూడా సనాతన ధర్మ పరిరక్షణ నిర్విరామంగా సలహాలు ఇస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తూ వున్నారు. వీరి కృషిని అభినందిస్తూ ప్రొద్దుటూరు బ్రాహ్మణ సంఘంవారు సన్మానించారు. వీరికి 8మంది కూమారులు , 1 కుమార్తె సంతానం. వీరిలో ప్రస్తుతం 5మంది కూమారులు జీవించి యున్నారు. వీరు అంతా ఒకే కాంపౌడులో ప్రక్కప్రక్కన స్వగృహాలు నిర్మించుకుని, ఐక మత్యంతోతమ తండ్రిగారి సలహాలు స్వీకరిస్తూ,వంశగౌరవాన్ని కాపాడుతూ వైదిక కార్యక్రమాలలో ఒకరినొకరు సదా సహకరించు కుంటూ చుట్టుప్రక్కల గ్రామప్రజలందరి అభిమానాన్ని, గౌవవాన్ని పొందుతున్నారు. వీరి కూమారులు, కోడళ్ళు, మనమళ్ళు, మనమరాండ్రలతో ఎంతో ఆరోగ్యంగా జీవితాన్ని సంతోషంగా గడుపుచున్నారు.బహుకుటుంబీకులుగా యున్న వీరు నేడు 83సం॥ల వయస్సులో కూడా తన మని మనవడికి వైదిక మంత్రలు నేర్పుతు న్నారంటే వారికి సనాతనధర్మాన్ని కాపాడాలనే తపన ఎంతుందో అర్థం చేసుకోవచ్చును. వీరి ఇంటిటో ఏ శుభకార్యం జరిగిననూ కుటుంబ సభ్యులే ఒక బస్సు జనం అవుతారు. చాపాకు మండలంలోని చిన్న గురువలూరు గ్రామానికి వెళ్తే వీరి గురించి ప్రత్యక్షంగా తెలుసు కోవచ్చును. పల్లెటూళ్ళ లోని ప్రజానీకానికి చాలా ఆసక్తిని కలిగించే **'చెక్కభజన'** పాటలు పాడటంలోనూ **'భజన'** చేయటంలోనూ వీరి కూమారులందరూ దిట్ట లని చెప్పవచ్చును.ఇప్పటికి వీరు సహస్రాధిక ప్రతిష్టా కార్యక్రమాలు, దేవాలయంలకు ఇంటిప్లానులువేయటంలోనూ,నూతన గృహాప్రవేశాలు, ఇతర పౌరో హిత కార్యక్రమాలు నిర్వహంచటంలో అందరూ సమర్థులే. **'కుచ్చు పాప'** అయ్యవారిగా సుప్రసిద్ధులైన వీరిపేరుతోనే అచ్చట ఓ గ్రామం రూపు దిద్దుకుంది. చతుర్వేదపండితులచే వేదోద్ధరణకు ఇతోధికంగా సహకరిస్తున్న వీరు అభినందనీయులు, ధన్యులు. హిందీ, తమిళం, తెలుగు, కన్నడ భాషలు అనర్గళంగా మాట్లాడగలరు. ఆత్మస్తుతి, పరనిందలకు వ్యతిరేకులు. వీరిని వీరి కుటుంబాన్ని ఆ భగవంతుడు ఆయరారోగ్య ఐశ్వర్యదులతో, పూరాయుష్కులుగా దీవించాలని మనసారా కోరుకుందాము.చిరునామా: బ్రహ్మశ్రీ బండాత్మకూరు వెంకట సుబ్రహ్మణ్యశాస్రి,వేద మరియు వాస్తు పండితులు, చిన్న గురువలూరు గ్రామం, వయా మైదుకూరు ,కడప జల్లా,సెల్: 9912418287.**సేకరణ:** కలువకొలను ప్రసాద్ శర్మ,కొలిమిగుండ్ల మండలం, కర్నూలు జిల్లా,సెల్:9441509136.

## దేవాలయ ప్రవేశం కాళ్ళు కడుక్కొనుట

దేవాలయానికి బయలుదేరామంటే స్నానం చేసే బయలుదేరుతాము. అయినా గుడి బావి వద్ద మళ్ళీ కాళ్ళు కడుక్కొని వెళతాము, దానికి కారణం స్నానం అయ్యాక, బయలు దేరేముందు చెప్పులు ధరిస్తాము, కానీ ముందుగా గుడి బయట పాదరక్షలను వదిలి, పంచభూతాలలో ఒకటైన భూమిపై నిలబడి, పంచభూతాలకు అధిపతి అయిన నీ వద్దకు వస్తున్నానని మననం చేసుకుంటూ, అపాదమస్తకమూ, పరిశుభ్రం చేసుకోవటానికి, తొలుత రెండు కాళ్ళు వెనక, ముందు తడిచేలా కడుక్కుంటాము. మూడుసార్లు పుక్కిలించిన నీటిని బయటకు వదలాలి, దేవా! శరీరమూ, వాక్కుకి మూలకారకమైన ఈ నాలుక, నోరు కూడా శుభ్రపరుచుకొని నీ ముందుకు వచ్చి ప్రార్థిస్తున్నాము, కాన మమ్ము దీవించు అని అర్థం. అందుకే విధిగా దేవాలయంలోకి వెళ్ళేముందు కాళ్ళు, నోరు శుభ్రపరుచుకుని దర్శించుకోవాలి.

తప్పు-ఒప్పులు సరిదిద్ది సక్రమమార్గాన నడిపించగల దార్శనికుడు ఎంతటివారికైననూ అవసరమే!

# హిందూ ధర్మం విశిష్టమైనది



**విజయవాడ,:** హిందూ ధర్మం విశిష్టమైనది, ప్రతి ఒక్కరూ ఈ ధర్మాన్ని ఆచరించవలెనని శ్రీపరిపూర్ణానం దస్వామిజీ పేర్కొన్నారు. నగరం లోని స్వరాజ్యమైనంలో కార్తీక వైభవం పేరిట 20వతేదీన ప్రారంభించిన కార్యక్రమాలకు ఆయన విచ్చేసి ప్రసంగించారు. తొలి రోజు **హిందూ భేరిని** నిర్వహించిన సందర్భంలో ఆయన హిందూ ధర్మం గొప్పతనాన్ని చాటిచెప్పారు. హిందూ ధర్మంను చిత్తశుద్ధితో ఆచరించినట్లయితే చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతా రన్నారు. ఛత్రపతి శివాజీ. రామదాసు,అశోక్ సింఘాల్ వంటి వారిని ఉద హరిస్తూ స్వామిజీ ప్రసంగించారు. హిందూ ధర్మం సనాతన ధర్మమని ప్రజల శ్రేయస్సు కోసం మానవతా విలువలతో పాటుపడే ధర్మమని స్వామిజీ పేర్కొన్నారు. కులాలకు, ప్రాంతాలకు అతీతంగా సమైక్యంగా హిందువులంతా కలిసి సమైక్యంగా ఉండాల్సిన తరుణం ఆసన్నమైందని స్వామిజీ వెల్లడించారు. హిందూ ధర్మంపై దాడులు అధికమైనాయని ఈ దాడులు ఆవేదనను వెలిబు చ్చారు. స్వామిజీ అనుగ్రహభాషణం వినేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పిడబ్ల్యూడి గ్రౌండ్‌లో వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలను తొలుత ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాంలో గణపతి సచ్చిదానంద స్వామి, చినజీయర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రామునికి సీత ఏమవుతుంది? ఇది హనుమంతునికి ఉదయించిన ప్రశ్న?

సీతారాములకు అన్ని విషయాలలో సామ్యము,సారూప్యము, ఏకత్వము వున్నది.అశోకవనములో సీతాదేవి రూపలావణ్యము చూసి హనుమంతుడు నివ్వెరపోతాడు.ఆమే అతిలోకసుందరి అయినందుకు కాదు,అమె అంగాంగసౌష్ఠవములో ముమ్మూర్తులా రామచంద్రమూర్తి ముక్కట్లు మూస పోసినట్లు కనిపించటమువలను.సామన్యముగా తల్లి పిల్లలు,తండ్రి,బిడ్డలు,అన్నదమ్ములు,అక్కచెల్లెండ్లు,మేనమామబిడ్డలు,మేనత్తలపిల్లలు ఒక రూపున ఉండుట సహజము.కానీ భార్యాభర్తలు ఒకేరూపున ఉండటము చాలాఅరుదు. సీతారాములది దగ్గరి సంబంధము కూడా కాదు.అక్కడ రామయ్యను చూసి ఇక్కడ సీతమ్మను చూస్తే అతడే స్త్రీ రూపములో ఇక్కడ ఉన్నట్టు గమనించిన హనుమంతుడు మనసులో ఇలా అనుకుంటాడు.**"అస్యా దేవ్యా యధారూపం - అంగప్రత్యంగ సౌష్టవము, రామస్యచ యధారూపం తస్యేయ మసితేక్షణా"** అన్ని అవే పోలికలు,ఏ అవయవము చూసినా ఆ రూపానికి ఇది ప్రతి రూపములా వున్నది తప్ప వేరుకాదు.ఇది ఎలా సాధ్యమయింది? ఇదే రామయణములోని అద్వైత రససిద్ధి. సీతారాములకు రూపములోనే కాదు గుణగణాల్లో, ఆలోచనల్లో, ఆనందములో. ఆవేదనలో అన్నిటా ఏకత్వమే దేనిలోకూడా వ్యత్యాసములేదు. **"అస్యా దేవ్యా మనస్తస్మిన్-తస్య చాస్యం ప్రతిష్ఠితం"** అమే మనస్సు ఆయనలో లీనమయినట్లుగానే ఆయన మనస్సులో ఆమే లయించి ఉన్నదట.ఇలా ఒకరికొకరు బింబప్రతిబింబముగా ఉన్న సీతారాముల ఆత్మ మనశ్శరీర సామరస్యాన్ని చూసిన హనుమంతుడు స్థంభించి పోతాడు.


## ఈ పుస్తకాలు మీకు అవసరమ్తైతే సంప్రదించండి!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు: -

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**పాణిగ్రహణం లేక దాంపత్యం**

అన్నిమతాల వివాహ సాంప్రదాయాలు,

హిందూ వివాహమంత్రాలు-వాటి వివరాలురూ. 25/

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

**సంధ్యోపాసవిధి** రూ. 25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**

డా॥పరకాల రమణారావు రూ.30/

**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిష్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

**యజ్ఞోపవీతం**

శివాలయం వీధి,

మార్కాపురం-523316,

ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.

సెల్: 9966250595/9440458966

# ఆధ్యాత్మిక దినోత్సవంగా శంకరజయంతి

కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యాచరణ.



న్యూఢిల్లీ, నవంబర్ 21 : భారతీయ ఆధ్యాత్మిక విలువలు, ప్రాధ్యాన్యతలు వాటి ఆవశ్యకతపై భావితరాలకు అవగాహన కల్పించటానికి అద్వైత వ్యాప్తికి ఎనలేని కృషిచేసిన ఆదిశంకరాచార్య జయంతిని ఆధ్యాత్మిక దినోత్సవంగా నిర్వహించేందుకు కేంద్ర సాంస్కృతిక శాఖ సమాయత్త మవుతోంది. 8వ ఆదిశంకరాచార్య నెలకొల్పిన శృంగేరీ పీఠం సుదీర్ఘ కాలంగా జరుపుతున్న ప్రయత్నాలు ఫలించే అవకాశాలు మెరుగుపడటంతో దీనిపై ప్రణాళికను రూపొందిచడంలో నిమగ్నమైంది. ఏటా వైశాఖ మాసంలో ఆదిశంకరుల జయంతి వేడుకలు జరుగుతాయి. పరిస్థితులు అనుకూలించినసక్షంలో ఈ వైశాఖమాసం(ఏప్రిల్)లో ఆదిశంకరాచార్యుల జయంతిని అధికారికంగా నిర్వహించే అవకాశాలున్నాయి. ఎనిమిదో శతాబ్దానికి చెందిన ఆదిశంకరాచార్య అద్వైతాన్ని ప్రచారం చేశారు. ఆయన కాలి నడకపై దేశ వ్యాప్తంగా తిరిగి అద్వైత వ్యాప్తికి కృషి చేశారు. ఆయన సిద్ధాంతాలపై ప్రజలకు విపరీతమైన భక్తి విశ్వాసాలున్నాయి. కర్నాటకలోని శృంగేరీలో ఆయన ఏర్పాటు చేసిన పీఠం వాజ్‌పేయి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుంచీ ఆదిశంకరుల జయంతిని ఒక ప్రముఖ కార్యక్రమంగా నిర్వహంచే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతోంది. మోదీ ప్రధాని అయిన తరువాత తిరిగి శృంగేరీ పీఠం తన లక్ష్యసాధనకు నడుంబిగించింది. ఆయన జయంతిని ఆధ్యాత్మిక దినోత్సవంగా నిర్వహించటానికి తగిన ప్రణాళికకు రూపకల్పన చేసి అందచేయవలసిందిగా సాంస్కృతిక శాఖను కేంద్రం అదేశించింది. త్వరలోనే ఒక ముసాయిదాను ప్రభుత్వానికి అందచేస్తామని సంబంధిత అధికారులు వెల్లడించారు.


SRI THEERTHA YATRA

# 29-1480/3/1, West Kakatiya Nagar, Prasannanjaneya Temple,
Neredmet, Ranga Reddy District - 500 056.
MANAGING DIRECTORS:
Smt. N. NAGA LALITHA, Sri N.R.V. SHARMA

మీ మోక్షప్రదమైన ప్రయాణానికి శ్రీకారం
8121682275
9849747093

మా సంస్థ గత 20 సంవత్సరముల నుండి తీర్థయాత్రల సేవలకు నిమగ్నమై పని చేస్తున్న ఏకైక సంస్థ

| టూర్ నెం. | యాత్ర వివరములు | క్షేత్రములు సంఖ్య | యాత్ర రోజులు | బ్యాచస్ | ఒక వ్యక్తికి (నాన్ ఎ.సి బస్సు) | ఒక వ్యక్తికి (ఎ.సి బస్సు) |
|---|---|---|---|---|---|---|
| 1 | శ్రీలంక రామాయణ మరియు శాంకరీ దేవి శక్తి పీఠం యాత్ర (హైద్రాబాద్ - శ్రీలంక, శ్రీలంక - హైద్రాబాద్ విమాన ప్రయాణం) | 11 | 6 | ప్రతి నెల | - | 38.999.00 |
| 2 | నేపాల్ ముక్తినాథ్ యాత్ర | 14 | 12 | మార్చి, ఏప్రిల్, మే, జూన్ | 17,999.00 | 19.999.99 |
| 3 | పరమపవిత్రమైన చార్‌ధామ్ యాత్ర | 18 | 15 | ఏప్రిల్, మే, జూన్ | 18,999.00 | 20.499.00 |
| 4 | కాశ్మీర పరిక్రమపూర్వక అమర్‌నాథ్ యాత్ర మరియు సప్తమాతృకల సందర్శనం | 24 | 15 | జూన్, జూలై, జూలై | 17,989.00 | 19,999.00 |
| 5 | కాశీ, నేపాల్ యాత్ర | 23 | 12 | ఏప్రిల్, మే, జూన్ | 14,999.00 | 16.999.00 |
| 6 | హిమాలయ దర్శన్ | 11 | 10 | మార్చి, ఏప్రిల్, మే | 17,989.00 | 19.999.00 |
| 7 | కేరళ దర్శన్ | 17 | 8 | మార్చి, ఏప్రిల్, మే | 9,999.00 | 11.999.00 |
| 8 | గుజరాత్ దర్శన్ | 19 | 7 | మే, జూన్, జూలై | 9,999.00 | 11.999.00 |

(గ్రూప్ బుకింగ్ చేసి రెండున్నర గ్రాముల బంగారము బహుమతిగా గెలుచుకోండి. ఈ అవకాశము 15, జనవరి 2016 మాత్రమే)

యాత్రికులకు గమనిక: టూర్ నెం.2 నుండి రైల్ చార్జీలు రెండవ తరగతి స్లీపర్ క్లాస్ ట్రైన్. టి. టిఫిన్ మరియు తెలుగు రాష్ట్రాల సురుచికరమైన భోజన సౌకర్యంతో

తీర్థయాత్రలు వివిధ ప్రాంతాలలో, జిల్లా స్థాయి పి.ఆర్.ఓ.గా ఏజెంట్లుగా మార్కెటింగ్ కొరకు,
యాత్రలకు వెళ్ళుటకు స్త్రీ పురుషులకు ఉపాధి అవకాశాలకు సంప్రదించండి. టూరిజంలో అవగాహన ఉన్నవారు త్వరపడండి.


జీవితంలో సర్వసం కోల్పోయినా, ఒకటి మాత్రం మిగిలి వుంటుంది, అదే భవిష్యత్తు!

## కడప నగరంలో కార్తీక సమ్మేళనము.

కడప నగరములో నవంబరు15వతేదీన నగరములోని ఐ.టి.ఐ సర్కిల్ నందు గల సి.యల్.ఆర్. కళ్యాణమండపములో సమైక్య బ్రాహ్మణ సమాఖ్య ప్రథమ వార్షికోత్సవము, మరియు కార్తీక సమాహార విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరములోని బ్రాహ్మణ కుటుంబాల సభ్యులతో పాటు జిల్లాలోని బ్రాహ్మణ ప్రముఖులు దాదాపు 600 మంది పైబడి హాజరైనారు. ఈ సందర్భముగా పుష్పగిరిపీఠ అధిపతులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యా శంకర స్వామివారు విచ్చేసి తమఅనుగ్రహ భాషణాన్ని ప్రవచించారు. తదుపరి సభా కార్యక్రమములో సమైఖ్య అధ్యక్షులు జి.వి.శివరావు మాట్లాడుతూ సమాఖ్య ఏర్పడి సంవత్సరం పూర్తియినదని,ఈ కాలంలో సమాఖ్య నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. భవిష్యత్తులో పేద బ్రాహ్మణ కుటుంబాల వారికి ఇంటి నివేశ స్థలాలు ఇప్పించుటకు ప్రయత్నిస్తామన్నారు. చైర్ పర్సన్ డా.గోపినాథ్ మాట్లాడుతూ బ్రాహ్మణులంతా ఐకమత్యంతో మెలగాలని ముందు ముందు బ్రాహ్మణ సమాజాభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామన్నారు. ఉపాధ్యక్షులు ఎ.ఎస్.బాలకృష్ణ, జి.వి.చంద్రమౌళి,కోశాధికారి సి.హెచ్. నాగభూషణ రావు ప్రసంగించారు. కేంద్ర బ్రాహ్మణ సభ్యులు ఎ.బి.సుదర్శనశర్మ తన ప్రసంగములో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో ఇలాగే సమాఖ్యలు ఏర్పాటు చేసి బ్రాహ్మణ ఐక్యతను చాటాలన్నారు. తదుపరి, ఈ కార్యక్రమానికి ఉదారస్వభావముతో కడపనగరములోని మోహన్ హాస్పిటల్ అధినేత లక్ష్మీరెడ్డి విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీరెడ్డి దంపతులను,పెద్దలైన బ్రాహ్మణ దంపతులు వెంకటేశన్ దంపతులకు,ఉదయశంకర్ దంపతులను సమాఖ్య వారు గౌరవిచారు. తదుపరి ప్రధాన కార్యదర్శి మాచిరాజు రమణయ్య వార్షికనివేదిక చదివి వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమములో కార్యవర్గ సభ్యులు జాయింట్ సెక్రటరీ కైపరస్వామి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కైలాస్ సాగర్ మరియు డా.యన్.వి.శేషాద్రి,. యన్.వి. బాలాజి,ఒజ్జల మురళి మోహన్ కె.యల్. నరసింహారావు. ఉమామహేశ్వర్, మోహన్‌రావు, మురళి, మహిళా కార్యకర్తలు కె.వి. సరోజాదేవి. లక్ష్మీ దేవి,లలితమ్మ,ఉషారాణి,వైదేహి, గాయిత్రి, రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు. విందు కార్యక్రమం ఘనంగా ముగిసింది.

సేకరణ:మాచిరాజు రమణయ్య,కడప.

## వెంకటనారాయణకు రాష్ట్రపతి అవార్డు!



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ చెందిన ప్రముఖ సంస్కృత విద్యాంసుడు గుళ్ళపల్లి వెంకటనారాయణ ఘనాపాఠికి ప్రతిష్ఠాత్మక రాష్ట్ర పతి అవార్డు అభించింది. 2015 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన వివిధ భాషా పండితుల్లో వెంకటనారాయణ ఘనాపాఠి ఒకరు. ఆంధ్రప్రదేశ్‌లోని తణుకు సమీపంలోని ఇరగవరానికి చెందిన ఆయన ప్రస్తుతం కంచిలో ఉంటున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ప్రకటించిన జాబితాలో సంస్కృతం, పర్షియన్, ఆరబిక్, పాలి భాషా పండితులున్నారు. రాష్ట్రపతి భవన్ లో జరిగే ఒక కార్యక్రమాంలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఈ అవార్డులను అందజేరు.

### ఉభయరాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక

తేదీ : ది.24-1-2016 ఆదివారం ఉదయం 9 గం॥నుండి సాయ॥ 5 గం॥ల వరకు శ్రీ అంబా సత్రము – భద్రాచలం నందు బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక నిర్వహించ బడుతుంది. ఈ పరిచయవేదికలో అన్నిశాఖల బ్రాహ్మణ వధూవరులు,వయస్సు ఎక్కువ ఉన్నవారు, కోర్టుద్వారా విడాకులు పొందినవారు,వితంతువులు, కుజదోషం ఉన్నవారు, పురోహితులు, శ్రీవైష్ణవులు,శివార్చకులు ఈవేదికను వినియోగించుకోవలసినదిగా కోరుచున్నాము. రిజిష్టర్ చేయించుకొన్నవారి పరిచయవేదిక రోజున వధూవరుల సమాచారంతో కూడిన లిష్టు మరియు 20 రోజుల తరువాత స్పాట్‌లిష్టు పోస్టు ద్వారా పంపించబడును.

**ది.25-1-2016 సోమవారం భద్రాచలం పట్టణంలోని** అంబా సత్రము నందు ***సామూహిక షష్టిపూర్తి మహోత్సవము, ఆయుష్య హోమం, గణపతి హోమం,సామూ హిక శాంతి హోమం నిర్వహించబడును.*** ఈ కార్య క్రమం ఇళ్ళలో చేసుకుంటే సుమారు. రూ.50వేల నుండి 70వేల వరకు ఖర్చుఅగును.కానీ మన ఇంటివాతావరణ పద్ధతిలో చేసికునే విధంగా కాఫీ, టీ, టిఫిన్ మీకు మీ బంధు మిత్రులకు భోజనం మరియు వసతి పురోహితులకు సంభా వన, పూజా సామాగ్రి అన్నియు కలిపి కేవలం అతితక్కువ ఖర్చుతో నిర్వహించబడుతున్నది. ఆశక్తి ఉన్న బంధుమిత్రు లు అందరూ ఈ క్రింది అడ్రసుకు సమాచారంతెలుసుకోవలసినదిగా కోరుచున్నాము. ఇట్లు, **ఎస్.వి. సుబ్రహ్మణ్యం, డోర్‌నెం.9-10-16,మద్దిపట్ల వారివీధి, నరసాపురం.వ॥గో॥జిల్లా. 534275 సెల్ : 8106435539**


## దేవునికి కొట్టిన కొబ్బరికాయ కుళ్ళిపోతే కీడా?



మన సాంప్రదాయంలో దైవానికి కొబ్బరికాయను సమర్పించడాన్ని చూస్తుంటాం.కొబ్బరికాయను కొట్టడం శాంతి కారకం. అరిష్టనాశకం.శాస్త్ర ప్రకారం కొబ్బరికాయను కొట్టడానికి కొన్ని నియమాలున్నాయి. కొబ్బరికాయను స్వామికి సమర్పించే ముందు దానిని స్వచ్ఛమైన నీటితో కడిగి, ఆ తరువాత కొబ్బరికాయను జుట్టున్న ప్రదేశాన పట్టుకుని, భగవంతుని స్మరిస్తూ కొట్టాలి. రాయిపై కొట్టేటప్పుడు. ఆ రాయి ఆగ్నేయకోణంగా ఉండటం మంచిది. ఒకవేళ వంకరటింకరగా పగిలినప్పటికీ, కుళ్ళిపోయినట్లు కనిపించినప్పటికి దిగులు పడనక్కరలేదు. కొబ్బరి నీటిని అభిషేకించినప్పుడు కొబ్బరికాయను కొట్టి, దానిని విడదీయకుండా చేతబుచ్చుకుని, అభిషేకం చేయరాదు. అలా చేస్తే ఆ కాయ నివేదనకు పనికిరాదు. కాయను కొట్టి, ఆ జలాన్ని ఒక పాత్రలోనికి తీసుకుని, కాయను వేరు చేసి ఉండాలి. పాత్రలోని కొబ్బరి నీటిని మాత్రమే అభిషేకించాలి. వేరుగా ఉంచిన కొబ్బరికాయ చిప్పలను నివేదన సమయంలో నివేదించాలి.

ఆపదలో ఆదుకునే వారే నిజమైన ఆప్తులు.

## పేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వ సహకారం



భీమవరం, : పేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత విద్యకు రాష్ట్రప్రభుత్వం సహకారం అందిస్తుందని బ్రాహ్మణ సహకార సంఘం మేనేజింగ్ డైరెక్టర్ చెంగవెల్లి వెంకట్ అన్నారు. ఇటీవల భీమవరంలో బ్రాహ్మణ విద్యార్థుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వెంకట్ మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణాభివృద్ధి సంకల్పంతో ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో బ్రాహ్మణ సహకార సంఘం ఏర్పాటు చేసిందన్నారు. దీనికి రూ.20 కోట్లు కేటాయించామని. మిగిలిన రూ.100 కోట్లు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో 12,445 దరఖాస్తులు వచ్చాయని 430 మందికి సహాయం అందించా మన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నుంచి 1290 దరఖాస్తు అందాయని, వీరిలో 400 మంది సహాయం పొందారన్నారు. అనంతరం చెంగవెల్లి వెంకట్‌ను గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య ఘనంగా సత్కరించింది. సంస్థ జనరల్ మేనేజర్, సమాఖ్య అధ్యక్షులు చెరుకుపల్లి సంతోష్, కౌన్సిలర్ వేలూరి సుబ్రమణ్యం, ఎంఎల్ఎన్ శ్రీనివాస్, విజ్ఞాన్ వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు. పంచారామక్షేత్రాల్లో ఒకటైన శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామివారిని రాష్ట్ర బ్రాహ్మణ సహకార సంఘం మేనిజింగ్ డైరెక్టర్ చెంగవెల్లి వెంకట్ దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయ ప్రధానఅర్చకులు కందుకూరి సోంబాబు ఆధ్వర్యం లో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం వెంకట్‌ను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు చెరుకుపల్లి సంతోష్, వేలూరి సుబ్రమణ్యం, ఎంఎల్ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి)

## వేదాలు ప్రపంచానికి ఆధ్యాత్మిక దిక్సూచి-వేద విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో గవర్నర్ వెల్లడి



తిరుపతి: వేదవేదాంగాలు ప్రపంచానికి ఆధ్యాత్మిక దిక్సూచిగా నిలిచాయని తెలుగు రాష్ట్రాల గవర్నర్, శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం కులపతి ఈఎస్ ఎల్ నరసింహన్ చెప్పారు. ఆధ్యాత్మిక, వైజ్ఞానిక పరిజ్ఞానాన్ని అందిస్తూ ప్రపంచానికే జ్ఞానదీపికగా భారత్ భాసిల్లుతోందన్నారు. ఇటీవల వేద విశ్వవిద్యాలయం మూడో స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిం చారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ విశ్వ విద్యాలయం కేంద్రంగా వేదవిద్య వ్యాప్తికి క్షేత్రస్థాయి కృషి జరుగుతోందని చెప్పారు. వేదాలు ఆధ్యాత్మిక ఆనందంతో పాటు వైజ్ఞానిక, సామాజిక, గణిత శాస్త్రాలకు సంబంధించిన అనేక అంశాలను వేల సంవత్సరాల క్రితమే తెలిపాయని పేర్కొన్నారు. వేద ఫలాలను జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళడా నికి వేద విద్యార్థులు, పరిశోధకులు నిర్విరామంగా శ్రమిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వేదపండి తులు ముంగిపూడి వేంకటశాస్త్రికి మహా మహోపాధ్యాయ (గౌరవ డాక్టరేట్) ను ప్రదానం చేశారు. స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కేఈ దేవనాథన్, రిజిస్ట్రార్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సదాచారం పాటించాలి

– శ్రీసామవేదం షణ్ముఖశర్మ



ద్వారకాతిరుమల,: **బ్రాహ్మణులు సదాచారం పాటించాలని, అలాగే అన్నివర్ణాల వారు వారి వారి ధర్మాలు పాటిస్తే సమాజం బాగుపడుతుందని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ పేర్కొన్నారు.** ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలుగు బ్రాహ్మణ మహా కార్తీక వనసమారాధన కార్యక్రమం నవంబరు23వతేదీన ఘనంగా జరిగింది. ముందుగా సామూహిక శ్రీలక్ష్మీనారాయణ వ్రతం, కార్తీక దామోదర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో **బ్రహ్మశ్రీ షణ్ముఖశర్మ మాట్లాడుతూ ధర్మం అమ్మవంటిదని, అమ్మను. ధర్మాన్ని ఎల్లప్పుడూ గౌరవిస్తూ ఉండాలన్నారు. ధర్మాన్ని ప్రతి నిత్యం పాటించడం వలనే బ్రాహ్మణత్వం వర్ధిల్లుతుందన్నారు. మన పిల్లలకు బాల్యం నుంచే ధర్మాన్ని పాటించడం నేర్పించడం చాలా అవసరమన్నారు.** ఈ సందర్భంగా ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన బ్రాహ్మణులకు మహా కార్తీక వనసమారాధన ఏర్పాటు చేసిన యామిజాల రామం మెమోరియల్ ఛారిట్రబుల్ ట్రస్టు అధినేత యామిజాల నరసింహామూర్తి దంపతులను షణ్ముఖశర్మ అభినందించి ఆశీర్వదించారు. తెలుగు బ్రాహ్మణులు హాజరయ్యారు. **శ్రీవారిని దర్శించుకున్న బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ:** ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారిని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. వేదపండితులు స్వామి వారి వేద అశీర్వచనాన్ని తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవస్థానం ఛైర్మన్ ఆయనకు జ్ఞాపికను అందజేశారు. ఈవొ వేంద్రత్రినాధరావు ఉన్నారు. ***(కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి)***



# జ్యోతిర్మార్గదర్శిని

–జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో), హైదరాబాద్.

*పేరు : శ్రీమతి అన్నలూరు కమలకూమారి, కావలి,*

**ప్రశ్న : నా ఆరోగ్యం మరియు భవిష్యత్తు ఎలా ఉంటుంది?**

**జవాబు** : ప్రస్తుతం మీ వయస్సు 67 సంవత్సరములు నిండినవి. మీరు పూర్ణభాద్ర నక్షత్రము 3వ పాదము కుంభరాశి, మిధున లఘ్నంలో జన్మించారు. ప్రస్తుతం మీకు శుక్రమహాదశలో బుధ అంతర్దశ జరుగు చున్నది. మీకు 2016 ఆగష్టునెల వరకు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. జాతకంలో చంద్రరాశి నుండి శుక్ర గ్రహం అష్టమ రాశి సంచారం మరియు నీచరాశి స్థితి. కావున మీరు పార్వతి దేవిని ఆరాధించుట వలన సత్వరంగా ఆరోగ్య సమస్యలు తొలుగును. ముఖ్యంగా మీకు రక్తహీనత మరియు హృద్రోగ వ్యాధులు 2016 మార్చినెల నుండి ఇబ్బందులకు గురి చేయును. తగిన వైద్య సలహాలు పాటించుట ద్వారా మీకు మేలు కలుగును. మీరు కృష్ణ పక్ష ద్వాదశి స్వాతి నక్షత్రంతో కూడియున్న రోజున శ్రీ అహోబల లక్ష్మీ నరసంహస్వామి వారిని దర్శించవలెను. ఈ క్రింది శ్లోకమును నిత్యం 11 సార్లు జపించుట వలన సర్వ శుభములు చేకూరును.

శ్లో " *మానసాంబుజ వికాసహేతుభి:*
*సేవితామణిగణై: ప్రభాకరై:!*
*పాదుకే! వహసి సత్పురా శ్రితాం దేవి!*
*విష్ణుపద సంపదం నవాం !!* (11సార్లు)

*పేరు : శ్రీఅన్నలూరు. వెంకట శేషసాయి శ్రీధర్, కావలి.*

**ప్రశ్న : నాకు వివాహం ఎప్పుడు అవుతుంది?**

**జవాబు** : మీరు పుష్యమి నక్షత్రం 3వ పాదం, కర్కాటక రాశి, మిధున లగ్న మందు జన్మించారు. శుక్ర మహాదశలో బుధ అంతర్ధశ 16-01-2018 వరకు జరుగును. జాతకంలో కుజ దోషం, సంతాన స్థానదోషం, గురు శుక్ర గ్రహాల దోషం చేత మీకు ఆలస్యం జరిగినది. డిశంబరు నెలలో 17,18,19, తేదీలలో అష్టాష్టక కాలభైరవ హెూమం చేసిన యెడల వివాహ అనుకూలత కలుగును. సంప్రదించవలసిన సెల్ నెం. 9440096549, తిరుపతి. ఈ క్రింది శ్లోకమును ప్రతిరోజు సంకల్పం చేప్పుకొని 108 సార్లు జపం చేయవలెను.

***సంకల్పం:* శ్రీరంగనాయికా సమేత శ్రీరంగనాథ స్వామిన: అనుగ్రహేణ మమ కుమారస్య (పేరు) శీఘ్రమేవ వివాహ మంగళ సిధ్యర్థం శ్రీరంగనాథ దివ్వ మణిపాదుకా సహస్ర శ్లోక మంత్ర జపమహం కరిష్యే!**

*శ్లో॥ శుభ ప్రణదా భవతీ శ్రుతీనాం*
*కంఠేషు వైకుంఠ పతిం వరానాం!*
*బధ్నాసి నూనం మణిపాదరక్షే !*
*మంగళ్య సూత్రం మణిరశ్మి జాలై:!*

*పేరు : శ్రీఅన్నలూరు. వెంకట వల్లీనాథ్, కావలి.*

**ప్రశ్న : నాకు ఉద్యోగం ఎప్పుడు వస్తుంది?**

**జవాబు** : మీరు కృత్తిక నక్షత్రం 2వ పాదం వృషభరాశి, కుంభ లగ్నమందు జన్మించారు. మీకు గురు గ్రహ మహ దశలో బుధగ్రహ అంతర్ధశ జరుగుచున్నది.ప్రైవేటు ఉద్యోగం ప్రాప్తికలుగును. 2016 సెప్టెంబరు నెల నుండి అష్టమ శని ప్రభావం కలుగును. 2017 జూన్ నెల నుండి ఉద్యోగంలో స్థిరత్వం కలుగును. వివాహం ఆలస్యం. మీరు పంచమి తిథితో కూడిన ధనిష్ట నక్షత్రమున్న రోజున విష్ణుదేవాల యంలో అభిషేక అర్చనలు చేయించవలెను. దీనివలన ఉద్యోగ ప్రాప్తి శీఘ్రంగా కలుగును. శీఘ్ర వివాహం కొరకు ఈ క్రింది శ్లోకమును వీలైనన్ని రోజులో జపం చేయవలెను. 5 పౌర్ణమి తిథులలో శ్రీఅరుణాచల గిరి ప్రదక్షిణ చేయ వలెను.

*శ్లో॥ విశ్వావసో గంధర్వ రాజ కన్యాం!*
*సాలం కృతాం మమ భీప్సితాం*
*ప్రయచ్ఛ ప్రయచ్ఛ నమ:!!*
*దేవేంద్ర ప్రియ భాషిణీం!!*
*వివాహ భాగ్యమారోగ్యం*
*శీఘ్రంచ దేహిమే !!*

## *వినాయకుడి పూజలో తులసి ఎందుకు నిషిద్ధము?*

వినాయకచవితినాడు అనేక పత్రాలనూ తీసుకువచ్చి పూజిస్తాము.ఆ పత్రాల్లో తులసి ఉండదు. సర్వదేవతలకు పవిత్రమైన తులసి వినాయకుడు ఇష్టపడకపోవటానికి కారణము. ఓసారి గంగాతీరంలో వినాయకుడు విహరిస్తుండగా ధర్మధ్వజ యువరాణి వినాయకుడిని చూసి మోహించి పరిణయము చేసుకోమంది. దానికి వినాయకుడు కాదనటంతో ధర్మధ్వజ రాజపుత్రిక కోపించి, దీర్ఘకాలం బ్రహ్మచారిగా ఉండమని శపించింది.ప్రతిగా వినాయకుడు ఆమెను రాక్షసుని చెంత దీర్ఘకాలం ఉండామని ప్రతిశాపమిస్తాడు. వినాయకుని శాపానికి చింతించిన ధర్మధ్వజ రాకుమార్తె స్వామిని మన్నించమని వేడుకోగా, వినాయకుడు శాంతించి, రాక్షసుని చెంత కొంతకాలం ఉండి, అపై పవిత్రమైన తులసిగా జన్మిస్తావు అని చెబుతాడు. అందుకే వినాయకుడు తులసిని తన పూజ పత్రిలో ఇష్టపడడు.

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.................................................................
పుట్టిన తేది.........................................
పుట్టిన సమయం..................................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి...............................
ఫోన్/సెల్ నెం.................................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)..........................
...............................................................................
...............................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

## ఏపి దేవాదాయ ఈవోల సంఘ కార్యవర్గం ఎన్నిక

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారుల సంఘం నూతన కార్యవర్గం ఇటీవల విజయవాడలో ఎన్నికైందని సీనియర్ అధికారి, ఎన్నికల అధికారి టి.సుభద్రాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన వివిధ ఆలయాల కార్యనిర్వహణాధికారులు నగరంలో సమావేశమై ఆయా సమస్యలపై చర్చించి ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అధ్యక్షుడిగా జె.వినోద్ కుమార్ (కృష్ణా),కార్యదర్శిగా వి.దుర్గాప్రసాద్(కృష్ణా),ఉపాధ్యక్షునిగా వెంకటలక్ష్మి(తూర్పుగోదావరి),మాధవి (గుంటూరు),వీరాస్వామి (విజయవాడ),బి.రమేష్(ప్రకాశం),సహాయకార్యదర్శులుగా సత్యప్రసాద్ (విజయవాడ), లోకేశ్వరి (పశ్చిమగోదావరి), నాగరాజు (కృష్ణా), కోశాధికారిగా కె.విజయభాస్కరరెడ్డి (గుంటూరు)లు ఎన్నికయ్యారని పేర్కొన్నారు.

## ఏపీ దేవాదాయశాఖ ట్రిబ్యునల్ ఏర్పాటు

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖకు ట్రిబ్యునల్ ఏర్పాటైంది. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీఓ 418 విడుదల చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న దేవాదాయశాఖ ట్రిబ్యునల్‌ను రాష్ట్రవిభజన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖకు చెందిన భూములు వివాదాలకు సంబంధించి విచారణకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఏపి దేవాదాయశాఖకు ట్రిబ్యునల్ ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం ప్రకటన జరీచేసింది. ట్రిబ్యునల్ ఏర్పాటు కావడంతో చైర్మన్, సభ్యులు నియామకం జరగాల్సి ఉంది.

**పెదకాకానిలో ఏర్పాటు:** ఏపీ దేవాదాయశాఖ ట్రిబ్యునల్ తాత్కాలికంగా గుంటూరు జిల్లా పెదకాకానిలో ఏర్పాటుకానుంది. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన భవనంలో అద్దె ప్రాతిపదికన దీన్ని ఏర్పాటుకు అనుమతిస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. భవన మరమ్మతులకు రూ.20 లక్షలు, ఫర్నిచర్, కంప్యూటర్ల కొనుగోలుకు రూ.10 లక్షలు మంజూరుచేసింది. ట్రిబ్యునల్ చైర్మన్ హిందువు అయి ఉండాలని, పదవీవిరమణ చెందిన హైకోర్టు జడ్జి లేదా జిల్లా జడ్జి హోదా కలిగి ఉండాలని మరో ఉత్తర్వులో దేవాదాయ శాఖ పేర్కొంది.

### ఆన్‌లైన్ విధానంలో దేవాదాయ శాఖ ఆస్తి వివరాలు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు, మఠాలు, సత్రాలకు స్థిరాస్తులు ద్వారా వస్తున్న రాబడిని పెంచేందుకు దేవాదాయశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భూములను ఈ టెండర్, ఆ వేలం ద్వారా ఆన్‌లైన్ విధానంలో లీజుకు కేటాయించాలని పేర్కొంది. పోటి పద్ధతి, పారదర్శక విధానం అనుసరించడంద్వారా ఎక్కువ ఆదాయం వస్తుందన్నది దేవాదాయశాఖ భావన. లీజుకుఇచ్చే భూములకు ఆన్‌లైన్ లో దరఖాస్తుల ఆహ్వానించేముందు.... ఆ స్థిరాస్తి విలువను ఆ ప్రాతంలో ఉన్న విలవ ఆధారంగా మదింపు చేయాలని సూచించింది. తద్వారా ఎంత అద్దె. లీజు అన్నది నిర్ణయించి గ్లోబల్ టెండర్లు ఆహ్వానించాలని.... ఎక్కువ బిట్టింగ్ వేసిన వ్యక్తికి లేదంటే సంస్థకు అప్పగించాలని స్పష్టం చేసింది.

దేవాలయాల వార్తలు

## దేవాదాయ భూములు అమ్మకూడదు- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్‌లోని దేవాదాయ సంస్థలకు సంబంధించిన భూములను ఇక నుంచి ఎవరికి శాశ్వత ప్రాతిపదికన కేటాయించరాదని, అమ్మకాలు జరపరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భూముల అమ్మకాలు, లీజు పద్ధతిలో కేటాయిపులకు సంబంధించి దేవాదాయశాఖ ఇటీవల కీలక ఉత్తర్వులు జారీచేసింది. గతం లో వీటిపై ముసాయిదా ఉత్తర్వులు ఇచ్చిన దేవాదాయశాఖ అభ్యంతరాలను ఆహ్వానించింది. వీటిని పరిశీలించాక తాజా గా తుది ఉత్తర్వులు విడుదల చేసింది. దేవాలయాల భూముల కేటాయింపునకు సంబంధించి ఇప్పటివరకు అమల్లో ఉన్న నిబంధనల్ని రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. దేవాదాయ సంస్థల స్థిరాస్తుల్ని వ్యక్తులు, సంస్థలకు సంత్సరాబడి కేటాయిస్తూ వచ్చారు. ఆ విధానానికి స్వస్తి పలుకుతూ దేవాదాయశాఖ నిర్ణయం తీసుకుంది. దేవాదాయ సంస్థల భూముల వేలం, కేటాయింపులు, లీజుకు సంబంధించి 1987, 2003,2009, సంవత్సరాల్లో జారీచేసిన నిబంధనలకు కీలక సవరణలు చేసింది. ఈ నూతన నిబంధనలను కొత్తగా కేటాయించే.లీజు విధానంలో ఇచ్చే దేవాదాయశాఖ భూములతోబాటు గతంలో కేటాయించిన, లీజుకు ఇచ్చిన భూములకు కూడా వర్తింపచేయాలని విడుదల చేసిన ఉత్తర్వుల్లో దేవాదాయ శాఖ స్పష్టం చేసింది.

**మఠాలు, సత్రాలకు సైతం..**


తాజా ఉత్తర్వుల్లో దేవాలయాల భూములతోపాటుగా.. సత్రాలు, మఠాల భూములకు కూడా వర్తిస్తాయని, వాటి భూములను విక్రయించరాదని దేవాదాయశాఖ పేర్కోంది. ఇప్పటికే లీజుకు ఇచ్చిన భూములకు.. ఆ భూముల కేటగిరి ఆధారంగా ప్రతి సంవత్సరం లీజు మొత్తాన్ని కనీసం 10 శాతం చొప్పున పెంచాలని స్పష్టం చేసింది. ఈ లీజు వ్యవధిని కూడా గరిష్ఠంగా మూడు సంవత్సారాలకు పరిమితం చేసింది. ఆ తర్వాత ఆ భూములకు మళ్ళీ వేలం పాట నిర్వహించాలని ఉత్తర్వుల్లో దేవాదాయశాఖ పేర్కొంది. వ్యక్తులు, లేదా సంస్థలకు ఇచ్చే భూముల లీజు గరిష్ఠ వ్యవధి, 11సంవత్సరాలకు మించి ఉండొద్దని స్పష్టం చేసింది. వ్యవసాయ భూములు, వాణిజ్య ప్రాంతాలు, ఇతర సముదాయాలకు కేటగిరీల వారీగా ఈ నిబంధనలు వర్తించనున్నాయి.

# హైందవ పరిరక్షణకు ఏకమైన ధర్మాచార్యులు

వార్తలు

– తిరుపతి శృంగేరి మఠంలో మఠాధిపతుల భేటీ.

**హిందువులను చైతన్య పరచడమే ధ్యేయం . పివిఆర్‌కె ప్రసాద్ వెల్లడి**



తిరుపతి: హైందవ మతంపై ఇటీవల కాలంలో అన్యమతస్థుల దాష్టీకాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని నియంత్రించడానికి మఠ, పీఠాధిపతులు కార్యోన్ముఖులవుతున్నారు .ఇందులో భాగంగానే **డిసెంబర్ 2న** హైందవ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ పివిఆర్‌కె ప్రసాద్ నేతృత్వంలో తిరుమల ఆస్థాన మండపంలో ధార్మిక సదస్సు నిర్వహించడానికి రంగం సిద్ధమైంది. దశలవారీగా చేపట్టబోయే ఈ హైందవ పరిరక్షణ యజ్ఞంలో హైందవులను చైతన్య పరచడమే ఆయుధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారు.తెలుగు రాష్ట్రాల్లో హైందవ పరిరక్షణకు పాటుపడే అన్ని వర్గాల పరిరక్షకులతో సదస్సు నిర్వహించనున్నారు. ఇటీవల శృంగేరి మఠంలో ఆ మఠం పీఠాధిపతి భారతీయ తీర్థ స్వామి, పెజావర్ మఠం పీఠధిపతి విశ్వేశ్వర తీర్థ స్వామి,త్రిదండి శ్రీరామానుజ చిన్న జీయర్ స్వామి, మంత్రాలయ రాఘవేంద్ర మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థ స్వాములు, పివిఆర్‌కె ప్రసాద్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా పివిఆర్‌కె ప్రసాద్ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు మరింత పటిష్టమైన వ్యవస్థను రూపొందించేందుకు మఠ, పీఠాధిపతులందరూ ఒక్క తాటిపైకి రానున్నారన్నారు. భిన్నత్వంలో ఏకత్వం (లౌకికవాదం) పేరుతో అన్యమతస్థులు హిందూ మతాన్నిభ్రష్టు పట్టిస్తున్నారన్నారు. ఈ క్రమంలో హైందవుల్లో చైతన్యం తీసుకువచ్చి వారి కుట్రలు, కుతంత్రాలను తిప్పి కొడతామన్నారు.ఇందుకోసం గ్రామస్థాయిలో ఆలయాలను కేంద్రంగా చేసుకుని ఆ ప్రాంతంలో హిందువులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించే దిశగా సదస్సు ఒక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. గ్రామస్థాయిలో 70మంది ధార్మిక కార్యకర్తలతో బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా ఆలయాలకు సంబంధించి ఎవరు ఏ రకంగానైనా ఫలితాలు పొందే ప్రతి ఒక్కరిని హైందవ పరిరక్షకులుగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందన్నారు.హైందవ సమాజాన్ని పరిరక్షించుకునే ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ లౌకిక దేశంలో ఎవరి మతానికి సంబంధించిన వారు, వారి వారి కార్యక్రమాలను నిర్వహియకోవడం తప్పుకాదన్నారు. అయితే **వివిధ రకాలుగా ప్రలోభాలకు గురిచేసి మత మార్పిడులు చేయడం తగదన్నారు.** ఏమతానికి చెందినవారైనా వారి మత సిద్ధాంతిక విధానాలను గౌరవించుకోవడం తప్పుకాదని అయితే పరమతాన్ని అప్రతిష్ఠ పాల్జేసే హక్కు ఎవరికిలేదన్నారు. ఈ ప్రధాన అంశాలే అజెండాగా ధార్మిక సదస్సులో మఠాధిపతులందరూ సమిష్టిగా ఒక తీర్మానం చేసి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తారన్నారు.వాటిని అమలు చేసే బాధ్యతను తమ ట్రస్టు తీసుకుని హైందవ సమాజం ముందుకు నడుపుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని హైందవ పరిరక్షణకు ఈసదస్సుకు 50మంది వరకు హాజరవుతారన్నారు. వీరితోపాటు ఏపితో అనుబంధం ఉన్న పెజావర్ మఠం,రాఘవేంద్ర మఠం, శృంగేరి మఠం, దత్త పీఠం చెందిన అధిపతులు కూడా హాజరవుతారన్నారు. ఈక్రమంలోనే ఆయా పీఠాధిపతులను శృంగేరి పీఠంలో సమావేశమయ్యామని ప్రసాద్ తెలిపారు.

**హిందువులకే దేవాదాయశాఖ షాపుల లీజు** ప్రభుత్వ ఉత్తర్వులు జారీ.. శాఖలో పలు చట్టాలకు సవరణలు

హైదరాబాద్ : దేవాదాయశాఖ ఆధీనంలో ఉండే వ్యాపార సంబంధమైన షాపులను ఇక నుంచి కేవలం హిందూ మతస్థులకు మాత్రమే ప్రభుత్వం అద్దెకు ఇవ్వనున్నది. ఈ మేరకు దేవాదాయశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే దేవాదాయశాఖలో ఇప్పటి వరకు అమల్లో ఉన్న పలుచట్టాలకు సవరణలు చేసింది. షాపుల లీజుకు గడువు తీరడానికి 3నెలల ముందే దీనికి సంబంధించి కొత్త టెండర్లు తప్పనిసరిగా పిలవాలని నిబంధన పెట్టింది.

**ధార్మిక పరిషత్ ఇక నిరంతరం :** దేవాదాయశాఖలో ఉద్యోగుల నియామకాలతో పాటు దాదాపు అన్ని రకాల అధికారాలు ధార్మిక పరిషత్‌కు కట్టబెట్టిన నేపధ్యంలో ఇకనుంచి ధార్మిక పరిషత్ కమిటీ నిరంతరం కొనసాగనుంది.ధార్మికపరిషత్‌కమిటీలో నియమితులయ్యే అధికారిత సభ్యులు ప్రతి మూడేళ్ళకోసారి మారుతారు. అధికారేతర సభ్యులు లేని సమయంలో కమిటిలో ఉండే అధికార సభ్యులతో పరిషత్ కొనసాగుతుంది. ధార్మిక పరిషత్ కమిటీలో కనీసం సగం మంది సభ్యులు హాజరైన సమావేశంలో తీసుకునే నిర్ణయాలకు మాత్రమే ఆమోదం ఉంటుంది.


బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే
"యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావందన పుస్తకమును ఉచితంగా పంపబడును.

ఉపకారం లేని జీవితం, సహకారం లేని స్నేహం వ్యర్థం.

# భారత్ గురించి 35 'మైండ్ బ్లోయింగ్' నిజాలివి.

**వీటిని చదువుతుంటేనే ఎంతో గర్వంగా అనిపిస్తుంది. ఆ నిజాలు మీ కోసం....**



**1.**ప్రపంచంలో ఇంగ్లీష్ అత్యధికంగా మాట్లాడే రెండో దేశం భారత్. తొలి దేశం అమెరికా.

**2.** ప్రపంచంలోని రాజ్యాంగాల్లో ఇండియాదే అతి పెద్దది. 448 ఆర్టికల్స్, 25 భాగాలు, 12 షెడ్యూళ్లతో ఉంటుంది.

**3.**ఆసియా సింహాలను పరిరక్షిస్తున్న ఏకైక దేశం.

4.ప్రపంచంలో అత్యధిక శాఖాహారులున్న దేశం కూడా మనదే. దాదాపు 40 శాతం భారతీయులు మాంసాహారం ముట్టరు.

**5.**ఇండియాలో రోడ్లపై భూమి అంతటినీ 117 సార్లు చుట్టేయ్యొచ్చు.

**6.**భారత్ సాఫ్ట్ వేర్ కంపెనీలు 90 దేశాలకు తమ ప్రొడక్టులను ఎగుమతి చేస్తాయి. అమెరికా సహా మరే దేశానికి ఈ ఘనత దక్కలేదు.

**7.** మార్స్ పరిశీలనకు ఉపగ్రహాలను పెంపొందేందుకు ఇతర దేశాలు వెచ్చించిన మొత్తంలో 75 శాతం తక్కువకే ఇస్రో విజయం సాధించింది.

**8.** యూఎస్. జపాన్ ల తరువాత సూపర్ కంప్యూటర్లను తయారు చేసిన, చేస్తున్న ఏకైక దేశం ఇండియానే.

**9.**2014లో జరిగిన ఎన్నికల్లో ఇండియాలో ఓట్లు వేసిన వారి సంఖ్య 54 కోట్లు. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల మొత్తం జనాభా కన్నా ఇదే అధికం.

**10.**మరో ఏడాది నాటికి ప్రపంచంలోని కార్మికశక్తిలో 25 శాతం ఇండియా నుంచే వెళుతుందని అంచన.

**11.**జాతీయ క్రీడ అంటూలేని దేశాల్లో ఇండియా ఒకటి.

**12.**ఇండియాలో సుమారు 1000 భాషలున్నాయి. జాతీయ భాష కూడా లేదు. హిందీ,ఇంగ్లీష్‌లు అధికార భాషలుగా గుర్తింపు పొందాయి.

**13.**అన్ని యూరోపియన్ భాషలకూ మూలమైన సంస్కృతం ఇండియాలో పుట్టిందే.

**14.**ప్రపంచ తొలి యూనివర్సిటీ క్రీస్తు పూర్వం 700 సంవత్సరాలకు ముందే ఇండియాలో మొదలైంది. అదే తక్షశిల. ఇక్కడ ప్రపంచ నలుమూలల నుంచి 10,500మంది విద్యార్థులకు 60సబ్జెక్టుల్లో భోధనలు సాగాయనడానికి ఆధారాలున్నాయి.

**15.**గతంలో భారత రూపాయి ఎన్నో దేశాల్లో అధికారిక కరెన్సీగా చలామణి అయింది. ఒమన్,దూబాయ్,కువైట్,బహ్రెయిన్,ఖతార్,కెన్యా,ఉగాండా, సీషల్స్,మారిషస్ దేశాలు అధికారిక కరెన్సీగా రూపాయిని వాడాయి.

**16.**ఇప్పటివరకూ జరిగిన ప్రపంచ స్థాయి పోటీల్లో ఓటమెరుగని జట్టుగా భారత కబడ్డీ జట్టు నిలిచింది. భారత కబడ్డీ ఆటగాళ్ళు తామాడిన అన్ని వరల్డ్ కప్ పోటీల్లో విజేతలుగా నిలిచారు.

**17.**వరల్డ్ రికార్డులను క్రియేట్ చేయడంలో ప్రపంచంలో మూడో స్థానం మనది. తొలి రెండు స్థానాల్లో అమెరికా, బ్రిటన్, ఉన్నాయి.

**18.**ప్రపంచంలో బంగారాన్ని అత్యధికంగా వినియోగిస్తున్న దేశాల్లో ఇండియా రెండవది.

**19.**ప్రపంచంలోనే సుగంధ ద్రవ్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశం ఇండియానే.

**20.**1990లో జరిగిన గల్ఫ్‌వార్ సమయంలో అతిపెద్ద ప్రజల తరలింపును భారత్ చేపట్టింది. ఆ దేశాల్లో ఉన్న సుమారు 1.7 లక్షల మందిని 488 ఎయిర్ ఇండియా విమానాలు 59 రోజులు శ్రమించి దేశం దాటించాయి.

**21.** ఐక్యరాజ్యసమితి నిర్వహించే శాంతి దళాల్లో అత్యధికులు భారతీయులే.

**22.** గడచిన 1000 సంవత్సరాల్లో భారత్ స్వయంగా ఏ దేశంపైనా దాడి చేయలేదు.

**23.**1896 వరకూ ప్రపంచానికి వజ్రాలను అందించిన ఏకైక దేశం ఇండియా మాత్రమే. కృష్ణానది డెల్టా, ముఖ్యంగా ఇప్పటి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనే ప్రపంచ ప్రఖ్యాత వజ్రాలెన్నో లభించాయి.

**24.**చైనా,అమెరికాల తరువాత అతిపెద్ద సైనిక శక్తి మనదే.

**25.**ప్రపంచంలోని అతిపెద్ద రైల్వే ప్లాట్ ఫాం ఖరగ్ పూర్‌లో ఉంది. దీని పొడవు 2.773 కిలోమీటర్లు.

**26.**ప్రపంచంలో తొలిసారి పర్సనలైజ్డ్ స్టాంపులను అందించిన దేశం ఇండియానే.

**27.** ఇండియాలో రోజుకు 14.300రైళ్లు తిరుగుతుండగా, అవి ప్రయాణించే దూరం చంద్రుడికి, భూమికి మధ్య దూరానికి మూడున్నర రెట్లు అధికం.

28.ప్రపంచంలో అత్యధికంగా సినిమాలు తీసే దేశం కూడా ఇండియానే.

**29.**ప్రపంచంలో అత్యంత పురాతన నగరం మనదేశంలోనే ఉంది. అదే వారణాసి.

**30.** ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర గ్రామం మేఘాలయాలో ఉంది. దాని పేరు మౌలినాంగ్. ప్రపంచంలోనే అత్యధికంగా వర్షం పడే ప్రాంత మూ మేఘాలయాలో ఉంది. అదే చిరపుంజి. ఇక్కడ ప్రతియేటా సరాసరిన 467 అంగుళాల వర్షపాతం నమోదవుతుంది.

**31.**అత్యధిక విద్యార్థులు ఉన్న స్కూలు కూడా మనదే. లక్నోలోని సిటీ మాంటిస్సోరి పాఠశాలలో ఏటా 45 వేల మంది విద్యను అభ్యసిస్తుంటారు.

**32.** పన్నెండేళ్లకు ఓసారి జరిగే గంగానది కుంభమేళాకు వచ్చే ప్రజల సంఖ్య అంతరిక్షం నుంచి కూడా కనిపించనంత ఎక్కువగా ఉంటుంది.

**33.**సంఖ్యాశాస్త్రాన్ని. ఆర్యభట్ట కనుగొంటే, బ్రహ్మగుప్త సున్నా విలువ ప్రపంచానికి తెలిపారు.

**34.** ఆల్ జీబ్రా, త్రికోణమితిలను ప్రపంచానికి అందించింది ఇండియానే.

**35.** మానవ చరిత్రలో తొలి వైద్య విధానం **'ఆయుర్వేద'**ను అందించింది ఇండియానే.

**ఇవే కాదు, ఇంకెన్నో ఘనతలను ఇండియా సాధించింది, సాధిస్తూనే ఉంది.**

## మీ శక్తి మీరు తెలుసుకోండి!

**దేవుడు మనిషిని సృష్టించడం సైన్సు పరంగా తెలుసుకుందాం**

+మానవుని యొక్క మెదడులో 10కోట్ల కణములు ఉన్నవి.

+మానవుని కంటిలో 13 కోట్ల చిన్న చిన్న రాడ్ కణములు. 70 లక్షల కోన్ కణములు, 3లక్షల నరములతో కలుపబడి ఉన్నవి. ఒక కన్ను తయారు చేయుటకు 2 లక్షల టెలివిజను ట్రాన్స్ మీటర్లు, 2లక్షల టెలివిజను రిసీవర్లు కావలెను.

+హార్మోనియంలో 45కీలు, పియానోలో 88 కీలు, మానవుని చెవిలో 15,000 కీలు ఉన్నాయి.

+మానవుని శరీరములో 1,00,000 మైళ్ళ పొడవైన రక్తనాళములు కలవు. ప్రతి క్షణమునకు 20 లక్షల కణములు తయారగుచున్నవి.

+మానవుని హృదయము నిముషమునకు 72 సార్లు, రోజుకు ఇంచు మించు 1,00,000 సార్లు, సంవత్సరమునకు 4 కోట్ల సార్లు ఎటువంటి విశ్రాంతి లేకుండా కొట్టుకొనుచున్నది.

+ మానవుని జీవిత కాలములో హృదయములోని ఒక చిన్న కండరము 30 కోట్ల సార్లు సంకోచ వ్యాకోచములు చేయును.

+మానవుని శరీరములోని రసాయన పదార్థములన్నీ కొనాలి అంటే 2కోట్ల 70లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. మనిషి చనిపోయాక అమ్మితే 6 రూపాయల 45 పైసలు వచ్చును.

+మనిషి నవ్వటానికి శరీరములో 17కండరములు కొపపడటానికి 43 కండరములు పనిచేస్తాయి.

+ మనిషి చర్మములో 46 మైళ్ళ పొడవైన నాడులు ఉన్నాయి.

+ మనిషి శరీరములోని రక్తనాళములు అన్నీ ఒకదానికి ఒకటి జోడిస్తే 1,00,000 మైళ్ళ పొడవు ఉండును.

+ మానవుని నాలుకపైన రుచిని తెలుపటానికి 3000 రకాల బుడిపెలు ఉంటాయి.ఆరోగ్యము గల మనిషి ఒకరోజులో 23000సార్లు శ్వాస పీల్చును.

+మనిషి చేతివేళ్ళ చర్మము మీద ప్రతి చదరపు అంగుళానికి 3000 స్వేద గ్రంధులు ఉన్నాయి.

+మనిషి తలపై సగటున 1,00,000 వెంట్రుకలు ఉంటాయి.

+మానవుని పంటి దవడ 276 కేజీల కంటే ఎక్కువ బరువు ఆపగలదు.

+మానవుని శరీరములో 206 ఎముకలు కలవు .

+మనిషి జీవిత కాలములో 16,000 గాలన్ల నీరు తాగుతాడు, 3,500 కేజీల పుడ్ తింటారు.

+మనిషి నోటితో రోజుకు 2 నుండి 3 పాయింట్ల జీర్ణరసము ఏర్పడుతుంది.

+మనిషి జీవిత కాలములో నాలుకయే బలమైన కండరము.

+మానవుని శరీరములో 100 ట్రిలియను కణములు ఉంటాయి.

+మానవుని మెదడులో 80% నీరు ఉంటుంది.

+మానవుని మెదడుకు నొప్పి తెలియదు.

+మానవుని శరీర బరువులో ఎముకల వంతు 14% ఉంటుంది.

+మానవుని వ్రేళ్ల కొనలకు శరీర బరువును మొత్తము ఆపగల శక్తి ఉంటుంది.

+ మానవుని ఎముకలు బయటికి గట్టిగాను లోపల మెత్తగాను ఉంటాయి. వీటిలో 75% నీరు ఉంటుంది.

+తుమ్ము గంటకు 100 మైళ్ళ వేగముతో ప్రయాణిస్తుంది.

+చేతి వ్రేళ్ళ గోళ్ళు, కాలి వ్రేళ్ల గోళ్ళ కన్నా 4 రెట్లు తొందరగా పెరుగును.

**ఆరోగ్య యజ్ఞం**

+స్త్రీ గుండె పురుషుని గుండె కన్నా ఎక్కువ వేగముగా కొట్టుకుంటుంది.

+ స్త్రీలు పురుషుల కన్నా ఎక్కువ సార్లు కనురెప్పలు అర్పుతారు.

+రక్తము నీరు కన్నా కుడా 6 రెట్లు చిక్కగా ఉంటుంది.

+మానవుని మూత్రపిండములు నిముషమునకు 1.3 లీటర్ల రక్తమును శుద్ధి చేయును. రోజుకు 1.4 లీటర్ల మూత్రమును విసర్జించును

+స్త్రీ శరీరములో 4.5 లీటర్ల రక్తము, పురుషుని శరీరములో 5.6 లీటర్ల రక్తము ఉంటాయి.

+మానవుని గుండె రక్తమును 9 మీటర్ల ఎత్తు వరకు చిమ్మ కలిగిన శక్తి కలిగి ఉంటుంది.

+మానవుని శరీరములో రక్త ప్రసరణ జరగని ఒకే ఒక్క ప్రాంతము కంటిలోని కరోన.

+ఒక ఎర్ర రక్త కణమునకు శరీరము మొత్తము చుట్టి రావటానికి 20 సెకన్ల సమయము పడుతుంది.

+ రక్తములోని ప్రతి చుక్కా కూడా శరీరము చేత రోజుకి 300 సార్లు శుద్ధి చేయబడుతుంది.

+మానవుని జుట్టు, చేతి గోళ్ళు చనిపోయిన తరువాత కుడా పెరుగుతాయి.

+మనిషి గొంతులో ఉండే హ్యోఇడ్ అనే ఎముక శరీరములోని వేరే ఏ ఎముకతోను అతుకబడి ఉండదు.

+ మనిషి పుర్రె 10 సంవత్సరములకు ఒకసారి మారుతూ ఉంటుంది.

+మనిషి మెదడులోని కుడి భాగము, శరీరములోని ఎడమ భాగమును, మెదడులోని ఎడమ భాగము, శరీరములోని కుడి భాగమును అదుపు చేయును.

+మనిషి ఏమి తినకుండా 20 రోజులు, ఏమి త్రాగకుండా 2 రోజులు బ్రతుకును.

+మానవుని నాడి నిముషమునకు 70 సార్లు కొట్టుకొనును. ప్రతి 7 రోజులకు ఒకసారి శరీరములోని ఎర్ర కణములలో సగము మార్చిడి చేయబడును.

+మనిషి దగ్గినప్పుడు గాలి శబ్దవేగముతో ప్రయాణము చేయును.

+ఆహారము నోటిలో నుండి పొట్ట లోపలి చేరటానికి 7 సెకన్ల సమయము పడుతుంది.

+మనిషి శరీరములో 75% నీరు ఉంటుంది.

+మనిషి కంటితో 2.4 మిలియను కాంతి సంవత్సరముల దూరము (140,000,000,000,000,000,000,000, మైళ్ళు) చూడవచ్చు.

+ఇంత గొప్పగా మనలను తయారుచేసిన దేవునికి ఎల్లప్పుడూ కృతజ్ఞతలు కలిగి ఉండిన విజయం సాధిస్తాం.

+ఇప్పుడు చెప్పండి మీలో ఎమి తక్కువగా ఉంది? ఇక నిరాశ, నిస్పృహ వద్దు.గమ్యం చేరే వరకు ప్రయానించండి." వచ్చి పోవడానికి రాలేదు....ఇచ్చి పోవడానికే వచ్చాము".....



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

**1. పూజలో పూర్తి పేరు వాడవలెనా?**

నామకరణం చేసినప్పుడు మీకు పెట్టే పేరు ఒక ప్రత్యేక కారణంతో కూడుకుని వుంటుంది. పెద్దల మీద గౌరవంతో వారి పేరు పెట్టడం లేదా దేవునిపై భక్తితో పెట్టడం లేదా దేవునికి వున్న మొక్కుబడితో అయినా పెట్టడం జరుగుతుంది. మీరు రిజిష్టర్‌కు అనుకూలంగా పేరు మార్చుకోవచ్చు లేదా పిలుచుటకు అనుకూలంగా పేరు మార్పు చేసుకోవచ్చు. కానీ పూజలు, వ్రతములు, నోములు యిలా అన్నీ ఆర్షధర్మ కార్యములలో మీ నామకరణం నాటి పేరు వాడకపోతే అది మీకు చెందదు. చేసిన పూజవృధా అవుతుంది.

**2. పురాణములు ఎన్ని? వాటి పేర్లు ఏమిటి?**

పురాణములు 18. అవి మత్స్య, మార్కండేయ, భవిష్యత్, భాగవత, బ్రహ్మ, బ్రహ్మండ, బ్రహ్మవైవర్త, విష్ణు, వామన, వరాహ, వాయు, అగ్ని, నారద, పద్మ, లింగ, కూర్మ, స్కంధ, గరుడ పూరాణములు. యిందులో భాగవతం స్థానంలో దేవీభాగవతం అని, వాయు పురాణం స్థానంలో శివపురాణం వున్నాయని మతాంతరం వున్నది.

**3.కాలసర్పదోష శాంతి కేవలం రామేశ్వరం, కాళహస్తియందే చేయించుకోవాలా? లేక ఎక్కడయినా చేయించుకోవచ్చా? ఎలా?**

రాహు, కేతువుల మధ్యలో మొత్తం గ్రహములన్నీ ఉంటే దానిని కాలసర్పదోషం అంటారు. తొమ్మిది గ్రహాలతోను కూడుకున్న దోషము. పురాణకథలో రాహు, కేతువులను తన సుదర్శన చక్రం ద్వారా విష్ణుమూర్తి నాభి వరకు రెండు భాగాలుగా చేసారు కదా! వారిరువురు ఈ గ్రహాల యొక్క మాలికతో కనెక్ట్ అయితే అవి ఉపద్రవం అవుతుంది. కావున పంచాంగ గణిత గ్రంధాలలో దానిని దేశారిష్టయోగంగా అభివర్ణించారు. కాలదోషానికి భయపడేవారు క్షీరసాగరమధనం ఘట్టం మొత్తం చదవాల్సిందే. అప్పుడే జ్యోతిష్య భాగం మీద పరిశోధన చేస్తే దేశారిష్టయోగమే నిజము అనిపిస్తుంది. ఒకవేళ మనుషులకు కూడా వర్తిస్తుంది ఈ దోషం అనుకుంటే శాంతి ఎక్కడైనా చేసుకోవచ్చు. ఎక్కడయినా చేయించుకోవచ్చు. కాళహస్తి రామేశ్వరంలు ప్రసిద్ధక్షేత్రములు కావున వాటిని గూర్చి మనం అధికంగా వింటున్నాం. అయితే మీరు నివాసం వుండే గ్రామంలోనే శివాలయంలో వున్న నవగ్రహ మండపం కాలసర్పదోష శాంతి చేయుటకు వేదికగా మరల్చుకోవచ్చు. రాహుకేతువుల మధ్య ఏడు గ్రహాలు వుంటే కాలసర్పదోషం అవుతుంది. అంటే ఈ దోషం తొమ్మిది గ్రహాలతోను ముడిపెట్టబడినది. కావున మీరు తొమ్మిది గ్రహాలకు జపం దానం, తర్పణం హెూమం, అర్చన చేయించి రాహువుకు దుర్గ, కేతువుకు గణపతి ఉపాసనా దేవతలు కావున వాటికి విశేష అర్చనలు చేస్తే దోషశాంతి కలుగుతుంది.అంతేకాక కాలసర్ప దోష పీడితులుగా భావిస్తున్నావారు నిత్యం నవగ్రహారాధన మరియు దుర్గా గణపతి ఆరాధనలు చేయవలసినదే. **మీ దగ్గరలోని నవ గ్రహాలు ఉన్న ప్రతి దేవాలయంలోను కాలసర్పదోషశాంతి ప్రారంభించడం చాలా అత్యవసరం. కాలహస్తీ రామేశ్వరం మాత్రమే వెళ్ళనవసరం లేదు.**

**4. దశావతారములు ఏయే సమయాలలో జరిగినవి?**

చైత్ర శుద్ధ తదియ అపరాహ్ణ కాలమున మత్స్యావతారం, వైశాఖ పౌర్ణమి సాయంకాలం కూర్మావతారం, భాద్రపద శుక్ల తదియ అపరాహ్ణమున వరాహావతారం, వైశాక శుద్ధ చతుర్దశీ ప్రదోష కాలంలో నరసింహావతారం, భాద్రపద శుద్ధ ద్వాదశి మధ్యాహ్న కాలములో వామనావతారం, వైశాఖ శుద్ధ తదియ మధ్యాహ్న కాలంలో పరశురామ అవతారం, చైత్రశుద్ధ నవమి మధ్యాహ్న సమయంలో శ్రీరామావతారం, శ్రావణకృష్ణ అష్టమి అర్ధరాత్రి యందు కృష్ణావతారం, అశ్విని శుక్ల దశమియందు సాయంకాలమున బుద్ధావతారం, శ్రావణ శుద్ధ షష్ఠి సాయంకాలమున కల్కి అవతారము. ఈ విధంగా అవతారముల తిథులు మరియు కాలములు పురాణములు, వివిధ ధర్మశాస్త్ర గ్రంథములలో చెప్పబడినవి.

**5.నేడు ఆర్ష ధర్మ రక్షణలో భాగంగా వేదం, శాస్త్రం ఏది చదువుకుంటే మంచిది?**

సంఘంతో కలసి సాంఘిక విద్యాభ్యాసం తప్పకుండా చేయాలి. నేడు స్వామీజీలు ఇంగ్లీషులో మాట్లాడుతున్నారు కదా! ఎంత అవసరమో గమనించారా? ఇక వేదం చదువుకునే బ్రాహ్మణుడు సర్వదా పూజనీయుడు. బ్రాహ్మణునికి వేదం చదవకుండా శాస్త్రం చదువవద్దు అని పురాణాలు చెప్తున్నాయి. వేదం, శాస్త్రం ఏదైనా చదివి ఆర్ష విజ్ఞానం రక్షణకు, పెంపుదలకు కృషి చేయని బ్రాహ్మణుడు వ్యవస్థలో ఒక మాటలో చెప్పాలంటే ద్రోషిగా పరిగణింపబడతాడు. వేద పరిరక్షణ గోరక్షణ వేదపండిత పోషణ వేద విద్యాలయ రక్షణ, వేదవిద్యాలయ పోషణ, భగవంతుడు మెచ్చేవి. కనీసం వేద శాస్త్రాలు చదవకపోతే, చదువుకునే వారికి ధన వస్తు రూపంగా ప్రోత్సాహం కూడా ఇవ్వనివారు వ్యవస్థా ద్రోహులే.

**6.సగోత్ర వివాహం చేయవలసి వచ్చినప్పుడు ఆడపిల్లను వేరే గోత్రీకులకు దత్తత యిచ్చి వివాహం చేయవచ్చా?**

ఆడపిల్లను దత్తత యివ్వడం అనేది శాస్త్రం లేదు. ఆడపిల్లకు ఒకసారే గోత్రం మారుతుంది. అది వివాహ సమయంలో. ఒకవేళ మగపిల్ల వాడిని వేరేగోత్రికులకు దత్తత యిచ్చిన జనకతండ్రి

మిగతా ప్రక్కపేజీలో . . .

30వ పేజీ తరువాయి. . .

గోత్రం వారిని మూడు తరాల వరకు వివాహ విషయాలలో కలుపు కోకూడదు అని ధర్మశాస్త్రం. అంటే మూడవ తరం వెళ్ళేవరకు కూడా వారు సోదరస్థానంలో వారే. అదే రీతిగా సగోత్రీకులు అనగా సోదరులు అనే అర్థం. సోదర వర్గం వారికి వివాహం చేయవలసి రావడమే దౌర్భాగ్యం. దానికి మరల మతాంతరాలు వెదకడం అనేది అతితెలివి అవుతుంది.

**7. పరశురాముడికి దేవాలయాలు లేవు. పూజలు లేవు ఎందుకు?**
దశావతారములలో ఒకటి అయినప్పటికీ భూమి మీద పరశరామ ఆలయం నిర్మించకూడదు. కారణం ఆయన 21 సార్లు దండ యాత్రలు చేసి, భూమిని తన స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత సర స్వతీ నదీతీరంలో యాగం చేసి, భూమి మొత్తాన్ని కశ్యపునకు దానం చేశాడు. అప్పటి నుండి భూమికి **"కాశ్యపీ"** అని పేరు కూడా వచ్చినది. దానం యిచ్చిన వస్తువు మరల అనుభవించ కూడదు కదా! అందుకే ఆయన భూమి మీద నివసించరు. దేవా లయం నిర్మిస్తే విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ జరుగుతుంది.అప్పుడు పరశురాముడు మరల భూమి మీదకు వచ్చినట్టవుతుంది. అలా జరగకూడదు కావున ఆయనకు దేవాలయములు లేవు. రఘురాము డు జానకిని వివాహం చేసుకుని అయోధ్యకు వెడుతున్న సందర్భంలో రఘురామునికి విష్ణు ధనస్సు ఎక్కు పెట్టమని పరశురాముడు యిచ్చారు. అలా విష్ణు ధనస్సు పరశురాముడి దగ్గరనుండి రఘు రాముడు తీసుకునే సందర్భంలో పరశరాముని నుండి విష్ణు తేజము రఘురామునిలో చేరిపోయింది. అందువలన రఘురామునికి పూజ చేయుట వలన పరశురామునికి చేసినట్లే అవుతుంది. కారణం రఘురాముడిలోనే పరశురామ విష్ణుతేజం వున్నది కాబట్టి.

మిగతా వచ్చే సంచికలో . . .



## 11 ఆలయ ఉద్యోగులకు కొత్త పీఆర్సీ

**-మంత్రి మాణిక్యాలరావు వెల్లడి.**

హైదరాబాద్:రాష్ట్రంలో 11 ప్రధాన ఆలయాల్లో పనిచేసే ఉద్యోగులకు కొత్త పీఆర్సీ అమలుచేయాలని దేవాదాయశాఖ నిర్ణయించింది. ఇటీ వల తాడేపల్లిగూడెంలో దేవాదాయశాఖమంత్రి మాణిక్యాలరావు విలేక రులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ నిర్ణయంతో సింహా చలం, అన్నవరం కాణిపాకం,పెనుగొండ, ద్వారకాతిరుమల, విజయవాడ కనకదుర్గ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, మహానంది, విశాఖ పట్నం కనకమహాలక్ష్మి, అనంతపురం జిల్లా కసాపురం అంజనేయ స్వామి ఆలయాల పరిధిలో పనిచేస్తున్న దాదాపు,3,000 మంది ఉద్యోగులు ప్రయోజనం పొందను న్నారు. సాధారణంగా ఆలయాల్లో పనిచేసే సిబ్బందికి ఆ ఆలయ మొత్తం ఆదాయంలో 30 శాతానికి మించకుండా ఉద్యోగుల వేతన రూపేణా ఖర్చు పెట్టుకోవచ్చు. 11 ప్రధాన ఆలయాల్లో ఉద్యోగులకు పెరిన వేతనాల అమలు చేసిన తరువాత కూడా ఉద్యోగుల వేతన ఖర్చు 30 శాతం మించకపోవడంతో ఆయా ఆలయాల్లో వేతనాల పెంపు అమలుకు దేవాదాయ శాఖ కమిషన్ సుముఖతను వ్యక్తం చేశారు. ఇందుకు సంబం ధించి రెండ్రోజు ల్లో జీవో విడుదల చేస్తామని మంత్రి తెలిపారు.

# శాస్త్ర వివేక వచనములు

– ధర్మజీ వనం మహోన్నతమయినది. అది దేహబాధలను లెక్కచేయదు. ఇంద్రియ పెనుగులాటను పట్టించుకోదు. మనోబాధలకు క్రుంగదు. హృదయతాపమునకు చలింపదు. అది ఒక విరోచిత పోరాటం. ఆ పోరాటంలోనే సిద్ధిస్తుంది జీవిత లక్ష్యం.

– జీవుడు రథానికి యజమాని. దేహమే రథము. దేహరథానికి సారథి బుద్ధి. మనస్సే కళ్లెము. ఇంద్రియాలనే గుఱ్ఱాలు చరించే మార్గాలు. ఈ దేహేంద్రియ మనో బుద్ధులతో కూడుకొని యున్న జీవుడే భోక్త.

– క్షమయే సత్యం. క్షమయే దానం. క్షమయే ధర్మం, క్షమయే తపస్సు, ఓర్పుగల నేర్పరులకు ఇహపరాలు లభిస్తాయి. కాలం అన్నిటికి పరిష్కారం సూచిస్తుంది.

– సమత్వము సత్యముకన్న శ్రేష్టము. ఎక్కడ జ్ఞాన వృద్ధులు లేరో అది సభకాదు. సంప్రదాయ దూరుడు ఎంత విద్వాంసుడైనా సరే, అతనిని మూర్ఖునిగా భావించి విడిచివేయవలెను.

– ద్రవ్యశుద్ధి బాల అవసరం. ధర్మకార్యాలకు న్యాయార్జితమైన ద్రవ్యం రపశస్తము. అన్యాయార్జిత ద్రవ్యంతో చేసిన కర్మ ఏదైనా విపరీత ఫలితాలనిస్తుంది. నిర్మలమయిన మనస్సుతో కర్మాచరణ చేసేవానికి సమక్యఫలితం లభిస్తుంది. మనో వికృతి గలవానికి ఈప్సిత ఫలం ఎప్పుడూ ప్రాప్తించదు.

– దురదృష్టాలు బ్రతుకుల్ని తునుమారుతాయి. కొందరికి దురదృష్టం బ్రతుకంతా వెన్నారుతుంది. ఇది పూర్వజన్మపరిపాకమై ఉండాలి. తొందర బ్రతుకును చిందర వందర చేస్తుంది.

– ధర్మం అనేది చాలా పెద్ద విషయం. అది ఒక సమగ్రమైన సంపూర్ణ ధర్మనగా ఉండేదే గాని, ఏదో ఒక సంఘటనా దీనంగా ఉండకూడదు.

– ప్రేమించడమనేది సర్వులు భావించినంత సులభం సాధ్యం గాదు, కామించడం ఎవరైనా చేయగలరు. ప్రేమించడం అందరూ చేయలేరు. ప్రేమ పవిత్రమయిన కార్యం. దీప దర్శనం లాంటిది.

– కృతఘ్నుత అనేది మానవ జాతికి ద్రోహం లాంటిది. చేసిన మేలును మరచు కృతఘ్నునికంటే కృతజ్ఞతా భావం గల కుక్కమేలు, కృతఘ్నుత దారుణమైన నేరం.

– దృష్టం కానిది అదృష్టం. శిక్షించే వాడికి రెండు చేతులయితే రక్షించేవాడికి వేయి చేతులు.

– మనస్సు సంశయాత్మకము, బుద్ధి నిశ్చయాత్మకము, మనస్సు గ్రహించలేని విషయం బుద్ధి గ్రహిస్తుంది. ఇది సూక్ష్మతరము.

– ప్రపంచము వ్యథలో ఉండుటకు కారణం. చెడ్డమనుజులు చేసే చెడ్డపనులు వల్ల కాదు. మంచిమనుజుల మౌనం వలన.

**సేకరణ: కంఠం రాజు వెంకటేశ్వర్లు. నెల్లూరు.**

## ఆంధ్రప్రదేశ్

### ఏపీపీఎస్సీలో కొలువుల జాతర

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌కు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఛైర్మన్‌గా పిన్నమనేని ఉదయ్‌భాస్కర్‌ను నియమించింది ఉద్యోగాల నోటిఫికేషన్‌ను హైదరాబాద్‌లో కాకుండా విజయవాడలో జారీ చేయాలనే ప్రతిపాదన కూడా ప్రభుత్వం యోచిస్తోంది. విజయవాడ లేదా గుంటూరులో ఏపీపీఎస్సీ క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసే అవకాశాలు లేకపోలేదని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల క్రితమే పబ్లిక్ సర్వీసు కమీషన్ ఉద్యోగాలకు వయోపరిమితిని పెంచుతూ జీవో.295ను జారీ చేసింది. ఈ జీవో ప్రకారం వయోపరిమితి 34 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచారు. ఈ జీవో 2016 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది.

### ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ వసతి గృహాలకు 702 పోస్టులకు నోటిఫికేషన్!

గిరిజన శాఖ ప్రతిపాదనలకు ఆర్థికశాఖ అనుమతి సంక్షేమ వసతి గృహాల్లో 450 టీచింగ్, 150 నాన్ టీచంగ్ పోస్టుల మంజూరు కోసం గిరిజన శాఖ చేసిన ప్రతిపాదనలకు ఆర్థికశాఖ అనుమతించింది. 2015-16 విద్యా సంవత్సరంలో 50 రెసిడెన్షియల్ స్కూళ్లలో ఒక్కో స్కూల్‌కు 9 టీచింగ్ పోస్టుల చొప్పున 450 పోస్టులు మంజూరు చేయనున్నారు. అదే విధంగా అనంతపురం జిల్లాలోని నరసన్నకోట గ్రామంలో నూతన 58 పోస్టులు మంజూరు చేశారు. గుంటూరు జిల్లాలోని కొత్తగా మంజూరైన ఏపి సాంఘిక సంక్షేమశాఖ రెసిడెన్షియల్ స్కూల్‌కు 33 టీచింగ్, 11 నాన్ టీచింగ్ సిబ్బంది కోసం రూ. 348 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థికశాఖ అక్టోబరు 28న ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలంగాణ

## విద్యా, ఉద్యోగ సమాచారం

### 9,096 పోలీసు ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్!

పోలీసు ఉద్యోగాలకు మూడేళ్లు వయోపరిమితి పెంపు

కొత్తగా యూనిఫాం : జనరల్ కేటగిరిలో - కానిస్టేబుల్ - 25 ఏళ్లు ఎస్సై - 28 ఏళ్లు

పోస్టులకు వయోపరిమితి సడలింపు : రిజర్వుడు విభాగంలో - కానిస్టేబుల్ - 30 ఏళ్లు - ఎస్సై - 33 ఏళ్లు

### తెలంగాణ రాష్ట్రంలో జనవరిలో 10,961 పోస్టులకు డిఎస్సీ నోటిఫికేషన్!

**జిల్లాల వారీగా స్కూళ్లు, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు ఇవీ.**

| జిల్లా | స్కూళ్లు | ఖాళీలు |
|---|---|---|
| అదిలాబాద్ | 2,883 | 1,818 |
| నిజామాబాద్ | 2,170 | 944 |
| కరీంనగర్ | 2,931 | 666 |
| మెదక్ | 2,841 | 1,257 |
| హైదరాబాద్ | 688 | 763 |
| రంగారెడ్డి | 2,302 | 1,442 |
| మహబూబ్‌నగర్ | 3,714 | 2,024 |
| నల్లగొండ | 3,714 | 689 |
| వరంగల్ | 2,914 | 634 |
| ఖమ్మం | 2,468 | 724 |
| మొత్తం | 26,050 | 10,961 |

## కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్స్

**బిఎస్ఎన్-టిటిఎ:-** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ టెలికాం టెక్నికల్ అసిస్టెంట్ / స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ 147 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.అర్హత: డిప్లమాఇన్ఇంజనీరింగ్ (3సంవత్సరాలు టెలికమ్యూనికేషన్స్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రికల్/రేడియో/కంప్యూటర్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ / ఐటి/ బిఎస్‌సి ఎలక్ట్రానిక్స్ ల నుండి ఉత్తీర్ణత.వయోపరిమితి :డిసెంబర్10,2015నాటికి 18-30సంవత్సరాలలోపు ఉండాలి. సడలింపు ఓబిసి-3 సంవత్సరాలు,ఎస్సీ,ఎస్టీ - 5 సంవత్సరాలు,అప్లికేషన్లు స్వీకరణ: డిసెంబర్ 20, రాతపరీక్ష 200 మార్కులకు ఉంటుంది. సబ్జెక్టు స్పెషలైజేషన్ 90 మార్కులు, బేసిక్ ఇంజనీరింగ్ -90 మార్కులు, జనరల్ ఎబిలిటీ-20మార్కులు.సమయం:3 గంటలు,

వెబ్ సైట్ : www.bsnl.co.in.

**లేటెస్ట్ నోటిఫికేషన్స్**

**బియస్‌యన్‌యల్ టిటిఎ - 147 పోస్ట్లు**

క్వాలిఫికేషన్ : - డిప్లమా. ఇన్ . ఇంజనీరింగ్.

లాస్ట్ డేట్ - 10-23-2015

ఎక్జామ్ డేట్ - 28-12-2015

**డియమ్‌ఆర్‌సియల్ ఢిల్లీ : పోస్ట్లు : అపరేటర్, ఇంజనీర్స్, అసెట్స్, స్టేనో,**

క్వాలిఫికేషన్ డిగ్రీ / డిప్లామా ఇన్ కన్‌సర్‌నెడ్ సబ్‌జెక్ట్.

లాస్ట్ డేట్: 25-11-2015

### పోర్త్ కమింగ్ నోటిఫికేషన్స్

**యస్‌బిఐ కర్కు : పోస్ట్లు : 20,000**

క్వాలిఫికేషన్ : డిగ్రీ నోటిఫికేషన్ : డిసెంబర్

**ఆర్ఆర్ బి టెక్నికల్ : 15000 పోస్టుక్వాలిఫికేషన్** :

డిప్లమా ఇన్ ఇంజనీరింగ్, డిగ్రీ ఇంజనీరింగ్.

నోటిఫికేషన్ : డిసెంబర్

**ఆర్ఆర్‌బి నాన్ టెక్నికల్ పోస్ట్లు: 20,000**

క్వాలిఫికేషన్ : 10వ తరగతి / డిగ్రీ

నోటిఫికేషన్ : డిసెంబర్

ఐబిపియస్ స్పెషలిస్ట్ ఆఫీషర్స్: 3000 పోస్టు

క్వాలిఫికేషన్ : ఇంజనీరింగ్/ యమ్‌సిఎ

నోటిఫికేషన్ : డిసెంబర్ ఎక్జామ్ : జనవరి 30,31,2016

**ఎల్ఐసి - అసిస్టెంట్స్ : 4000 పోస్ట్లు**

క్వాలిఫికేషన్ : 10 అండ్ ఇంటర్ / డిగ్రీ

నోటిఫికేషన్ : డిసెంబర్

**ఎల్ఐసి -ఎఎఓ : 2000పోస్టు**

క్వాలిఫికేషన్ : డిగ్రీ

నోటిఫికేషన్ : డిసెంబర్

**ఆర్ఆర్‌సి గ్రూప్ డి : 30000**


క్వాలిఫికేషన్ : 10వ తరగతి

నోటిఫికేషన్ : డిసెంబర్

ఎక్జామ్ ఏప్రిల్ 2016

# మయూరధ్వజుని కథ

మహాభారతంలోని కథ.




**చిన్నారుల పేజి**



ధర్మరాజు చేసే అశ్వమేధయాగంలోని యాగాశ్వాన్ని వీరధర్మం పాటిస్తూ పట్టుకున్నాడు మయూరధ్వజుడనే రాజు. అతడు ధర్మాత్ముడు, అమితపరాక్రమవంతుడు శ్రీ కృష్ణుని పరమ భక్తుడు. యాగాశ్వం విడిపించుటకై మయూరధ్వజునితో యుద్ధం చేయటానికి వచ్చారు శ్రీ కృష్ణార్జునులు. శ్రీ కృష్ణుడు కూడా అర్జునుని ప్రార్ధనపై యుద్ధం చేశాడు. భగవంతునితో యుద్ధం చేయకూడదని ఉన్నా, యుద్దనీతి పాటించి ప్రతి బాణం వేసే ముందు శ్రీ కృష్ణనామస్మరణ చేస్తూ యుద్ధం చేశాడు మయూరధ్వజుడు. భక్తుల చేతిలో ఓడిపోవటం భగవంతునికి పరిపాటి. అందుకే శ్రీకృష్ణార్జనులు మయూరధ్వజుని పై గెలవలేకపోయారు. **"ఈతని సంహరించి యాగాశ్వం సంపాదించకూడదా"** ని అడిగిన అర్జునునితో శ్రీకృష్ణా **"ఫల్గుణా! నీ గాడీవం కాని, నా సుదర్శన చక్రం కాని ఈ పరమ భక్తుని మీద పని చేయవు. ఈతని ధర్మబుద్ధి నీకెరిగించెద"** అని అన్నాడు.మరుణాడు శ్రీ కృష్ణార్జునులు విప్రవేషం ధరించి మయూరధ్వజుని మందిరానికి అతిధులై వెళ్ళారు. అతిధులకు తగు మర్యాద చేసి మయూరధ్వజుడు తన ఇంట ఆతిధ్యం స్వీకరించమని ప్రార్ధించాడు. అది విని మారువేషంలో ఉన్న పరంధాముడిలా అన్నాడు **""రాజా! నీ ఇంట భుజించుటకు వ్యవధి లేదు. మాకొక చిక్కు వచ్చినది. అది తీరిన తరువాతే మేము ఇతరములు ఆలోచిస్తాము." " అయ్యా! మీ కష్టమేమమిటో చెప్పండి. నా చేతనైన సహాయం చేస్తాను అని మయూరధ్వజుడు వేడినాడు."రాజా ! మేము అడవిలో ప్రయాణిస్తున్నప్పుడు నా కుమారునికి ఓ పెద్ద పులి పట్టుకుంది. ఆ పసివాడి శరీరాన్ని సగం తిన్న తరువాత , ఒక అశరీరవాణి ఇలా పలికింది " మయూర ధ్వజుని శరీరంలో సగభాగం ఈ పులికి అర్పిస్తే నీ పుత్రుడు సజీవుడు అవుతాడు". నాకు పుత్రభిక్ష పెట్టమని నిన్ను ప్రార్ధిస్తున్నాను"** అని శౌరి బదులిచ్చాడు.

**"ఆహా! ఈ నాటికి కదా ఈ దేహానికి సార్ధకత ఏర్పడింది. ఒక పసివాడి ప్రాణాలు కాపాడటానికి ఉప యోగపడుతొంది. దీని కన్నా నేను కొరతగ్గది ఏమీ లేదు. నిస్సందేహంగా నా శరీరములోని అర్ధభాగమును తీసుకుని ఆ వ్యాఘ్రేశ్వరునికి సమర్పించండి"** అని అర్ధించాడు మయూరధ్వజుడు. వెంటనే తన భార్యాబిడ్డలను పిలిచి, తన శరీరాన్ని రెండుగా చేసి అతిథులకు ఇచ్చివేయమన్నాడు. ఏ పరమధర్మ సంరక్షణార్ధమో, ఏ మహత్తర కార్యానికో మమూరధ్వజుడిలా చేయమని వుంటాడని గ్రహించి ఎంతో భాధను దిగమ్రింగుకోని మయూరధ్వజుని శరీరాన్ని ఛేదించడం మొదలుపెట్టారు. మహాశ్చర్యకరమైనఈ త్యాగాన్ని అనిమిషులై చూస్తున్న శ్రీ కృష్ణార్జునులకు ఓ వింత కనబడింది.మయూరధ్వజుని ఎడమ కన్ను నుండి కన్నీళ్ళు కారుతున్నాయి. సర్వజ్ఞుడైన స్వామి అది చూసి కేవలం ఆ భక్తుని గొప్పతనం ప్రపంచానికి చాటడానికి ఇలా అన్నాడు **"రాజా! బాధపడుతూ దానం ఇవ్వకూడదు. సంతోషంగా,మనస్పూర్తిగా చేస్తేనే అది త్యాగమౌతుంది. ఎదుటివాడి కష్టాలు చూసి బాధపడడటం దివ్యత్వం మనని చూసి మనమే కన్నీరు కార్చడం నైచ్యమ్.**

**" అయ్యా! నా శరీరం మనస్పూర్తిగానే మీకు సమర్పించాను. కాని నా శరీరము యొక్క కుడి భాగమే పరోపకార్థం వియోగపడుతోంది. ఎడమ భాగ శరీరం "నాకా అధృష్టం లేదే" అపి విచారిస్తూ కన్నీరు కారుస్తోంది. మిగిలిన శరీరం దేనికి ఉపయోగపడకుండానే నాశనమవుతున్నదనే నా బాధ "** అని అమృతవాక్కులు పలికాడు మయూరధ్వజుడు. ఆ రాజు పరోపకారు బుద్ధికి సంతోషించి, శ్రీ కృషన్ణుడు తన నిజరూపం చూపించి, మయూరధ్వజునికి యథా రూపం కల్పించి దీవించాడు మయూరధ్వజుడు నర నారాయణులకు మ్రొక్కి యాగాశ్వాన్ని సమర్పించి కృతార్ధుడైనాడు.

**పిల్లలూ! మనం ఈ కథలోని నీతిని మరొక్కమారు చూద్దామ్:-** మయూర ధ్వజుని పరోపకారబుద్ధి అనన్యం, అసామాన్యం. శ్రీ కృష్ణుడు అడిగినదే తడవుగా సంతోషముగా బాలుని ప్రాణ రక్షణ కోసం తన శరీరాన్ని త్యాగంచేయటానికి సిద్ధపడ్డాడు. అంతేకాక అర్ధ శరీరమే ఉపకరిస్తున్నది మిగిలిన శరీరం వ్యర్ధమవుతున్నదని చింతించాడు.

---

### గ్రేట్ తెలుగు బ్రాహ్మిన్స్ గత నెలలో తరువాయి . . .

1. ముని మాణిక్య నరసింహరావు:'కాంతం' కథకుడుగా హాస్యరచనలు చేసి ఒక స్కూల్ మాస్టారు జీవితాన్ని మధ్యతరగతి కష్టాల్ని వ్యక్త పరుస్తూ హాస్యాన్ని గురించి తన కథల ద్వారా ముని మాణిక్యంగారు ఆంధ్రుల హృదయాలలో తిష్ట వేసుకున్నారు.
2. మోపర్తి సుందరరామారావు (సందరదాసు బిరుదాంకితులు),యమ్. యస్. రామరావు. 1944 - 1964 సినీ నేపధ్యాగాయకులు
హనుమాన్ చాలీసా తెలుగులో సుందరాకాండ రచించి,గేయరూపమున రచించి గానం చేసారు.
బాలకాండ - అయోధ్యకాండ-కిష్కిందకాండ - శ్రీయల్. చంద్ర మోహన్. హైదరాబాద్.

మంచి పనులు వెంటనే చేయి - కాలం నీ కోసం ఆగదు.



# డిశంబరు నెల రాశి ఫలాలు

పంచాంగకర్త :
శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

**మేషం :**



గ్రహ గమనం పెద్ద స్థాయిలో అనుకూలం యిచ్చేదిగా గోచరించడం లేదు. అందువలన అన్ని అంశాలయందు జాగ్రత్తలు పాటించాలి. మితభాషణ ఓర్పు అవసరం. ఉద్యోగ విషయముల యందు ఎవరి సహాయ సహకారములు అందవు. అంతేకాకుండా మీకు మొండిధైర్యం. చివరివారంలో సడలిపోయే అవకాశం ఉన్నది. మరి వ్యాపార, కుటుంబ విషయంలో చిన్నచిన్న చికాకులు తప్పవు. విద్యార్థులకు అంతటా శ్రమ యుక్తమే. ఆర్థిక విషయాలయందు మితిమీరిన ఆత్మవిశ్వాసం పనికిరాదు. కారణం ఖర్చులు అదుపులేకుండా పోవడమే. ఆరోగ్యం విషయంలో మంచి ఫలితాలు తక్కువ.కానీ పెద్ద స్థాయి ప్రతిబంధకములు ఉండవు.

**వృషభం:**




మంచి పనులు చేయడం, శుభకార్య, పుణ్యకార్య ఆసక్తులయి ఎక్కువగా కాలక్షేపం చేయడం చాలా అవసరం. కలహాలకు దూరంగా ఉండడం చాలా మంచిది. ఋణములు కావలసిన రీతిగా సర్దుబాటు అవ్వవు. శుక్రగ్రహం బాగా లేదు. కావున కుటుంబ విషయంగా కూడా మంచి ఫలితాలు తక్కువగానే ఉంటాయి. మీకు కావలసిన ప్రతిపనీ మీరే స్వయంగా చేసుకోవడం వలన కొంత మంచి ఫలితాలు ఉంటాయి. విద్యార్థులు మందగమనంగా ఉంటారు. ఆర్థిక విషయములయందు ఖర్చులు ఎక్కువ. ఆదాయం తగుమాత్రంగా అందుతుంది. జాగ్రత్తలు అవసరం. ఆరోగ్యం విషయంలో విచిత్రమయిన పరిణామాలు ఉంటాయి. కానీ ప్రమాద స్థాయి ఉండదు.

**మిధునం:**



అంతా శుభఫలితాలతో 15 వరకు నడుచును. అందరినుండి మంచి ప్రోత్సాహం అందుతుంది. అలాగని కొత్త కార్యములు యందు దృష్టి ఉంచడం మంచిది కాదు. రోజువారీ కార్యములే ప్రధానం చేసుకోండి. కుటుంబ విషయంలో, ఉద్యోగం విషయంలో కూడా సానుకూల వాతావరణం కోసం గట్టి ప్రయత్నం చేస్తూంటారు. శుక్ర బలం బాగున్న కారణంగా మంచి ఫలితాలు ఉంటాయి. విద్యార్థులకు శ్రమ ఎక్కువ. లాభం కూడా ఎక్కువే. ఆర్థి విషయములయందు ఆదాయం సరిగా ఉండదు. ఖర్చును మాత్రం నియంత్రించగల స్థితి ఉంటుంది. ఆరోగ్యం విషయంలో అంతా కూడా చక్కగానే ఉంటుంది. కానీ జాగ్రత్తలు అధికంగా పాటించాలి.

**కర్కాటకం:**



మంచి ఫలితాలు పొందదడంలో చాలా ఎక్కువ శ్రమ చేస్తారు. ఈనెల 23 వరకు చాలా ఎక్కువ శాతం అనుకూలిస్తుంది. సత్ఫలితాలతోనే నెల పూర్తి అవుతుంది. మొండి ధైర్యంతో చాలా ఎక్కువ శ్రమచేస్తారు. మరియు శుక్రగ్రహ అనుకూలం దృష్ట్యా,కుటుంబ విషయం ఉద్యోగ, వ్యాపార విషయములు సానుకూలమే. యిబ్బందులు లేని జీవితం కోసం ఎక్కువ శ్రమ చేసి సత్ఫలితాలు అందుకుంటారు. విద్యార్థులకు కాలము అనుకూలము. ఆర్థిక విషయములయందు ఆదాయం వ్యయం రెండూ కూడా మీ పరిస్థితికి తగిన విధంగా సర్దుబాటు అవుతుంది. ఆరోగ్య విషయంలో అంతా సానుకూల స్థితియే. అయితే యిబ్బందులు పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

**సింహం :**



మౌనం, తెలివిగా ఆలోచించడం మరియు అందరితోనూ స్నేహంగా ప్రవర్తించడం వంటి లక్షణాలతో ఈ నెల మొత్తం మంచి జీవనం సాగిస్తారు. అద్భుతమయిన కాలము. ఏ పనీ యిబ్బందికరము కాదు. అన్ని కార్యములూ ఓర్పుతో విజయం సాధించి కుటుంబ, ఉద్యోగ, వ్యాపార, సాంఘిక కార్యక్రమములలో మంచి ఫలితములు అందుకుంటారు. ఋణ విషయములు, కోర్టు విషయములలో జాగ్రత్తలు పాటించాలి. విద్యావ్యాసంగంలో ఉన్న వారికి బుద్ధి మార్గం తప్పుతుంది. ఆర్థిక విషయముల యందు ఆదాయం సరిగా అందకపోవడం. ఖర్చులు ముందుగానే రావడం కొంచెం యిబ్బంది. ఆరోగ్య విషయంలో యిబ్బందులు ఉండవు. చిన్న చిన్న సమస్యలు పరిష్కారంతో కూడి ముందుకు వెడతారు.


మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



కొత్త కార్యములు చేయవద్దు. అలాగే పాత కార్యములలో కూడా చాలా ఎక్కువ ప్రశాంత దృష్టి చేకూర్చవలసిన అవసరం ఉన్నది. దూకుడు ప్రమాదమే. ప్రశాంత చిత్తంతో చేసిన పనులు అన్నీ కూడా చాలా చక్కగా నడుస్తూ ఉంటాయి. కుటుంబ విషయంతో మీకు అందరి నుండీ సహాయ సహకారములు బాగా అందుతాయి. అలాగే వుద్యోగ,వ్యాపార విషయములయందు ప్రత్యేక శ్రద్ధ మీకు రక్షణ చేస్తుంది. విద్యావ్యాసంగం బహు అనుకూలము. ఆర్థిక విషయములయందు ఆదాయం మరియు వ్యయం రెంటిలోను మీకు ప్రమాద స్థితి ఉండదు.

**తుల :**



మంచి సాగుతుంది. అయితే చిన్న చిన్న అవరోధములు తరచుగా రాగలవు. అంతా తెలవిగాను, ఓర్పుగాను సరిచేసుకుంటూ ముందుకు వెళతారు. మీకు ఈ నెల బంధుమిత్రుల కలయిక వారి వలన నిత్యకృత్యములలో ఆలస్యం చోటు చేసుకుంటుంది. తరచుగా శుభవార్తలు వింటూంటారు. అంతేకాదు మీ వృత్తి విషయములలో కూడా పనులు ఆలస్యం అవుతాయి. నష్టం ఉండదు. విద్యార్థులకు కాలము అనుకూలము. ఆర్థిక విషయ ములయందు చాలా సుఖ స్థాయి ఉంటుంది. ఆదాయం బహు అనుకూలం ,ఖర్చు అధికం. ఆరోగ్య విషయాలలో చిన్న చిన్న చికాకులు వచ్చే అవకాశం ఉన్ననూ, వాటిని తెలివిగా సరిచేయగలుగుతారు.

**వృశ్చికం:**



చాలా చక్కగా ధైర్యంగా పనులు పూర్తి చేస్తారు. కానీ పనులు అన్నీ ఆలస్యంగా పూర్తి అవుతాయి. అధికంగా ఒత్తిడి వచ్చినా, దానిని సరి చేయలుగుతారు. కొంచెం జాగ్రత్తగా ఉండవలసిన కాలమే అని చెప్పాలి. మీ యొక్క ప్రతి అంశము స్వయంగా చూసుకోండి. మీ ఉద్యోగ, వ్యాపార, వాహన ప్రయాణ విషయములు మరియు ఋణములు యిచ్చి పుచ్చుకోవడం వంటివి చాలా జాగ్రత్తగా చేయాలి. విద్యార్థులు బహు శ్రమకు గురి అవుతారు. ఆర్థిక విషయాలయందు ఆదాయ వ్యయములు రెండునూ చికాకు పరిచే అంశములే. సాధారణ స్థాయి ఆరోగ్య విషయాలలో ఎలర్జీలు, ఉన్నవారు రక్తపోటు యిబ్బంది ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలి.

**ధనుస్సు :**



కార్యక్రమములు సానుకూలంగా పూర్తి చేసుకోవడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగిపోతారు.అంతేకాకుండా అందరి నుండి సహకారం బాగా ఉంటుంది. తెలివిగా, స్నేహంగా ప్రవర్తిస్తారు. మరొక ముఖ్య విషయం వుద్యోగ వ్యాపార విషయముల యందు బహు జాగ్రత్తలు స్నేహభావంతో మంచి ఫలితాలు అందుకుంటారు. ఒక కోణంలో మంచి కాలము అనే చెప్పాల్సి ఉంటుంది.కానీ విద్యార్థులకు కాలము అనుకూలము కాదు. ఆర్థిక విషయములయందు ఆదాయం బాగుంటుంది. ఖర్చు శుభసూచకంగా మీ మేనేజ్‌మెంట్‌కు సరిపోతుంది. ఆరోగ్య విషయంలో అంతా చికాకు మయమే చివరి వారం యిబ్బందులు ఎక్కువ అదిత్య స్తవం పారాయణ చేయండి.

**మకరం :**



మంచిగా ఉంటూ అందరితో స్నేహంగా ప్రవర్తిస్తూ పనులు సానుకూలం చేసుకోవడంలో చాలా ఎక్కువ శ్రమిస్తారు. మీ పనులు సానుకూలమే అంతేకాదు, మీరు అందరికీ సహకరిస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలకు యిబ్బంది రాగలదు. కుటుంబ సభ్యులు మాత్రం అత్యవసర విషయములలో మంచి సహకారం చేస్తారు. 15వ తేదీ తరువాత అన్ని విషయములలోను జాగ్రత్తలు అధికంగా పాటించాలి. విద్యా వ్యాసంగం బాగా సాగుతుంది. ఆర్థిక విషయములయందు ఆదాయం స్వల్పము, ఖర్చులు అధికం. అయితే యిబ్బంది కరం కాదు. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచి చికాకులు దాటు వేస్తారు. గురుశుక్ర గ్రహాలు అనుకూలం. బాగుంది.

**కుంభం :**



క్రమేణా ఒక్కో సమస్య పరిష్కరించుకుంటూ కాలం లాభదాయకంగా మార్పు చేసుకుంటారు. ఒకమాటలో చెప్పాలి అంటే కాలం అనుకూలము. చాలా విచిత్రంగా ఊహాతీతంగా పనులు, శుభకార్య విషయాలు, పుణ్యకార్య విషయం అన్నీ సానుకూలం చేసుకుంటారు. కోర్టు వ్యవహారములలో తెలివి ప్రదర్శిస్తారు. అంతేకాకుండా మీకు వృత్తి విషయములలో కూడా సత్ఫలితాలు ఉంటాయి. ఋణములు మరియు విద్యార్థులకు శ్రమ ఎక్కువగా ఉంటుంది. ఆర్థిక వషయములయందు ఆదాయము మరియు వ్యయము రెండూ విచిత్ర చికాకులు తీసుకురాగలవు. ఆరోగ్య విషయంలో సాధారణ స్థాయి యిబ్బందులు తరచుగా వస్తుంటాయి. అయితే దాట వేస్తారు.

**మీనం :**




బహు జాగ్రత్తగా ఉండవలసిన కాలము. ప్రతిపనీ సవ్యంగా పూర్తి కాకపోవడమే కాకుండా అన్ని కోణాలలోను కలహములకు అవకాశం ఉంటుంది. మితభాషణం అవసరం. అష్టమ శుక్ర మరియు కుజ సంచారం దృష్ట్యా ప్రతి పనీ అధికవ్యయము. బహుశ్రమ, చివరకు నిరుత్సాహం వుంటాయి. ఉద్యోగ వ్యాపార విషయంలో తొందరపాటు ధోరణులు చాలా తగ్గించుకోవాలి. విద్యా వ్యాసంగం సరిగా సాగదు. ఆర్థిక విషయముల యందు ఆదాయవ్యయ ముల స్థాయి రెంటిలోను సాధారణమే అయితే చిన్న చిన్న చికాకులుంటాయి. ఆరోగ్య విషయములలో మంచి పరిణామములు తక్కువ. జాగ్రత్తలు బాగా పాటించాలి.

## వరులు:

యజ్ఞోపవీతం వివాహబంధం

1.వైదికి,వెలనాడు,హరితస, శ్రీష్ఠి ఆదిత్యకిరణ్,30-12-1979, రాత్రి.10.45, రోహిణి-1వ పాదం,5.8",బి.ఏ(యం.ఏ (ప్రైవేటుగా), ఫ్యాన్సీ షాపు,యల్.ఐ.సి. ఏజెంటు,నెలకు.20వేలు,**కా.వి:** 10వతరగతి/ఇంటర్/డిగ్రి,***కాంటాక్టు:*** యస్. లక్ష్మీప్రసాదు,లక్ష్మీగ్రాండు అపార్టుమెంటు,అన్నపూర్ణ నగరు,5/5,ఫ్లాట్ నెం.102,గోరంట్ల,గుంటూరు-34, సెల్:9966 766417,ఫోన్:0863-2353603(6-4)

2.వైదీకి,ములకనాడు,శాండిల్యస,అవధానం మురళిశేషఫణి,పుట్టిన తేది:25-02-1975,నక్షత్రం:మఖ 1.వ పాదమ,బి.కాం.ఎత్తు.5 .6",ఉద్యోగ వివరాలు:ప్రైవేటు బిజినెస్,జీతం:15000/- + ఇంటిబాడుగలు రూ.10వేలు వస్తాయి,వధువు వివరాలు ఇల్లు చక్కదిద్దుకొని వుంటే చాలు. ఎక్కువ చదువు లేకున్నా ఫరవాలేదు.మురళిశేషఫణి. బి.కాం.డోర్.నెం. 3/136. శివాలయం వీతిపావనం, అనంతపురం.



## వివాహం

**వి**వాహం అంటే స్వార్ధజీవితం కాదని, జీవితాన్ని ఆనందంగా గడపడమని ముహర్షులు చెబుతారు. ఆధ్యాత్మిక, సాంఘిక జీవితాన్ని బాధ్యతగా గడుపుతూ ఒకరితో ఒకరు సఖ్యంగా, చనువుగా, ప్రేమగా పెళ్ళి అనేది రెండు మనసులని కలిపే ఏక తాళం మాత్రమే ఉండటమే దీని మూలమని పెద్దలు వివాహాన్ని నిర్వహించారు. జీవితంలో ఒకరితో ఒకరిని కలపటం కాదు, రెండు కుటుంబాలని కలిపే వంతెన కూడా. ఎక్కువకాలం కలిపి ఉంచేది భార్యాభర్తల బంధం.ఆ బంధం పటిష్టంగా ఉండటానికి పెద్దలు మాంగల్యాన్ని నిత్యం పూజించే వారు ఇప్పటికి ఎంతో మంది మంత్రాలను నిర్దేశించారు. వాటినే లౌకికంగా పెళ్లినాటి ప్రమాణాలని చెబుతారు. ఆ ప్రమాణాలతో ఉన్నారు. అలాగే ప్రాంతాల వారిగా మంగళగౌరి వ్రతాన్ని, త్రికరణశుద్ధిగా ఆచరించిన దంపతుల సంసారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. గౌరిపౌర్ణమి వ్రతాన్ని మగువలు నియమ నిష్టలతో ఆచరిస్తారు. ఆ బంధం నిండునూరేళు పవిత్రంగా, పచ్చగా ఉంటుంది. వివాహ తంతులో మాంగల్య ధారణే అతి ప్రధానమై నది. మాంగల్యానికే మంగళ సూత్రం, తాళి, తాళిబొట్టు, పుస్తే, శతమానం అనే పేర్లతో బాటు వివిధ రూపాలు కూడా ఉన్నాయి. ఇవి కులం, వంశానుసారం పలురూపాల్లో ఉం టాయి. **మానవులకు మనువాడటం ఎంత ముఖ్యమో, మనువాడటానికి మంగళసూత్రం అంతే ముఖ్యం. పెళ్లి కోసం సమకూర్చుకున్న, ఇచ్చిపుచ్చుకున్న ఇతర వస్తువులు, ఆభరణాలు అన్ని రూపాంతరం చెందినా చివరి వరకు వెంట ఉండేది తాళి బొట్టు మాత్రమే.**

**గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

**కుజదోషం ఉన్నవారు ప్రతినిత్యం కాత్యాయిని దేవి ముందు కొబ్బరినూనెతో దీపారాధన చేస్తే వారికి త్వరగా వివాహం జరుగుతుంది.**

**కొద్ది కాపీలే ఉన్నాయి!**


### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3

**500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా**
వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.
**వివరాలకు:**
యజ్ఞోపవీతం,శివాలయం వీధి,
మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!

### బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రము

**మీ చిన్నారుల ఫోటో పూర్తి వివరాలతో సంప్రదించండి -**





**వార్ని గృహస్థులను చేయండి !**
**తనువు-మనసులను కలిపి ఒకటిగా చేసే**
**"వివాహ కళ్యాణ బంధమ్"**
**శర్మ పింగళి**
**E.mail: vivahakalyanabandam@gmail.com**
**Cell:7569142968.**
(6-3)

### ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/ అమ్మాయి ఫోటోతో వివరాల రిజిష్ట్రేషన్‌కు రూ.1050/-మాత్రమే.3నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో 3నెలలు పత్రికలోను ప్రచురించి, 3నెలలు పత్రిక పంపబడును.
సెల్:9966250595

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

"గుణా: సర్వత్ర పూజ్యంతే పితృవంశోనిరర్థక:"



## బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్

శ్రీ.ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.



## వధువులు:

**1.** శ్రీవత్సస, గోల్కొండ వ్యాపారులు, పానుగంటి సుమ,తెలుపు, 14-4-1989,ఉద॥9.05,విశాఖపట్నం,పుష్యమి-4,బి.డి.యస్, 5.4, బెంగుళూరులో హెల్త్‌కేర్ హాస్పటల్‌లోఉద్యోగం, నెలకు.రూ.30వేలు, **కా.వి.:**శాఖ,ఉప శాఖలు,డాక్టరు/ ఇంజనీరు/ గవర్నమెంటు/ బ్యాంకు ఉద్యోగం,**కాంటాక్ట్:** తండ్రి:పి.నాగేశ్వరరావు,విశాఖపట్నం,సెల్:89125 40100.

**2.** హరితస,వై.వె,హరితస,మద్దూరి హరిప్రియ, పుతే:24-1-1991, రాత్రి.గం॥1.40,నక్షత్రం:భరణి, ఎత్తు:5.1,విద్య:బి.టెక్, రంగు: ఎరుపు, ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ చెన్నయ్, జీతం:నెలకు 25వేలు,**కా.వి:**శాఖ,సాఫ్ట్‌వేర్/ గవర్నమెంటు/బ్యాంకు ఆఫీసర్, **కాంటాక్టు:** టి.యస్.మూర్తి,హైదరాబాద్,సెల్:9866902910,తండ్రి: జి.శ్రీనివాసరావు,ఫోన్:040 - 20040270.

**3.** బాదనారాయణ,ములికినాడు,వైదీకి,హైమభార్గవి,2-3-90,రాత్రి.3.30, అనంతపురం,భరణి-2, 5.2", బి.టెక్, (సి,యస్.సి), హైదరాబాద్‌లో ఉద్యోగం,నెలకు.25వేలు,**కా.వి:**సాప్టువేరు,బి.టెక్,ఉద్యోగి,శాఖ/ఉపశాఖలు,**కాంటాక్టు:**తల్లి శ్రీదేవి,హైదరాబాద్,సెల్:0988587935.

**4.** ఆ.ని,పరాశర,వల్లూరి లక్ష్మీభార్గవి,16-1-1990,ఉదయం:11.12,కాకినాడ, 5.4",బి.ఫార్మశి,**కావి:** సాఫ్ట్‌వేర్/మెడికో,శాఖ,ఉప శాఖలు, **కాంటాక్టు:**తండ్రి:రామమోహన్,కాకినాడ,సెల్:8790726672, 9063 358322.

**5.** వై.ములికినాడు,భరద్వాజస,బి.కౌముది,16-9-1987,రాత్రి 2.10, కర్నూలు,ఆరుద్ర-3,5.3",యం.బి.బి.యస్,**కా.వి:**మెడికో పనిచేయుచున్నవారు,యం.డి/యనస్తేషియా,**కాంటాక్టు:**తండ్రి:రాఘవశర్మ, కర్నూలు,సెల్:9490552488,8008959269.

## వరులు:

**1.** సాలంఖ్యాయనస,గోల్కొండవ్యాపారులు,తక్కెళ్ళపాటి కళ్యాణ్, 21-11-86,ఉద॥ 11.35,కాకినాడ,పునర్వసు-4, 6.2",బి.టెక్. బయో టెక్నాలజి టాటా(టెస్ ఏజెన్సీ) ఖటాన్‌దోహ,నెలకు రూ.75వేలు,**కా.వి.**ఉద్యోగని,మంచి కంపెని, **కాంటాక్టు:** తండ్రి: టి.సన్యాసిరావు,విశాఖపట్టణం, సెల్:9619056759.

**2.** కాశ్యపస,ఆరువేల నియోగి,ఏడిద రవికుమార్, 28-6- 1981,రాత్రి: 10.20,హైదరాబాద్, కృత్తిక-2వ పాదం,5.6", బి.ఏ., గవర్నమెంటు పి.డబ్లుడి అండ్ ఆర్ అండ్ బి సీనియర్ అసిస్టెంటు,నెలకు రూ.30వేలు**కా.వి:** అదేశాఖ/ ఉపశాఖ,డిగ్రి/ఉద్యోగం, **కాంటాక్టు:** తల్లి: శారద,హైదరాబాద్,సెల్: 89770 28681,సెల్:92468 28681.

**3.** ఆ.ని.,హరితస,భట్రాజు రవిశంకర్, పుతే: 8-12-1983, ఉదయం: 4.05, నక్షత్రం:ఉత్తరాషాఢ 2వపాదం, విజయవాడ, ఎత్తు:5.8,ఉద్యోగం :సీటియస్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం:సంవత్సరానికి 8లక్షలు, సొంతఫ్లాట్సు, **కావి:** డిగ్రీ/ పీజీ, **కాంటాక్టు:** తండ్రి: లక్ష్మయ్య, ఆంధ్రాబ్యాంక్, హైదరాబాద్, ఫోన్:040-27650116.సెల్:9616712105.

**4.** కౌండిన్యస,ఆరువేలనియోగులు,దేశిరాజుసునీల్ చంద్రశేఖర్,5-4-1985,మధ్యా॥ గం.12.40,హస్త-3పాదం, విజయవాడ,యమ్.యయస్. ఆస్ట్రేలియ, సాప్టువేర్ ఇంజనీరు, మల్టీనేషనల్ కంపెని,హైదరాబాద్**కా.వి:** సాప్టువేర్, బ్యాంకు ఉద్యోగం,అదేశాఖ, **కాంటాక్టు:**తండ్రి భాస్కరరావు, హైదరాబాద్, సెల్:9805458654,040-24046991.

**5.** వైదికి,వెలనాడు,గౌతమస, గబ్బిట వెంకట సుబ్రహ్మణ్యశర్మ, 9-12-1979, ఆశ్లేష-4,, యం.యస్.సి.,యం.ఫిల్., బి.ఇ.డి.,పి.హెచ్.డి. హిందీప్రవీణ, 5.5",టి.నెం. 1776240, **కాంటాక్టు:** వెంకటరామయ్య, గుంటూరు,సెల్: 9885598597.

**6.** సాంఖ్యాయనస,ఆరువేల నియోగులు,కొనంకి వెంకటసాయి ఫణిగోపాల్, 21-9-82, రాత్రి.2.40,స్వాతి-3,గుంటూరు,శ్యాప్ కన్సల్‌టెంట్,విప్రో శాప్ కన్సల్‌టెంట్, హైదరాబాద్,సం॥12 లక్షలు,ఆస్తిపాస్తులు**కాంటాక్టు:**తండ్రి నరసింహమూర్తి, హైదరాబాద్, ఫోన్:040- 27615048,సెల్:9441 206396,టి.నెం.2231927.

**7.** శ్రీవైష్ణవ,ప్రశాంత్,17-9-87,ఉద॥2.42,కడప,ఆరుద్ర-4, తెలుపు, 6.0",బిటెక్,(యు.యస్.ఏ),4000డాలర్లు,**కా.వి:** ఉద్యోగి,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:**తండ్రి లేటు సీతారామచారి,తల్లి హేమలత,మహబూబ్ నగర్,సెల్: 9494017700.

**8.** శాంఖ్యాయనస,ఆరువేలు.నియో.అడవి శివనాగరాజు,తండ్రి లేటు రాజు,13-8-74,రేవతి-3,5.6",యం.కామ్.,యం.బి.ఏ.,మెడిపల్కుస్ పుడ్‌లో ఉద్యోగం,నెలకు.రూ.30వేలు,హైదరాబాద్,**కా.వి:**గృహిణి,ఇంటర్/ డిగ్రి,**కాంటాక్టు:**హైదరాబాద్,సెల్: 9492081061.

**9.** కౌడిన్యస,ఆరువేలు,నియో.పంగులూరి చంద్రశేఖరు,27-12-81,పూర్వాషాడ-1,5.11",బి.టెక్(ఇ.ఇ.ఇ),సీనియర్ మేనేజరు,4.8లక్షలు**కా.వి:**అదే శాఖ,డిగ్రి,సాప్టువేర్,**కాంటాక్టు:**తండ్రి:శేషగిరిరావు,సెల్:9848334399, 7702972520.

**10.** భారద్వాజస,ఆరువేలు,నియో॥,కొర్రపాటి రాజశేఖరు,11-8-73, రాత్రి.4.07, సత్తెనపల్లె,పూర్వాషాడ-4,5.7",బి.టెక్,వ్యాపారం,నెలకు రూ.70-80వేలు,**కా.వి:**శాఖాభేదం లేదు,గృహిణి,**కాంటాక్టు:**తండ్రి సీతాపతిరావు, హైదరాబాద్,,సెల్:9618784111.

**11.** భారద్వాజస,ఆరువేలునియో॥,కొర్రపాటి శ్రీనివాసమూర్తి, బి.ఏ., 9-4-67,ఉద॥6.12,ఉత్తరాభద్ర-4,5.5"**కా.వి:**గృహిణి,శాఖాభేదం లేదు, **కాంటాక్టు:**తండ్రి సీతాపతిరావు,హైదరాబాద్ సెల్:9618784111.

**అతి త్వరలో విడుదల**
**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4**
డిశెంబరు 15 తర్వాత పాఠకులకు అందుబాటులో వుంటుంది. 500మందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.
కావలసిన వారు సంప్రదించగలరు-
*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*

## బాసరలోని తెలంగాణ వేద సభలసందర్భంగా . . .





సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలో 5-11-2015వ తేదీన తెలంగాణా వేద సభలు ప్రారంభమై 8-11-2015వ తేదీతో ఘనంగా ముగిసాయి. ఈ సభకు 250మంది వేద విద్యార్థులు,100మంది వేద పండితులు హాజరయ్యారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టా ప్రధానోత్సవం,పండిత సత్కారం జరిగింది.

**మృగయపురి బ్రాహ్మణ సమాఖ్యచే ఘనంగా కార్తీక సమారాధన**: మృగయాపురి బ్రాహ్మణసమాఖ్య వేటపాలెంలో నవంబరు 22వ తేదీన స్థానిక భోగలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక సమారాధన ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి సమాఖ్యఅధ్యక్షులు స్వర్ణప్రయాగరావు అధ్యక్షత వహించి,ప్రసంగించారు. వేటపాలెం బ్రాహ్మణ సమాఖ్య నిర్వహిస్తున్న కార్యక్రమాలను కార్యదర్శి కె.సుబ్రమణ్యకుమార్,సభ్యులు మొగలిగోపాలకృష్ణయ్య వివరించారు. సమావేశంలో చీరాల బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షులు వారణాశి మల్లిఖార్జునరావు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.సమావేశంలో ధర్మవరపు వెంకటరమణ థార్మిక ఉపన్యసించారు. కార్తీకమాస ప్రాశస్త్యాన్ని, స్నానఆవశ్యకత గురించి ప్రసంగించారు.సమావేశంలో కోశాధికారి మల్లికార్జునశాస్త్రి, బ్రాహ్మణ ప్రముఖులు లోల్లా శ్రీరామమూర్తి, దగ్గుబాటి బాలకృష్ణమూర్తి, వైజాగ్ స్టీలు ప్లాంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎ.వి.యస్.యస్.శర్మ,బుర్రా రామకృష్ణ, కృష్ణమోహన్,మన్నెకంటి వెంకట గోపినాధరావు, అచ్యుతని శ్రీనివాసప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.నిరుపేద బ్రాహ్మణ స్త్రీ, పురుషులకు వస్త్రాలను పంచిపెట్టారు. సమారాధన కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక రోటరిక్లబ్ అధ్యక్షులు మరియు బ్రాహ్మణ సమాఖ్య కార్య నిర్వహక సభ్యుడు ఎ కారంచేటి శివరామకృష్ణ ఆటలు, క్విజ్‌పోటీలు నిర్వహించి, విజేతలుకు బహుమతులను అందజేశారు. షడ్రసోపేతమైన విందును వేటపాలెం మరియు పరిసరప్రాంత బ్రాహ్మణ కుటుంబ సభ్యులకు అందిచండం జరిగింది.

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:........................................................................................

పుట్టిన తేది:......................... నెల:.............................సంవత్సరం:................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:..................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.............................................................

..........................................................................................................................

పూర్తి చిరునామా::-.....................................................................................................

..........................................................................................................................

ఫోన్:..........................సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేది:.................

గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-

ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)

2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik



# గో సంరక్షణ పథకము



గోవు సకల దేవతా స్వరూపమని వేదాలు, వేదాలకు ప్రతి రూపమని పురాణాలు చెబుతున్నాయి.

గోవు దేవతా స్వరూపమే గాక, ధర్మానికి ప్రతిరూపమని హైందవ భావన, అందుకే మన సంస్కృతిలో గోవును పూజించటం కేవలం భగవంతుని సేవగానే కాకుండా, ఒక పవిత్ర సంప్రదాయంగా కూడా కొనసాగుతోంది.

భక్తుల్లో మన అన్న సంప్రదాయాలను కొనసాగింపచేసి తద్వారా వారిలో భక్తి, ఆధ్యాత్మిక భావాలను, ధర్మచింతనను పెంపొందింపచేయాలనే ఆశయంతో దేవస్థానం గోశాలను నిర్వహిస్తూ, గోవులను పోషిస్తోంది. ప్రస్తుతం 10 పైగా గోవులు సత్ర నిర్వహణలోనే పోషింపబడుతున్నాయి.

గోవుల పరిరక్షణ కోసం దేవస్థానం ఆధునాతనంగా గోశాలను నిర్వహిస్తోంది. ఈ గో పోషణలో భక్తులకు కూడా అవకాశాన్ని కల్పించాలని దేవస్థానం గోసంరక్షణ పథకాన్ని ప్రవేశపెట్టింది.

## ఈ పథకంలో....

- ఈ పథకంలో గోవుల పోషణ కోసం కనీసం రూ. 1000/-లు ఆపైన ఎంత మొత్తమైనా విరాళంగా చెల్లించవచ్చును.
- ఈ పథకానికి రూ. 1 లక్ష ఆపైన చెల్లించిన వారిని ప్రత్యేక దాతలుగా గుర్తిస్తూ, గుర్తింపు కార్డును ఇచ్చి ఏడాదికి 5 రోజులు వసతి, భోజనం కల్పించబడును.
- దాతలు గోవుల పోషణ కోసం గ్రాసాన్ని (ఎండు లేదా పచ్చిగడ్డిని, వరి లేదా జొన్న చొప్పను) దాణాను కూడా సమర్పించవచ్చు
- ఒక లారీ లేదా అంతకంటె ఎక్కువ గ్రాసాన్ని సమర్పించే పక్షంలో గ్రాసాన్ని మా సత్రానికి చేరవేసేందుకు సత్రం వారే రవాణా సదుపాయాన్ని కల్పిస్తుంది.
- భక్తులు రూ. 2,516/-లు రుసుముగా సమర్పించి సత్ర ప్రాంగణంలో గోదానాన్ని ఆచరించుకోవచ్చు.
- భక్తులు రూ. 160/-లు చెల్లించి తమ గోత్ర నామాలతో సత్ర ప్రాంగణంలో గోమాతను ప్రత్యక్షంగా పూజించుకోవచ్చు.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Markapur Online SB A/c. No. 32192389779** లో జమ చేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

**SBI Online Tripuranthakam Current A/c. No. 34625606882, IFSC Code SBIN0003728** కు నేరుగా జమ చేయవచ్చు.

ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు **IFS Code SBI 0012198** ద్వారా పంపవచ్చును. మీరు పైకం పంపినట్లు మాకు **abnas.tripuranthakam@gmail.com** కు **email** ఇవ్వవచ్చును. పాస్‌పోర్టు సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు.
PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.**



Dispatch Date : every Month 4th
December 2015 YAGNOPAVEETAM
మా సేవలు :
పురోహితుల (పండిట్) సేవలు,
పూజా సామాగ్రి
పూజలు నిర్వహించుట
సంప్రదాయ వస్తువులు
ఈ - పూజ
దేవాలయాలు మరియు యాత్రలు
పురోహితులు నెలకు
₹ 1,00,000/- సంపాదించవచ్చు
పురోహితులు వెబ్‌సైట్ / కాల్ / వాట్సప్ ద్వారా కూడా రిజిస్టర్ చేసుకోవచ్చు
Where's my pandit
Tel.: 98707 18917 / 98205 73385
Email: registration@wheresmypandit.com
www.wheresmypandit.com
Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.